మాయిల్ నవ సాహిత్యానికి వేదిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

17-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 198, పేజీలు : 10+6 వెల : 6.50

**మాజీ కెప్టెన్‌పై రూ.200 కోట్ల దావా వేసిన శ్రీలంక బోర్డు**

**పాక్‌లో బస్సు, ఆయిల్‌టాంకర్ ఢీ: 20మంది సజీవదహనం!**

5లో

# 'ఈజ్ ఆఫ్ డూయింగ్'లో రాష్ట్రం టాప్



మంగళవారం అచ్యుతాపురం సెజ్‌లో ఏటిసి టైర్ల కంపెనీ రెండోదశ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం జగన్

## వృద్ధిరేటులో రాష్ట్రం 11.43 శాతం

## అచ్యుతాపురం సెజ్‌లో ఏటిసి టైర్ల కంపెనీ రెండో దశ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం జగన్

## రానున్న రెండేళ్లలో మరో 56 పరిశ్రమలు: సీఎం జగన్

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** మూడేళ్ళుగా ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో దేశ వ్యాప్తంగా ఏపీయే నంబర్-1 స్థానం సంపాదించిందని, గ్రోత్ రేట్‌లో కూడా ఏపీ 11.43 శాతం సాధించి అన్ని రాష్ట్రాల కంటే మనమే ముందున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో జపాన్‌కు చెందిన యకుహమా సంస్థ ఏర్పాటు చేసిన ఏటీసీ టైర్ల కంపెనీ రెండు దశ పనులకు సీఎం జగన్మోహన్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. తొలి దశ ఉత్పత్తుల్ని ప్రారంభించిన అనంతరం కొద్ది సేపు కంపెనీలో కలియదిరిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడేళ్ళల్లో ఏపీలో 98భారీ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, రూ.39,350 కోట్లతో ప్రారంభమైన సంస్థల్లో సుమారు 60,541 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. రూ.8,285 కోట్లతో ఎంఎస్ఎంఈ సంస్థలు ప్రారంభమైతే 1,98,521 మందికి ఉద్యోగాలు వేయించామన్నారు. రానున్న రెండేళ్ళలోకూడా రూ.1.54కోట్లతో 56 భారీ పరిశ్రమలు రానున్నాయని, 1,65,150 మందికి ఉపాధి లభించనుందని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిశ్రమల్లో 75శాతం మంది స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలని చట్టం చేశామని, తద్వారా ఏపీలో ఉద్యోగాల కొలువులు పెరుగుతున్నాయని సీఎం జగన్‌చెప్పారు. మెరుగైన ఉద్యోగాలుంటే పేదరికం అనేదే ఉండదని, ఆ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. తాము పరిశ్రమల్ని ప్రోత్సహిస్తున్నామని, గతంలో లేని ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్‌ను క్లియర్ చేశామన్నారు. లక్ష ఎం ఎస్ఎంఈలుంటే 10లక్షల ఉద్యోగాలుండేవని ≫2

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## భారీ వర్షాలకు అవకాశం

## ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ

## ఒడిశాకు వరుణ గండం

**ప్రభాతవార్త, భువనేశ్వర్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల పలు రాష్ట్రాల్లో మంగళవారం నుంచి 4 రోజుల పాటు భారీ నుంచి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ (ఐఎండి) వెల్లడించింది. బంగాళాఖాతంలో ఈనెల 19న అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఒడిశా రాష్ట్రంలోని నబారంగాపూర్, నౌపద, బాలస్‌గిర్, బార్గార్హ్, ఝార్సుగూడ జిల్లాల్లో అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఐఎండీ అధికారులు మంగళవారం ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

**ఎల్లో అలర్ట్ జారీ:** ఈ అల్పపీడనం ప్రభావం వల్ల ఒడిశాలోని సముద్రతీర జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ, అతి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఆగస్టు 17వతేదీన ఒడిశా కోస్తా జిల్లాలైన కియోంజర్, మయూర్ భంజ్ దేన్ కనాల్, అంగూల్, కంధామన్, బౌధ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. 17వ తేదీన పలు జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈనెల 18, 19 వ తేదీల్లో కూడా పలుజిల్లాల్లో భారీనుంచి అతిభారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

**మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దు:** అల్పపీడనం ప్రభావంవల్ల ఉత్తరఛత్తీస్ ≫2


# తగ్గుతున్న కరోనా కేసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** దేశంలో కరోనా కేసులు ఒక్కసారిగా భారీ సంఖ్యలో తగ్గాయి. గడచిన 24 గంటల్లో 8813 మందికి కరోనాసోకి 29 మంది చనిపోయారు. అటు కేసులు ఇటు మరణాల్లో కూడా తగ్గుదల నమోదయింది. రికవరీలపరంగాచూస్తే కొత్తకేసులకంటే రికవరీలే ఎక్కువ ఉన్నాయి. 15,040 మంది ఒక్కరోజులోనే రికవరీ అయ్యారు. క్రియాశీలకేసులు కూడా 6256 వరకూ తగ్గాయి. దీనితో దేశంలో క్రియాశీలకేసులు 1,11,252 మందివరకూ ఉన్నట్లు తేలింది. మంగళవారం నాటికి కరోనా కేసులు దేశంలో 4,42,77,194 మంది కాగారికవరీలు 4,36,38,844 వరకూ ఉన్నాయి. మరణాలుకూడా 5,27,098కి పెరిగినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.54శాతం కాగా మరణాలు 1.19శాతంగా ఉన్నట్లు తేలింది.

రోజువారి పాజిటివిటీరేటు 4.15శాతం కాగా వారం ప్రాతిపదికన చూస్తే 4.79శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. క్రియాశీలకేసులు కూడా మొత్తం కరోనా బాధితుల్లో కేవలం 0.25శాతం మాత్రమే ఉన్నట్లు ప్రకటించింది. కాగా మంగళవారం నాటికి దేశ వ్యాప్తంగా 208.31 కోట్ల కరోనా టీకాడోసులు వేసినట్లు తేల్చింది. ఇప్పటివరకూ కరోనా పరీక్షలు 88.06 కోట్లవరకూ ఉన్నాయి. ఇక రాష్ట్రాలవారీగాచూస్తే మహారాష్ట్రలో 1189 మందికిసోకి ఒకరుచనిపోతే కేరళలో 758 కేసులునమోదయి ఒక్కరు చనిపో యారు. దక్షిణాది రాష్ట్రాల్లో నిన్నమొన్నటివరకూ కేరళలోనే అత్యధికకేసులు, మరణాలుంటే మంగళవారం నాటికి భారీసంఖ్యలో తగ్గాయి. కర్ణాటకలో 1206 మందికి సోకితే తమిళనాడులో 703 మందికి సోకింది.

ఉత్తరప్రదేశ్‌లో 671మందికి సోకి ఇద్దరుచనిపోగా ఢిల్లీలో 1227 మందికిసోకి ఎనిమిది మంది చనిపోయారు. రాజస్థాన్‌లో 401, గుజరాత్‌లో 290, హర్యానాలో 709 కేసులు నమోదుకాగా పుదుచ్చేరిలో 517 కేసులు నమోద య్యాయి. ఇతరత్రా మిగిలిన రాష్ట్రాల్లో 100 నుంచి 500 లోపే కొత్తకేసులున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ తన బులిటెన్‌లో వివరించింది.

ఇప్పటికే ఢిల్లీ, మహారాష్ట్ర, పంజాబ్‌లలో ఫేస్ మాస్క్ వినియోగించని వారికి రూ.500 వరకూ జరిమానాలు విధిస్తుండటంతో క్రమం తప్పకుండా మాస్క్ వినియో గిస్తున్నారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 59.63 కోట్లు

మరణాలు-64.57 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 8,813

మరణాలు - 29

**తెలంగాణలో**

తాజా కేసులు- 406

మృతులు -0

# సంక్షేమాన్ని 'ఉచితం'తో పోల్చొద్దు



## వైఎస్సార్సీ ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలు అన్నవి ఉచితాలు కావు అని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వి.విజయసాయిరెడ్డి అన్నారు. వాటిని ఉచితాలతో పోల్చి చూడడం పూర్తిగా తప్పు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉచితాల మీద ఇప్పుడు విమర్శలు వస్తున్నాయని, కానీ సంక్షేమ పథకాలను ఆ కేటగిరీలో చేర్చడం కూడని పని విస్పష్టంగా పేర్కొన్నారు. ప్రజల సొమ్మును ఉచితాలుగా పంచిపెట్టడం ద్వారా భారీ ఆర్థిక నష్టం చేకూరుతుందన్న ప్రధాని నరేంద్రమోడీ ఈ మధ్య పదే పదే చేస్తున్న ప్రకటనల నేపధ్యంలో వైఎస్సార్‌సీపీ తన విధానాన్ని స్పష్టంగా తెలియజేసింది. ఆ పార్టీ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి సంక్షేమ పథకాలను ఉచితాలుగా ఎలా చూస్తారని ప్రశ్నించారు. ఉచితాలు అంటే ఓ టీవీని, లేక ఫ్రిజ్‌ను ఓ ఇంటికి తాయిలంగా ఇవ్వడంగా ఆయన పేర్కొన్నారు. దానివల్ల ఆ ఇంటికి కొన్నాళ్ళ పాటు ప్రయోజనం సమకూరినా దీర్ఘకాలంగా ఏమీ లబ్ది ఉండదని ఆయన పేర్కొన్నారు. అదే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాల వల్ల పేదల జీవితాల్లో గణనీయమైన మార్పు వస్తోందని ఆయన చెప్పారు. దానివల్ల వారు అన్ని రకాలుగా ప్రగతిబాటన నడచి ఓ నిర్ణీత కాలానికి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తారని వివరించారు. అందువల్ల సంక్షేమం అన్నది దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగించేదే తప్ప నష్టం చేకూర్చేది కానే కాదని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేస్తున్న రైతు భరోసా రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తోందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల ఎనరోల్‌మెంట్ పెరుగుతుందని, వారు రేపటి పౌరులుగా ఉత్తమ విద్యార్థులుగా మారుతారన్నారు. అదే విధంగా ఆరోగ్యం మీద చేసే ఖర్చు కూడా ఎప్పుడూ వృధా కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక ఆంధ్రప్రదేశ్ అప్పుల రాష్ట్రంగా మారుతోందన్న విమర్శలకు విజయసాయిరెడ్డి బదులిస్తూ 2014లో రాష్ట్రం విడిపోయిన నాటికే 1.24 లక్షల కోట్ల అప్పుగా మారిందని వివరించారు. ఉచితాల మీద న్యాయస్థానాల జోక్యం కంటే ప్రజల అవగాహనే ఎక్కు వ ముఖ్యమని విజయసాయిరెడ్డి ≫2

# చదువులు పూర్తయితే వెంటనే ఉపాధి

**విజయవాడ.ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యార్థులు చదువులు పూర్తయిన వెంటనే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో ప్రభుత్వ కార్యచరణ ఉంటుందనిఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోను, జాతీయంగాను, అంతర్జాతీయం అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను ప్రభుత్వం విద్యార్థులకు అందించే దిశలో కార్యచరణ రూపకల్పనకు ఆయన అధికారులకు కీలకాదేశాలు అందజేసారు.అంతే కాకుండా ఆయా నైపుణ్యత రంగాల్లో ప్రావీణ్యత సాధించిన యువకులు రుణ సదుపాయం కల్పించి సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటుకు సహకారం అందిస్తోంది. పారిశ్రామిక రంగంలో స్థానికంగా ఉన్న యువతకు 75శాతం అవకాశం కల్పించనున్నది వివిధరంగాల్లో మానవ వనరులను వినియోగించుకునే దిశలో నిర్మాణతకంగా కార్యచరణ చేపట్టామన్నారు.ఏపీ సమాచార,పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే దిశలో మన యువతను తీర్చిదిద్దాలని సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారు.స్థానికంగా మానవ వనరుల వినియోగాన్ని అధికంగా వినియోగించడం వలన రాష్ట్రం సాంకేతిక రంగంలో అంతర్జాతీయంగా రాణిస్తుందని సీఎం జగన్మోహనరెడ్డి అభిప్రాయ పడుతున్నారు.అందుకు అనుగుణంగానే ఆయన అధికారులకు కీలకాదేశాలను జారీ చేస్తూ స్కిల్,కమ్యూనికేషన్ టెకి న్క్స్‌కు సంబంధించి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ప్రత్యేకంగా శిక్షణతీసుకునే పనిలేకుండా ,డిగ్రీలో లక్ష్య పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థి అవసరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు.ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటుందన్నారు. ఇందులో భాగంగానే ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ముఖ్యంగా మహిళాసాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక ్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటిం చారు.నూతన పారిశ్రామికవిధానాన్ని ఉపాధి అవ కాశాల కల్పన, ప్రాంతాలనడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచు కుని రూపొందించామన్నారు.ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళి కను అమలు చేయనున్నట్లు అధికారులు ≫2

## ప్రభుత్వ కార్యాచరణ ఉంటుందన్న సీఎం జగన్

## యువతకు నైపుణ్యాభివృద్ధిలో ప్రత్యేక శిక్షణ

## 35 ప్రత్యామ్నాయ ఉపాధి కోర్సులు



# గుజరాత్‌లో 1026 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు స్వాధీనం

**ముంబయి, ఆగస్టు 16:** గుజరాత్‌నుంచి అందిన సమాచారంతో ముంబయికి చెందిన పోలీసులు భారీ ఎత్తున మెఫెడ్రోన్‌ను స్వాధీనంచేసుకున్నారు. గుజరాత్ ఒడరేవుకు సమీపంలో సుమారు 1026 కోట్ల విలువైన మత్తుపదార్థం ఉన్నట్లు తేలింది. గుజరాత్‌లోని అంకలేశ్వర్‌లో శనివారంనుంచి దాడులు జరిపి 513 కిలోల నిషేధిత మెఫెడ్రాన్‌ను స్వాధీనంచేసుకున్నారు. ఈ మత్తుమందు విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో 1026 కోట్లవరకూ ఉంటుందని అంచనా. అంకలేశ్వర్‌లోని ఒక ఉత్పత్తి యూనిట్‌లోనే వీటిని తయారీచేస్తున్నారు. గిరిరాజ్ దీక్షిత్ అనే కెమిస్ట్రీ పోస్టుగ్రాడ్యుయేట్‌సాయంతో ఈ మత్తును తయారుచేస్తున్నారు. మరో సహ నిందితుడు కూడా ఈ ఖచ్చితమైన ఫార్ములాను ఉపయోగించి మెఫెడ్రోన్‌ను ప్రయోగాలకు సిద్ధం చేసినట్లు తేలింది. ముంబయి నగరపోలీసులు ఇటీవల జరిపిన దాడుల్లో భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్న మెఫెడ్రాన్ ఇదేనని డిప్యూటీకమిషనర్ ఎఎన్‌సి దత్తా నల్వాడే తెలిపారు. నలసోపారావద్ద ఈనెలలోనే 700 కిలోల మెఫెడ్రోన్‌ను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే 1218 కిలోల ఈ మత్తుపదార్థాన్ని స్వాధీనంచేసుకున్నారు. 2435 కోట్లవిలువైన ఈ మత్తు ఉత్పత్తిని స్వాధీనంచేసుకున్న పోలీసులు ఏడుగురిని అరెస్టుచేసారు. మార్చినెలలో 200 గ్రాముల మెపెడ్రాన్ స్వాధీనంతో ఈమొత్తం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈకేసులు ఇప్పటివరకూ షంషుల్లా ఓబేదుల్లాఖాన్, అయూబ్ ఇజర్ అహ్మద్‌షేక్, రేష్మా సంజయ్‌కుమార్ చందన్, రియాజ్ అబ్దుల్ ≫2

# ముంపు మండలాల్లో నిత్యం నరకమే

## నిర్వాసితులకు శాపంగా మారిన కాపర్‌డ్యామ్

## పోలవరం బ్యాక్ వాటర్‌పై సర్వేలు జరిగేనా?

## కేంద్ర జోక్యంలేకుంటే ఆర్‌ఆర్ అసాధ్యమే



శబరి కొత్తగూడెంలో వరదలు సృష్టించిన విధ్వంసం దృశ్యం(ఫైల్)

**చింతూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త:** ఎపి ప్రజల జీవనాడి పోలవరం.కాని పోలవరం నిర్మాణంతో ముంపునకు గురవుతున్న ప్రాంతాల ప్రజలకు మాత్రం పోలవరం శాపంగా మారింది.కేంద్రం జోక్యం లేకుంటె ఆర్ అండ్ ఆర్ వచ్చే పరిస్థితి కనుచూపు మేరలో కనిపించే పరిస్థితి లేదు. కాంటూరు లెవల్ పేరుతో ఇక్కడ ప్రజలను నిలువునా ముంచుతున్నారు తప్ప,పోలవరం కోసం త్యాగం చేసిన ప్రజలకు న్యాయం చేయటంతో పాలక ప్రభుత్వాలు ఘోరంగా విఫలం అవుతున్నాయి అనటంలో అతిశయోక్తి కాదు.అడవి తల్లిని నమ్ముకొని,శబరి,గోదావరి పరివాహక ప్రాంతాల్లో స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటు ఉన్నదాంట్లో సర్దుకొని పోతు ప్రశాంతంగా జీవిస్తున్న 3లక్షల మంది జీవితాల్లో పోలవరం చిచ్చుపెట్టింది.గోదావరి వరదలను దశాబ్దాలుగా చూసిన అనుభవం ఉన్నా ,కాపర్ డ్యాం బ్యాక్ వాటర్ కారణంగా జరిగిన విధ్వంసం, జరుగుతున్న పరిణామాలు,నిత్యం వెంటాడుతున్న వరద ఇక్కడి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి.గతంకు భిన్నంగా గోదావరి,శబరి నదులు ఎగపోటు,భారీ వర్షాలతో చింతూరు,కూనవరం,వి.ఆర్.పురం,ఎటపాక,వేలేరుపాడు,దేవిపట్నం,కుక్కునూరు మండలాల్లో వందలాది గ్రామాలు జలసమాధి అయ్యాయి. నిర్వాశితులకు నిలువ నీడలేక, నిద్రలేక, కడుపునిండ తిండిలేక గత నెలరోజులుగా ≫2

# నదిలో పడిన జవాన్ల బస్సు

## ఆరుగురు మృతి

## జమ్మూకశ్మీర్‌లో ఘోరం

**శ్రీనగర్, ఆగస్టు 16:** జమ్మూకశ్మీర్‌లో మంగళవారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పహాల్గాంలో 39 మంది టిబిపి జవాన్లు, పోలీసుల్ని తీసుకెళ్తున్న ఓ బస్సు అదుపుతప్పి నదిలో పడిపోయింది. దీంతో అందులో ఉన్న జవాన్లు, పోలీసులకు తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. ఆరుగురు జవాన్లు చనిపోయినట్లు ప్రాథమికంగా సమాచారం అందింది. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్‌కి (ఐటిబిపి) చెందిన ఓ బస్సు నదిలో పడిన ఘటనలో మంగళవారం కనీసం ఆరుగురు జవాన్లు మృత్యువాతపడినట్లు తెలుస్తోంది. జమ్మూకశ్మీర్‌లోని పహాల్గామ్ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులోనే ఉన్న 30 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది.ఘటన జరిగిన సమయంలో బస్సులో మొత్తం 39 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో 37 మంది ఐటిబిపి, ఇద్దరు జమ్మూకశ్మీర్ పోలీసులు ఉన్నారు. చందన్ వారి జిగ్ మోర్ ఫ్రిస్లాన్ వద్ద బస్సు అదుపు తప్పిపడిపోయినట్లు తెలుస్తోంది. బస్సు ప్రమాద ఘటనలో గాయపడిన 30 మందిని పహాల్గామ్‌లో ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వీరిని అనంత్ నాగ్‌లోని ప్రభుత్వ ≫2



కంపెనీ ఉత్పత్తి చేసిన టైర్‌పై సంతకం చేస్తున్న సిఎం జగన్

# రాష్ట్రం టాప్

≫ వివరించారు. ఏటీసీ టైర్ల కంపెనీ కూడా మరో 81 కోట్ల రూపాయలతో రెండో దశ పనులు చేపట్టిందన్నారు. ఎగుమతుల్ని కూడా ప్రోత్సహించేందుకు చూస్తున్నామని, ఇప్పటివరకూ ఆరు పోర్టులుంటే ఈ మూడేళ్ళలో మరో మూడింటిని ఏర్పాటుచేయిస్తున్నామన్నారు. 9 ఫిషింగ్ హార్బర్ల ద్వారా 19. 3 బిలియన్ డార్ల, ఎగుమతుల్ని సాధించగలిగామన్నారు. తీరంలో ప్రతి 50 కి.మీ దూరంలో పోర్టు గాని, హార్బర్ గానీ ఉండేలా చూస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఏపీలో విశాఖ-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు, చెన్నై-బెంగుళూరు కారిడార్లకు మనవద్దే అనుసంధానం ఉందని వివరించారు. పరిశ్రమలన్నీ ఏపీవైపే చూస్తున్నాయని, గతంలో ఎవరికీ తెలియని, ఎవరూ ముందుకురాని, ఎవర్నీ ప్రోత్సహించని విధంగా ఉండేదని, ఇప్పుడు కడప జిల్లా బద్వేలులో సెంచురీ ప్లైవుడ్ కంపెనీ ప్రారంభం కానుందని, శ్రీ సిమెంట్, ఆదిత్యా బిర్లా వంటి వారు గతంలో ముఖ్యమంత్రుల్లో కలవలేదని, ఇప్పుడు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సీఎంతో కలిసి చర్చించారని గుర్తు చేశారు. వారు తమ ప్రతిపాదనల్ని సీఎం దృష్టికి తీసుకువచ్చారన్నారు. విశాఖలో వచ్చే నెలల్లో ఆదానీ డేటా సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తామన్నారు. రాష్ట్రం పారి శ్రామికీకరణ దిశగా అడుగులు వేయాలంటే ప్రభుత్వానికి, కలెక్టర్లు, మంత్రులకు అన్ని వర్గాలూ సహకరించాలని కోరారు. గడచిన మూడేళ్ళలో రూ.1463 కోట్ల మొత్తాన్ని ఎంఎస్ఎంఈలకు ఇచ్చామన్నారు. ఎగుమతుల విషయంలోనూ ప్రగతిసాధించామని, మూడు పోర్టులు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభిస్తే ఏపీ నుంచే 10శాతం ఎగుమతులు తీసుకొచ్చే విధంగా అడుగులు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని జగన్ పేర్కొన్నారు. పారిశ్రామిక వేత్తలకు తాము కూడా అండగా ఉంటామన్నారు. చిన్న చిన్న సమస్య లుంటే తక్షణమే పరిష్కరించుకోవాలన్నారు. 15 నెలల్లోనే ఏటీసీ టైర్ల కంపెనీ ఉత్పత్తిని ప్రారంభించడం అభినందనీయమని జగన్ కొనియాడారు. కంపెనీ ప్రతినిధులు కూడా తాము సాధించిన విజయాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. రెండో దశ పనులు ఆగస్టు నాటికి పూర్తి అవుతాయని కంపెనీ ప్రతినిధులు వివరించారు. కార్య క్రమంలో డిప్యూటీ సీఎంలు బూడి ముత్యాల నాయుడు, రాజన్న దొర, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్, ఎంపీలు సత్యవతి, ఎంవివి సత్యనారాయణ, యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, పలువురు ఉన్న తాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నదిలో పడిన జవాన్ల బస్సు

≫ వైద్య కళాశాలకి మెరుగైన వైద్యం కోసం పంపారు. స్వల్పగాయాలతో మరో ముగ్గురు పహల్గామ్‌లోని సబ్ డిస్ట్రిక్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వర్షాకాలం కావడం, కొండల మధ్య నుంచి సాగుతున్న ప్రయాణంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:16/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 541721
2nd Prize Rs.7000/- 47527
3rd Prize Rs.3500/-
06688 08465 16533 29200 31954
47104 58054 82334 83798 87442
4th Prize Rs.200/-
0678 3199 3351 4770 5798 6392 7149
8640 8943 9392
5th Prize Rs.100/-
0000 0628 0724 1225 1741 3362 3632
4739 5133 9250
6th Prize Rs.50/-
0008 2234 3347 4662 6217 7498 9089
0288 2415 3393 4698 6299 7508 9108
0462 2448 3490 4882 6310 7554 9264
0754 2477 3525 4990 6368 7712 9304
0764 2589 3757 5088 6387 7879 9440
0860 2638 3764 5268 6406 7978 9567
1046 2905 3791 5317 6764 8121 9572
1252 2909 4091 5328 6789 8528 9793
1396 2929 4189 5449 6959 8529 9831
1497 2960 4260 5604 7113 8535 9886
1798 3053 4270 5731 7118 8584
1815 3174 4274 5987 7132 8604
1931 3228 4407 6000 7191 8620
1969 3323 4410 6156 7203 8885
2116 3346 4635 6184 7383 8978

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 625749
2nd Prize Rs.7000/- 34648
3rd Prize Rs.3500/-
07913 17807 32765 39514 46946
71878 74235 86898 94391 94414
4th Prize Rs.200/-
0085 0241 0623 1474 3283 6548 7136
8431 8639 9904
5th Prize Rs.100/-
0209 1257 1401 1805 3850 4429 6755
7385 8225 8803
6th Prize Rs.50/-
0132 1203 2079 3703 5813 7409 8819
0158 1249 2154 3785 5839 7494 8902
0327 1282 2319 3816 5910 7515 8954
0331 1318 2381 4015 6180 7632 9155
0416 1412 2505 4021 6436 7635 9257
0565 1462 2738 4494 6751 7685 9525
0689 1502 2766 4502 6945 7980 9717
0790 1806 2806 4540 7036 8069 9860
0889 1816 2961 4944 7063 8110 9910
0905 1885 3030 4946 7106 8446 9991
0916 1894 3048 5234 7127 8510
1053 1906 3100 5549 7180 8533
1109 1992 3281 5618 7207 8583
1123 2008 3419 5686 7258 8707
1131 2049 3513 5759 7359 8759

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:16/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 857572
2nd Prize Rs.7000/- 24477
3rd Prize Rs.3500/-
27760 32173 51665 63489 77191
86908 86942 87395 90279 95452
4th Prize Rs.200/-
0740 1510 1563 3087 4989 5124 5387
6960 9232 9456
5th Prize Rs.100/-
0666 1134 2678 3671 3684 5759 7872
9142 9382 9870
6th Prize Rs.50/-
0027 1153 3650 5479 6585 8088 9536
0077 1459 3832 5489 6638 8170 9539
0087 1649 3902 5499 6670 8172 9634
0088 1854 3965 5641 7043 8357 9659
0108 2131 3969 5795 7281 8421 9721
0121 2308 3991 5799 7329 8717 9773
0196 2342 4224 5864 7403 8742 9801
0276 2382 4292 6014 7404 8972 9805
0335 2571 4368 6016 7473 9217 9815
0368 2858 4705 6338 7479 9220 9822
0397 2921 4950 6371 7589 9224
0474 2943 5088 6383 7666 9395
0693 3214 5245 6393 7755 9434
0745 3556 5281 6400 7823 9465
1027 3606 5369 6547 8026 9488

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 173318
2nd Prize Rs.7000/- 41154
3rd Prize Rs.3500/-
30409 32257 39748 43244 60271
67013 70231 78493 82587 92742
4th Prize Rs.200/-
0594 1408 1665 4087 4164 4747 6123
6365 9070 9935
5th Prize Rs.100/-
0657 1734 1745 1796 2143 5507 5638
7360 7846 7934
6th Prize Rs.50/-
0301 3193 4320 5909 7031 7835 9688
0312 3262 4524 6087 7094 7945 9696
0351 3293 4806 6285 7118 8012 9767
0737 3464 4896 6298 7128 8220 9814
0740 3548 4956 6305 7190 8255 9832
0967 3605 5051 6477 7204 8265 9853
1531 3697 5202 6565 7231 8300 9862
1574 3733 5213 6649 7318 8491 9903
1828 3843 5411 6669 7493 8916 9987
2083 3922 5487 6707 7539 8942 9991
2098 3940 5561 6746 7540 8950
2177 4192 5577 6805 7543 8971
2406 4224 5586 6945 7571 9056
2893 4236 5587 6970 7655 9106
2902 4262 5630 6984 7801 9424

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:16/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 476536
2nd Prize Rs.7000/- 23976
3rd Prize Rs.3500/-
08216 16849 20280 30896 32063
33566 44224 47326 76588 85237
4th Prize Rs.200/-
1657 2081 2585 3058 4193 4526 4915
5872 6289 8286
5th Prize Rs.100/-
1255 1336 1887 2882 3206 3765 5376
6581 6603 7496
6th Prize Rs.50/-
0028 1221 2513 3778 5742 7043 8869
0034 1299 2825 3832 5799 7266 8883
0115 1342 3031 3877 5826 7304 9275
0183 1399 3065 3988 5861 7316 9320
0250 1745 3124 4175 5880 7321 9528
0360 1748 3157 4199 5884 7383 9694
0589 1838 3188 4400 5984 7444 9723
0595 2058 3260 4684 6094 7467 9734
0660 2066 3273 4760 6117 7616 9867
0664 2111 3281 5165 6229 7823 9962
0684 2139 3360 5255 6494 7975
0978 2196 3439 5410 6570 8006
1026 2411 3473 5418 6647 8269
1054 2435 3609 5441 6698 8342
1079 2496 3683 5544 7011 8473

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 568683
2nd Prize Rs.7000/- 00574
3rd Prize Rs.3500/-
05739 22067 37870 41764 58744
83742 88012 91937 92519 93364
4th Prize Rs.200/-
0057 1954 2603 2614 2751 3560 7635
7816 8218 9701
5th Prize Rs.100/-
0225 2949 3852 5203 7732 7938 8258
9023 9623 9629
6th Prize Rs.50/-
0419 1415 3200 3952 5253 7034 8342
0431 1449 3229 3985 5409 7065 8386
0520 1653 3311 4287 5488 7139 8588
0548 1728 3340 4385 5623 7156 8592
0650 1844 3349 4487 5677 7246 8711
0797 1890 3358 4520 5788 7365 9095
0843 1950 3465 4631 5892 7392 9165
0846 2235 3616 4667 5896 7430 9209
0950 2299 3630 4733 6025 7799 9487
1006 2779 3705 4820 6126 7865 9769
1036 2913 3713 4852 6419 7922
1109 2938 3751 4879 6468 7945
1130 3034 3851 4925 6584 7949
1199 3070 3861 5178 6961 7959
1379 3157 3917 5213 7003 8157

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:16/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 164786
2nd Prize Rs.7000/- 56411
3rd Prize Rs.3500/-
02838 13869 15779 20351 35017
41329 53798 57635 63709 65777
4th Prize Rs.200/-
1821 3480 5371 5519 6844 7274 8285
8865 9507 9659
5th Prize Rs.100/-
2440 2887 3824 4063 4197 4536 5101
5277 5348 9384
6th Prize Rs.50/-
0286 1762 3278 4463 6642 7899 9037
0361 1919 3325 4765 6832 8075 9153
0658 1970 3344 4862 6892 8076 9210
0824 2000 3594 4969 6899 8179 9251
0853 2122 3621 5000 6929 8191 9373
0858 2175 3636 5132 6984 8239 9478
1105 2197 3730 5356 7047 8278 9528
1131 2225 3761 5425 7323 8299 9606
1173 2403 3942 5450 7353 8483 9883
1196 2890 3946 5525 7374 8628 9993
1293 2998 4024 6324 7401 8644
1322 3083 4053 6328 7578 8708
1387 3102 4156 6347 7586 8841
1480 3132 4219 6466 7653 8907
1561 3276 4373 6549 7776 8952

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 234380
2nd Prize Rs.7000/- 04199
3rd Prize Rs.3500/-
04291 30334 40197 40762 44166
55919 67516 80691 82141 98095
4th Prize Rs.200/-
1411 1462 1737 2162 2413 5468 6195
7137 8402 8989
5th Prize Rs.100/-
0377 0447 1350 1402 1605 2806 3001
6017 6905 9221
6th Prize Rs.50/-
0032 1073 3059 4637 6309 8001 9381
0035 1487 3094 4654 6317 8025 9690
0106 1743 3234 4925 6379 8218 9707
0155 1864 3440 5034 6393 8257 9732
0349 1882 3606 5186 6483 8317 9747
0387 1962 3681 5253 6487 8329 9872
0427 2087 3736 5306 6873 8370 9895
0464 2257 3778 5311 6981 8491 9902
0497 2352 3961 5391 7037 8512 9933
0539 2514 3975 5505 7073 8549 9954
0680 2652 3996 5660 7326 8923
0789 2765 4071 5733 7550 8968
0880 2805 4336 5808 7658 9001
1006 2816 4426 5993 7845 9017
1053 2998 4454 6226 7894 9268

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:16/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 375427
2nd Prize Rs.7000/- 57309
3rd Prize Rs.3500/-
05876 07654 12973 15080 17091
28525 37501 65927 89604 91162
4th Prize Rs.200/-
1373 1470 2514 2538 5022 5728 6100
6198 6690 7876
5th Prize Rs.100/-
0269 2413 2493 2737 4370 4824 5428
5578 8265 8484
6th Prize Rs.50/-
0220 1906 3831 4499 6169 7621 9069
0307 2189 3838 4510 6252 7655 9132
0376 2350 3842 4684 6342 7813 9204
0653 2357 3843 4733 6510 7828 9384
0799 2412 3856 4811 6547 7938 9698
1161 2492 3872 4905 6554 7953 9754
1201 2585 3897 4997 6604 7973 9802
1239 2637 4042 5161 6637 8028 9854
1365 3093 4140 5219 6651 8108 9898
1411 3128 4187 5240 6809 8205 9963
1414 3213 4247 5243 6829 8224
1485 3245 4256 5442 6955 8318
1572 3425 4302 5508 7115 8483
1611 3698 4304 5698 7200 8668
1896 3793 4382 5960 7554 8857

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 563161
2nd Prize Rs.7000/- 42920
3rd Prize Rs.3500/-
06218 06586 25414 30887 45576
49984 64018 86656 89376 91743
4th Prize Rs.200/-
1502 1567 2621 3354 4201 4716 6084
6597 9310 9350
5th Prize Rs.100/-
2725 3332 3643 3863 4130 5078 5319
8886 8888 9274
6th Prize Rs.50/-
0014 1111 2738 3805 5188 6844 9136
0039 1262 2781 3909 5390 7601 9206
0159 1267 2845 3974 5635 7608 9333
0223 1351 2983 3980 5732 7688 9511
0337 1568 3115 4111 5773 8012 9567
0426 1620 3169 4151 5798 8050 9665
0489 1876 3197 4260 5799 8137 9672
0529 1883 3226 4261 5897 8173 9790
0546 2144 3232 4335 6092 8212 9820
0576 2252 3244 4474 6239 8393 9993
0710 2349 3299 4764 6271 8598
0718 2455 3324 4779 6402 8845
0859 2574 3666 4804 6475 8850
0873 2660 3737 4940 6595 8941
0924 2670 3753 5051 6658 9092

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:16/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 672624
2nd Prize Rs.7000/- 15114
3rd Prize Rs.3500/-
15516 26358 37221 37906 48626
59830 61426 72834 83325 94532
4th Prize Rs.200/-
0500 1655 3521 4516 5750 6835 7131
7531 7977 8214
5th Prize Rs.100/-
0132 0349 2378 3417 4342 6392 7505
8742 9000 9929
6th Prize Rs.50/-
0044 1575 2604 3770 5257 6715 8640
0158 1666 2693 4002 5385 6938 9099
0197 1669 2779 4231 5398 7023 9147
0221 1686 2882 4265 5431 7162 9221
0225 1702 2909 4270 5455 7196 9442
0318 1829 3077 4363 5550 7637 9473
0498 1902 3148 4593 5780 7767 9506
0560 2024 3201 4608 5874 7773 9713
0984 2081 3358 4629 5891 7870 9796
1030 2203 3361 4748 5972 7872 9954
1218 2206 3397 4824 6249 8388
1222 2243 3467 4866 6279 8391
1323 2274 3687 5020 6403 8421
1390 2464 3726 5097 6421 8432
1443 2579 3769 5113 6661 8587

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 719146
2nd Prize Rs.7000/- 82726
3rd Prize Rs.3500/-
14699 14955 25615 36112 47678
58334 69236 71442 82319 93640
4th Prize Rs.200/-
0041 0401 3703 3825 4063 4935 4949
6319 7429 8597
5th Prize Rs.100/-
0141 2031 4155 4498 5257 5802 6114
7448 7561 8358
6th Prize Rs.50/-
0287 1986 3339 4339 5109 6821 8724
0360 2275 3378 4350 5331 7001 8772
0505 2327 3513 4358 5376 7018 8793
0585 2330 3590 4424 5836 7192 8843
0677 2333 3733 4445 5932 7217 8867
0895 2583 3775 4461 6056 7322 9180
0929 2671 3848 4514 6072 7572 9313
0967 2790 3863 4588 6194 7658 9564
0991 2818 3902 4689 6283 7894 9713
1112 2880 3981 4706 6386 7922 9742
1144 2923 4172 4734 6435 7934
1152 2974 4205 4740 6612 7982
1522 3085 4225 5022 6638 8223
1612 3127 4254 5071 6655 8400
1695 3238 4284 5107 6740 8591

# వెంటనే ఉపాధి

≫ సీఎం జగన్‌కు తెలిపారు. మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు, పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం, అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం., వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ మానవ వనరులను, పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు. సిల్క్ డెవలప్‌మెంట్ కళాశాలల కోసం ఇప్పటి వరకు 20స్థలాలను గుర్తించినట్లు సీఎం జగన్మోహనరెడ్డికి అధికారులు వివరించారు. వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నాయ ఉపాధి కోర్సులు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్, 35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు. పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.

పార్లమెంటు నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి. కళాశాల ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 30కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలి. అనుకున్న సమయానికి ఇవి అందుబాటులోకి రావాలన్నారు. ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు. కళాశాల విద్యను పూర్తి చేసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో, ఉపాధి అవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు, ఇందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.

# సంక్షేమాన్ని 'ఉచితం'తో పోల్చొద్దు

≫అన్నారు. ప్రజలే ఏ ప్రభుత్వాన్ని అయినా కొనసాగించడానికి, దించడానికి నిర్ణయించే అసలైన న్యాయ నిర్ణేతలు అని ఆయన వివరించారు. చట్టాలు రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నాయా? లేవా? అన్నది మాత్రం కోర్టులు చూడాల్సి వుంటోందని విజయసాయిరెడ్డి చెప్పారు. ఇదిలా వుండగా రాష్ట్రాలు అప్పులు మితిమీరి చేస్తున్నాయన్న వాదనను ఆయన కొట్టిపారేశారు. రాష్ట్రాలు కొన్ని నిబంధనలకు లోబడి మాత్రమే అప్పులు తేగలవని చెప్పారు. ఫిజికల్ రెస్పాన్స్‌బిలిటీ అంటే బడ్జెట్ మేనేజ్‌మెంట్ యాక్ట్‌ను అనుసరించి మాత్రమే రాష్ట్రాలు అప్పులు చేయగలవని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఒక దేశంగాఉన్న శ్రీలంకతో రాష్ట్రాలను పోల్చడం చాలా తప్పుడు విధానమని విజయసాయిరెడ్డి వివరించారు. ఇక కేంద్రం కూడా అప్పులు చేస్తోందని ఆయన చెబుతూ, స్థూల జాతీయ ఆదాయంలో ఏకంగా అరవై శాతం పైగా అప్పులు చేసిన కేంద్రం విషయం కూడా ఇక్కడ చర్చించాల్సిన అంశమేనన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

≫ ఘడ్ ప్రాంతంలోనూ గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని చెప్పారు. ఒడిశా తీరాన్ని ఆనుకుని ఉన్న బంగాళాఖాతంలో రాగల 24 గంటల్లో సాగరం అల్లకల్లోలంగా ఉంటుందని అధికారులు వివరించారు. అల్పపీడనం ప్రభావం వల్ల పశ్చిమబెంగాల్, ఒడిశా, జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో 18వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అధికారులు వివరించారు. అప్పపీడన ప్రభావం వల్ల సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళరాదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.


**ప్రమాదస్థాయిలో ప్రవహిస్తున్న నదులు:** భారీవర్షాలు కురుస్తుండటంతో జునాఘడ్ బ్లాకులోని హాతి నది వరద నీటితో పొంగి ప్రవహిస్తోంది. భారీవర్షాలు, వరదల నేపథ్యంలో ఒడిశా చీఫ్ సెక్రటరీ సురేష్ మహాపాత్ర మంగళవారం అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. హారాకుండ్ డ్యామ్ స్లూయిస్ గేట్లు మూసివేయాలని చీఫ్ సెక్రటరీ ఆదేశించారు. మహానది కూడా వరద నీటితో పొంగి ప్రవహిస్తోంది. మహానది వరద నీటితో మా భట్టరికా దేవాలయం మునిగిపోవడంతో అధికారులు 144 సెక్షన్ విధించారు. మహానది ప్రమాద స్థాయిలో ప్రవహిస్తోంది. ఒడిశా రాష్ట్రంలో 43 ప్రాంతాల్లో 200 మిల్లీమీటర్ల వర్షం పాతం నమోదవడంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

## మాదక ద్రవ్యాలు స్వాధీనం

≫ సత్తార్ మీనన్, ప్రేమ్‌ప్రకాష్ పరస్‌నాథ్‌సింగ్; కిరణ్‌పవార్‌లను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. సింథటిక్ సైకోట్రోఫిక్ ఉత్పత్తిగా మత్తును ఉత్తేజపరిచేశక్తిగా మెఫెడ్రోన్‌ను గుర్తించడంతో ఎన్‌డిపిసి చట్టంపరిధిలో ఈ ఉత్పత్తిపై నిషేధం విధించారు.

# తెలంగాణలో కొత్తగా 406 పాజిటీవ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు16:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరు గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 406కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,29,873పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 27,348మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,70,43,665 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,22,667మంది కోలుకోగా (99.13శాతం) మంగళవారం 494మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 3095కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 177 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో1, భద్రాద్రి కొత్తగూడెంలో3, జగిత్యాలలో5, జనగామ్‌లో5, జయశంకర్ భూపాలపల్లిలో2, జోగులాంబ గద్వాలలో2, కామారెడ్డిలో6, కరీంనగర్‌లో11, ఖమ్మంలో10, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో2, మహబూబ్‌నగర్‌లో14, మహబూబాబాద్‌లో2, మంచిర్యాలలో6, మెదక్‌లో9, మేడ్చల్ మల్కాజిగిరిలో32, ములుగులో0, నాగర్‌కర్నూలులో 3, నల్లగొండలో18, నారాయణ్‌పేటలో0, నిర్మల్‌లో0, నిజామాబాద్‌లో8, పెద్దపల్లిలో13, రాజన్నసిరిసిల్లలో7, రంగారెడ్డిలో27, సంగారెడ్డిలో5, సిద్దిపేటలో6, సూర్యాపేటలో5, వికారాబాద్‌లో2, వనపర్తిలో1, వరంగల్ రూరల్‌లో3, హన్మకొండలో 5, యాదాద్రి భువనగిరిలో16 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.



వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని ఆయన సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ



చింతూరు మండల కేంద్రం నీటమునిగిన దృశ్యం(ఫైల్)

# ముంపు మండలాల్లో నిత్యం నరకమే

≫ అవస్థలు పడుతుంటె మళ్ళి గోదావరికి వరదరావటంతో ముంపు మండలాల ప్రజల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం నీడనిచ్చిన ఇంటిని, సాకిన గ్రామానికి ,సర్వాన్ని వదిలి వెళ్ళటానికి సిద్ధమైన నిర్వాశితులకు మానవతా దృక్పదంతో న్యాయం చేయాల్సింది పోయి తప్పుడు సర్వేలతో నిండా ముంచి నిలువ నీడలేకుండా చేసి ఇక్కడ నుంచి ఎవరికి వారే తరలిపోయేలా(పొమ్మనలేక పొగపెట్టం అన్నట్టు ) చేయాలి అన్నదే లక్ష్యంగా జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. కాంటూరు పాయింట్ పేరుతో చేసిన సర్వేలు తప్పుల తడక. ప్రజల వత్తిడి మేరకు చేపట్టిన లీడార్ సర్వే కొంతవరకు న్యాయం చేసింది అనే చెప్పాలి. కాని బ్యాక్ వాటర్ కారణంగా ముంపుకు గురవుతున్న గ్రామాలపై కూడా ప్రత్యేక సర్వే చేపట్టి తక్షణం పోలవరం నిర్మాణం కారణంగా ముంపునకు గురవుతున్న అన్ని గ్రామాల ప్రజలకు ఆర్‌అండ్‌ఆర్ ఇచ్చి సాగనపటం ప్రభుత్వాల ముందు ఉన్న తక్షణ కర్తవ్యం. కాని ఆ దిశగా అడుగులు మాత్రం పడటం లేదు. కేవలం 41.15కాంటూరు వరకు ఉన్నా గ్రామాలకు మాత్రమే ఆర్ అండ్ ఆర్ ఇస్తామని, మిగిలిన గ్రామాలకు కేంద్రం ఇస్తె మాత్రమే ఇవ్వగలం తప్ప ,రూ॥20వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించే స్థితిలో లేదని గత నెల 27న చింతూరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారు. భద్రాచలం వద్ద గోదావరికి 72అడుగుల వరద వస్తె ఎటపాక నుంచి కూనవరం, వి. ఆర్. పురం, చింతూరు, దేవిపట్నం, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని వందల గ్రామాలు నీటమునిగాయి. ఇక్కడి ప్రజలకు న్యాయం జరగాలి అంటె కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరం అనేది ఇక్కడి ప్రజలకు అర్థం అయ్యింది. ఇక అసలు వాస్తవాల్లోకి వస్తె గత 15 సంవత్సరాలుగా రాజకీయ పార్టీలకు ఎన్నికల్లో పోలవరం ప్రచార ఆయుధంగా మారుతుందె తప్ప ,అటు నిర్మాణం వల్ల లబ్దిపొందెవారికి గాని, నిర్మాణం వల్ల నష్టపోయేవారికి గాని న్యాయం జరిగిన దాఖలాలు కనిపించటం లేదు. ఎన్నికల ముందు నిర్వాశితులకు అండగా ఉంటామని హామి ఇస్తున్న పాలకులు అధికారంలోకి రాగానే నిర్వాశితుల గోడు పట్టించుకున్న నాధుడు లేదు. ప్రాజెక్టు నిర్మాణానికి ముందు నిర్వాశిత ప్రజలకు పరిహారం, పునరావాసం కల్పించాల్సిన ప్రభుత్వాలు 15సం॥లుగా పూర్తి స్థాయిలో సర్వేలే చేపట్టలేకపోయారు అంటె పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 1986లో గోదావరి నదికి వచ్చిన వరదల్లో భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 75.6అడుగులు అప్పుడు జరిగిన నష్టం కంటె ఈఏడాది జూలైలో వచ్చిన వరదలకు భద్రాచలం వద్ద 72 అడుగులు మాత్రమే. విధ్వంసం మాత్రం 1986 కంటె వేల రేట్లు ఎక్కువగా జరిగింది. దానికి కారణం పోలవరం కాపర్‌డ్యాం బ్యాక్ వాటర్. గత నెల 10 నుంచి నేటి వరకు(జూలై10 నుంచి అగష్టు17 వరకు) ముంపు మండలాల్లో ఎక్కడా పూర్తి స్థాయిలో వరద తగ్గలేదు. దాంతో వేల కుటుంబాలు నిలువ నీడలేక తల్లడిల్లుతున్నాయి. పోలవరం కాపర్‌డ్యాం వల్ల చింతూరు, ఎటపాక, కూనవరం, వి. ఆర్. పురం, వేలేరుపాడు, కుక్కునూరు, దేవిపట్నం మండలాల్లో వందల గ్రామాలు నీటమునిగాయి. ప్రజలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురయ్యే 373 గ్రామాలను పునరావాస కాలనీలకు తరలించాల్సి ఉండగా 2022జూలై నాటికి తరలించిన గ్రామాల సంఖ్య కేవలం 27 మాత్రమే. 15సం॥లుగా కేవలం 27 గ్రామాలను తరలిస్తె మిగిలిన గ్రామాల పరిస్థితి ఎంటి. ఇంకా ముంపు గ్రామాల సంఖ్య పెరిగే ఛాన్స్ ఉంది. పునరావాస కాలనీల కోసం నిర్మించిన కాలనీలు సైతం నీటమునిగాయి అంటె వీళ్ళ ముంపు లెక్కలు తప్పుడు తడక అని చెప్పాల్సిందే. పునరావాసం కోసం ఎటపాక మండలం రాయనపేటలో నిర్మించిన పునరావా కాలని మునిగిపోయింది. అలాగే కుక్కునూరు మండలంలోని కివ్వాక, దామరచర్ల, వుప్పేరు గ్రామాల్లో ఉన్న నిర్వాశిత గ్రామాలు మునిగిపోయాయి అంటె తప్పెవరిది. పునరావాల కాలనీలే మునిగిపోతుంటె ముంపు గ్రామాల సర్వేలు కంటితుడుపులాంటివి అని స్పష్టం అవుతుంది. పోలవరం వద్ద 45.72మీటర్ల స్థాయిలో నీళ్ళునెలబెడితె మునగాల్సిన గ్రామాలు నీరు నిలపకుండానే మునిగిపోయాయి. మొన్నటి వరదలకు పోలవరం స్పిల్‌వే వద్ద 36.545మీటర్లు, ఎగువ కాపర్‌డ్యాం వద్ద 36.890మీటర్ల మేర గర్షి స్థాయిలో నీటిమట్టం రికార్డు అయ్యింది. రెండో దశలో ఉన్న ముంపు గ్రామాలు సైతం పూర్తిగా నీటమునిగిపోయి భాధితులు కట్టుబట్టలతో మిగిలిపోయారు. కూనవరం మండలంలో అన్ని రెవెన్యూ గ్రామాలు మునిగిపోయాయి. కూనవరం మండలంలో ఒక్కగ్రామం తప్ప మిగిలిన గ్రామాలు అన్ని 45.72 కాంటూరులో ఉన్నవే మరి దీన్ని ఎమనాలి. ఇలా కుక్కునూరు మండలంలో 84 గ్రామాలకు గాను 76 గ్రామాలు మునిగిపోయాయి. మొదటి కాంటూరులో ఉన్నది 8గ్రామాలు మాత్రమే. వేలేరుపాడు మండలంలో సైతం 14 రెవెన్యూ గ్రామాలు మునిగిపోయాయి. 41.15 కాంటూరులో ఆరుగ్రామాలే ఉన్నాయి. మిరి మిగిలిన గ్రామాల పరిస్థితి ఆగమ్యగోచరమేనా. చింతూరు మండల కేంద్రంతో పాటు సుమారు 34 గ్రామాలు నీటమునిగిపోయాయి. చింతూరు కూడా 45.72కాంటూరు లోనే ఉందట. మరి పరిస్థితి ఇది. కాంటూరు లెవల్స్‌పై ఇంకా ఇక్కడ ప్రజలకు అవగాహన రాలేదు. పోలవరం ప్రాజెక్టు వద్ద 41.15మీటర్ల ఎత్తున నీరు నిలబడితె నీట మునిగే గ్రామాలు 41.15కాంటూరులో ఉన్నట్టు, అదే 45.72మీటర్ల ఎత్తుకు నీరు నిలబెడితె మునిగే గ్రామాలు 45.72 కాంటూరులో ఉన్నట్టు. ప్రాజెక్టు బెసెమెంట్ లెవల్ సుమారు 25మీటర్లు. ఆ స్థాయికి 365 రోజులు నీళ్ళు నిలబడే ఉంటాయి. అక్కడ నుండి గేట్లు అమర్చి ఉంటాయి. పరిస్థితిని బట్టి నీటి అవసరాలను బట్టి గేట్లు ఆపరేట్ చేస్తారు. ఇది అసలు విషయం. ఈ లెక్కన జూలై వరదలకు మునిగిన గ్రామాలు ఏప కాంటూరుల్లో ఉన్నాయో అధికారులే తేల్చాలి. అందుకోసం పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై సర్వే నిర్వహించాలి. తద్వారా అన్ని గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలి. పోలవరంలో ప్రధాన ఆనకట్టె పూర్తి కాలేదు. విధ్వంసం ఇలా ఉంటె ముంపు గ్రామాల పరిస్థితి ఎంటి అనేది ఇక్కడ ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేస్తుంది. ఈ ఎడాది వరదల కారణంగా ముంపు మండలాల్లో 5శాతం కూడా వ్యవసాయం జరిగే పరిస్థితి లేదు. దాంతో రోజువారి కూలీ కూడా దొరకని పరిస్థితి. ఇలాంటి పరిస్థితి ఇక్కడి ప్రజలకు మొదటిసారి ఎదురైంది. దాంతో ముంపు మండలాల్లోని ప్రజల్లో అందరిని ఆందోళనకు గురిచేస్తున్న అంశం. పోలవరం. జూలై వరదలకు కాకావికలమైన వరద భాధితులు అలససొలసి ,వరదనీటిలో అనేక చోట్ల ఆందోళనకు దిగారు. అయిన పట్టించుకున్న దాఖలాలు బహు అరుదు. ఇప్పటికైనా పాలకుల్లో మార్పు వచ్చి మానవతా దృక్పదంతో ముంపు ప్రజలకు ఆర్‌అండ్‌ఆర్ ఇచ్చి త్యాగధనులుగా భావించి ఆదుకోవాలి తప్ప మీరు మునిగి పోండి మాకు అవసరం లేదు అన్నట్టు వ్యవహరిస్తె మాత్రం లక్షల మంది నిర్వాశితుల ఉసురు పోసుకుంటారు. మరోసారి ఈ ప్రాంత ప్రజలు పోలవరంకు వ్యతిరేకంగా పోరాడకుండా వీరికి జరిగిన నష్టాన్ని పూడ్చటానికి ముంపు గ్రామాలన్నింటికి ఆర్ అండ్ ఆర్ ఇచ్చి న్యాయం చేయాలని కోరుకుంటూ ఈ కథనం.

## వారం - వర్జ్యం

17-8-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె మఖ
షష్ఠి రా.11-31; అశ్విని రా.1-53
వర్జ్యం రా.9-47 ల 11-25
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలు. విద్యార్థులకు సానుకూలంగా ఉంటుంది.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన సమాచారం తెలుస్తుంది.

**మిథునం:** విదేశీ ప్రయాణ ఆలోచనలు చేస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. స్త్రీలకు బాగుంటుంది. చర్చలు వాయిదా.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. చిరు ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కన్య:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శత్రువులు మిత్రులుగా మారతారు.

**వృశ్చికం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వ్యాపారులకు సామాన్యం.

**ధనుస్సు:** ప్రతికూలతలు ఉంటాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. గృహ యోగం.

**మకరం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**కుంభం:** ఆలోచనలు ఫలిస్తాయి. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మీనం:** భూ వివాదాలు తీరుతాయి. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నిముషం ఆలస్యమైతే ఆబ్సెంట్!

- ఆ రోజుకు సెలవు పెట్టుకోవాల్సిందే
- సిమ్స్-ఎపి యాప్‌ను ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలి
- ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది హాజరుకు కొత్త విధానం
- వ్యతిరేకిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు



మొబైల్ యాప్‌లో హాజరు వేయడానికి కుస్తీ పడుతున్న అనంతపురం కెకె కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల టీచర్లు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** నిముషం ఆలస్యం అయితే అనుమతించేది లేదు. ఈ నిబంధన వివిధ పోటీ పరీక్షల సమయంలో వింటాం. నీట్, జేఈఈ,ఎంసెట్ లాంటి పోటీ పరీక్షల్లో తరచూ చూస్తాం. ఇప్పుడిది ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయులకూ వర్తించనుంది. ఒక్క నిమిషం ఆలస్యమైనా ఆటోమేటిక్‌గా ఆబ్సెంట్ వేసే కొత్త విధానాన్ని పాఠశాల విద్యాశాఖ తీసుకొచ్చింది. ఈ విధానం మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 4 వేలకు పైగా పాఠశాలున్నాయి. ఇందులో దాదాపు 19 వేల మంది ఉపాధ్యాయులున్నాయి. ఇందులో వందలాది మంది బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. గతంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి బయోమెట్రిక్, ఐరిస్ హాజరు విధానం ఉండేది. కరోనా నుంచి ఇది ఆగిపోయింది. ఇప్పుడు దాని స్థానంలో పాఠశాల విద్యాశాఖ ఫేషియల్ రికగ్నిషన్ (ముఖహాజరు) విధానాన్ని తీసుకొచ్చింది. ఇందుకోసం సిమ్స్-ఏపీ అనే మొబైల్ యాప్‌ను రూపొందించింది. ప్రతి ఉపాధ్యాయుడు, పాఠశాలల్లో పనిచేసే బోధనేతర సిబ్బంది తమ సొంత ఫోన్లలో దీనిని డౌన్‌లోన్ చేసుకుని లాగిన్ అవ్వాలి. అంతకంటే ముందు ప్రధానోపాధ్యాయుడు తన లాగిన్‌లో ఆ పాఠశాలలోని బోధన, బోధనేతర సిబ్బంది వివరాలు నమోదు చేయాలి. ప్రతి ఉపాధ్యాయుడు, ఉద్యోగికి ఎన్ని సెలవులు ఉన్నాయో కూడా అందులో పేర్కొనాలి. అనంతరం కూడా ఉపాధ్యాయులు, ఉద్యోగులను పాఠశాలలోనే మూడు యాంగిల్స్ ఫోటోలు తీసి, యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత వారు ప్రతి రోజూ పాఠశాలకు వచ్చిన వెంటనే యాప్‌లో లాగిన్ అయి ఫోటో తీసుకుని అప్‌లోడ్ చేస్తే హాజరు పడుతుంది. అయితే ఇది ఖచ్చితంగా ఉదయం 9 గంటల లోపే చేయాలి. ఆ తర్వాత నిమిషం దాటినా హాజరును యాప్ అంగీకరించదు. హాజరుకు బదులుగా లీవ్ పెట్టుకోవాలని సూచిస్తుంది. వెంటనే హెడ్ మాస్టర్ లాగిన్ నుంచి సెలవు పెట్టుకోవాలి. ఒకవేళ ఎక్కడ ఉన్న ఉదయం 9 గంటల లోపు ఫోటో తీసుకుందామనుకున్నా కుదరుదు. ఎందుకంటే ప్రతి పాఠశాల జీపీఎస్ ఆధారంగా రేడియేషన్‌ను గుర్తిస్తారు. అందువల్ల ఖచ్చితంగా ఆ ఆవరణలోకి వస్తేనే హాజరు తీసుకుంటుంది. దీంతో ఇకపై ఉపాధ్యాయులు ఖచ్చితంగా ఉదయం 9గంటల లోపు ఖచ్చితంగా పాఠశాలల్లో ఉండి తీరాలి. గత ప్రభుత్వంలో బయోమెట్రిక్, ఐరిస్ విధానాన్ని తెచ్చినప్పుడు టీచర్లు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అప్పటి విధానంలో బయోమెట్రిక్ తప్ప నిసరైన సమయంలో ప్రత్యేక నిబంధనలు పెట్టలేదు. కొంత ఇటూ అటూ అయినా బయోమెట్రిక్ విధానం హాజరును తీసుకునేది. ?ఇప్పుడు ఒక్క నిమిషం ఆలస్యమైనా లాభం లేదు. ఐదు, పది నిమిషాలు ఆలస్యం అయినా పర్లేదని భావించడానికి వీల్లేదు.

**ఇంటర్నెట్- సాంకేతిక సమస్యలతో ఇబ్బందే**

గతంలో ఇచ్చిన బయోమెట్రిక్ యంత్రాలు సరిగా పనిచేయనందునే సిమ్స్-ఏపీ యాప్‌ను రూపొందించినట్లు విద్యాశాఖ చెబుతోంది అయితే ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేని ఉపాధ్యాయులున్నారు. ఒకవేళ ఉన్నా వాటిలో యాప్‌లను ఎలా వినియోగించాలో తెలియనివారు కూడా చాలా మందే వున్నారు. అసలు స్మార్ట్ ఫోనే లేని వారు ఇప్పుడేం చేయాలని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. అన్నిటికీ మించి చాలా ప్రాంతాల్లో ఇంటర్నెట్ సమస్య చాలా వుంది. ముఖ్యంగా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఇదీ తీవ్రంగా వుంది. అలాంటప్పుడు నిర్దేశిత సమయంలో ఖచ్చితంగా హాజరు నమోదు వేయడం ఎలా సాధ్యమవుతుందని ఉపాధ్యాయులు నిలదీస్తున్నారు. అలాగే కనీసం ఐదు, పది నిముషాలైనా గ్రేస్ పీరియడ్ లేకుండా నిమిషం నిబంధన పెడితే ఎలాగని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు, బస్సుల ఆలస్యం, ఏదో ఒక సమస్యతో అప్పుడప్పుడూ కొంత జాప్యమవుతూ ఉంటుందని అంటున్నారు. ఇప్పటి వరకూ వేర్వేరు హాజరు విధానాలుండగా పాఠశాల విద్యాశాఖ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులందరికీ ఒకే యాప్ సెమ్స్-ఏపీని తీసుకొచ్చింది. విద్యార్థులకు కూడా అదే యాప్‌లో హాజరు వేయాలని స్పష్టం చేసింది.

ఉపాధ్యాయులు ఇప్పటికే విద్యార్థుల పేర్లను యాప్‌లో నమోదు చేసుకుంటున్నారు. హై స్కూల్ టీచర్లకు హాజరును హెడ్మాస్టర్లు ధ్రువీకరిస్తే ప్రాథమిక పాఠశాలల్లో ఆ బాధ్యతలను పెద్ద పాఠశాలలు (స్కూల్ కాంప్లెకు)లకు అప్పగించారు. ఎవరి పాఠశాల ఆవరణలో వారికి హాజరును ముందుగా రికార్డు చేయాలి. అయితే ఇటీవల విలీనమైన చోట్ల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఇతర స్కూళ్లకు వెళ్లారు. కానీ రికార్డుల్లో ఇంకా పాత పాఠశాలలనే చూపి స్తున్నారు. ఇప్పుడు వారు ఎక్కడ హాజరు నమోదు చేయాలనే దానిపై స్పష్టత లేకుండా పోయింది. మరో వైపు విద్యార్థుల హాజరుకు ఇప్పటి వరకూ 10:30 గంటల వరకు సమయం ఉండగా... ఆప్పుడు దానిని 10 గంటలకే కుదించారు. ప్రస్తుత సమయమే చాలట్లేదని టీచర్లు గగ్గోలు పెడుతుంటే దానిని ఇంకా కుదించడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నిబంధనను ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారు.



## కొనసాగుతున్న వరుస సెలవుల రద్దీ

**తిరుమల,ఆగస్టు16 ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు మూడురోజులు రావడంతో ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారిపోయింది. ఏకంగా శుక్రవారం నుంచి మంగళవారం ఉదయం వరకు తిరుమల భక్తులతో కిటకిటలాడింది. సోమవారం సాయంత్రానికి సర్వదర్శనానికి 30గంటలు సమయం పడుతుండగా మంగళవారం ఉదయం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. ఉదయం 7గంటలకు వైకుంఠంలోని 30 కంపార్టుమెంట్లలో భక్తులు వేచివున్నారు. సర్వదర్శనానికి 10గంటలు సమయం కేటాయిస్తున్నారు. వేసవిసెలవుల అనంతరం వరుససెలవులతో తిరుమల పోటెత్తింది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలంది స్తున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. మంగళవారం రాత్రివరకు 62,949మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో పోటీచేస్తాం

### గోమాత గోడు వినిపిస్తాం: తిరుమలలో యుగతులసీ వ్యవస్థాపక అధ్యక్షుడు శివకుమార్



**తిరుమల,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** హిందువులు ఆరాధ్యదైవంగా భావించి పూజించే గోమాతను జాతీయప్రాణిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని యుగతులసీ వ్యవస్థాపక అధ్యక్షుడు,మాజీ టిటిడి బోర్డుసభ్యుడు కె.శివకుమార్ అన్నారు. గత రెండేళ్ళుగా ఈడిమాండ్ హిందువుల నుంచి ,గోసం రక్షకుల నుంచి పెద్దఎత్తున ఉన్న ప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కలియుగప్రత్యక్ష దైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నికల్లో యుగతులసీ ఫౌండేషన్ తరపున, హిం దువుల విశ్వాసంపై పోటీ చేస్తున్నట్లు శివకుమార్ ప్రకటించారు. గోవును జాతీ యప్రాణిగా ప్రకటించాలని మునుగోడు వేదికగా డిమాండ్ చేస్తున్నామన్నారు. గోవు పట్ల కేంద్రంలో ఉన్న నిబద్ధత చూపాల్సిన అవసరం ఉందన్నారు. గోరక్షణ ద్వారా గోరాష్ట్రం, గోదేశం స్థాపనకు కృషి చేస్తామన్నారు. తిరుపతిలో జరిగిన గోమహా సమ్మేళనాలు, టిటిడి పాలకమండలి కూడా గోవును జాతీయప్రాణిగా ప్రకటించాలని తీర్మానించాయన్నారు. కేంద్రప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం దారుణ మన్నారు. దేశవ్యాప్తంగా గోహత్యలు పెరిగిపోతున్నాయని, గో సంతతి అంతరిం చిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గోవును రక్షించినపుడే దేశం, ప్రపంచం సౌఖ్యంగా ఉంటుందని శివకుమార్ పేర్కొన్నారు. మునుగోడు ఎన్నికల్లో గోమాత సంరక్షణ ధ్యేయంగా పోటీచేస్తున్నామని, అక్కడ గెలుపు దేశానికి మలుపుఅని అభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో గోరాజ్యం స్థాపనకు గోవిందుని పిలుపుగా ఆయన అభివర్ణించారు. హిందువులు, ప్రజలు కూడా దీన్ని గమనించి మద్దతు తెలపాలని కోరారు. ఇప్పటికే కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో దేవదేవునికి గోఆధారిత వ్యవసాయంతో పండించిన పంటల ఆహారపదార్థాలతో నైవేద్యం తయారుచేసి నివేదిస్తున్నట్లు శివకుమార్ తెలిపారు. మంగళవారం ఉద యం తిరుమలకు వచ్చిన శివకుమార్ విఐపి బ్రేక్‌దర్శనంలో ఆలయంలోనికి చేరు కుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు ఆయనకు స్వామి వారి తీర్థప్రసాదాలు అం దజేశారు. ఏడుకొండల వెంకన్న దయతో గోమాతను జాతీయప్రాణిగా ప్రకటించేవరకు తమ దీక్ష ఆగదని అన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధికి ఇంపీరియల్ గ్రానైట్స్ ప్రైవేటు లిమిటెడ్ రూ.1.05,00,000 విరాళ మొత్తాన్ని చెక్కురూపంలో సీఎం జగన్‌కు అందజేస్తున్న దృశ్యం

## ముఖ్యమంత్రి సహాయనిధికి ఇంపీరియల్ గ్రానైట్స్ ప్రైవేటు లిమిటెడ్ విరాళం

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి సహాయనిధికి ఇంపీరియల్ గ్రానైట్స్ ప్రైవేటు లిమిటెడ్(జెమ్ గ్రానైట్స్ గ్రూప్ఆఫ్ కంపెనీ) రూ. 1.05, 00,000విరాళాన్ని సీఎం జగన్‌కు చెక్కు రూపంలో అందించింది.సీఎం క్యాంపు కార్యాలయం జెమ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ వీరమణి ఈ విరాళాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అందజేసారు.కోవిడ్-19 నివారణకు సీఎం వైఎస్ జగన్ తీసుకున్న సమర్థవంతమైన చర్యలు తమను ఎంతగానో ప్రభావితం చేసాయనిఈ సందర్భంగా వీరమణి తెలిపారు.ఈ(జెమ్ గ్రానైట్స్ డైరెక్టర్ ఆర్, గుణశేఖరన్,మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమరయోధుడు,ఆదివాసీ గాంధీ చదలకు సన్మానం చేస్తున్న దృశ్యం

## స్వాతంత్ర్య సమరయోధుడు,ఆదివాసీ గాంధీ చదలకు సన్మానం

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్త ప్రతినిధి:**తెలుగు రాష్ట్రాల్లో మైదాన ప్రాంత ఆదివాసీగా గాంధీగా గుర్తింపు పొందిన చదల జానకి రామయ్యకు ఆజాదికా అమృతోత్సవ సందర్భంగా ఘన సన్మానం జరిగింది,14 ఏళ్ళ వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలోను,అనంతర కాలంలో తెలంగాణా సాయుధ పోరాటంలోను చదల జానకి రామయ్య కీలకంగా పాల్గొన్నారు.దేశానికి స్వాతంత్ర్య వచ్చిన తరువాత మైదాన ప్రాంత ఆదివాసీల హక్కుల కోసం ఆయన ఉద్యమించారు.ఆదివాసి జాతీయ సేవా సంఘం అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన దగ్గర నుంచి ఆ పార్టీలోనే ఆయన కొనసాగారు.పలు పదవులు నిర్వహించారు.వయోభారం మీద పడటంతో దశాబ్దకాలంనుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.గిరిజనోడు పత్రికను నిర్వహించిన చదల,స్వాతంత్ర్య ఉద్యమం.మైదాన ప్రాంత ఆదివాసిల పోరాటానికి సంబంధించి పలు వ్యాసాలు రాసారు.పుస్తకాలు ప్రచురించారు.75వ స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంగా చదల జానకి రామయ్యను నందిగామ లోని ఆయన స్వగృహంలో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య,గ్రామ మాజీ సర్పంచి శాఖమూరు స్వర్ణలతా వంశీధర్,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు యేచూరి రాము ఘరంగా సత్కరించారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం

**విజయవాడ.ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్వయంభు శ్రీవరసిద్ధి వినాయక స్వామి(కాణిపాకం) బ్రహ్మోత్సవాలకు పూతలపట్టు ఎంఎల్ఏ ఎంఎస్‌బాబు, కాణిపాకం దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఏ.మోహనరెడ్డి,ఆలయ ఈవో ఎంవీ సురేష్‌బాబు ఆహ్వానం పత్రం అందజేసారు.ఈ నెల 31 నుంచి సెప్టెంబరు 20 వరకు జరుగనున్న బ్రహోత్సవాలు,దీంతో పాటు ఈ నెల 21 జరగనున్న చతుర్వేదహవన సహిత మహా కుంభాబిషేకం ఆహ్వానించారు.అనంతరం స్వామి వారి ప్రసాదాలు, వస్త్రం అందజేసి ఎద ఆశీర్వచనం ఆలయ వేదపండితులు అందజేసారు. ఆలయ ఏఈవో కె.విద్యాసాగర్‌రెడ్డి,ఎం,చంద్రశేఖరరెడ్డి,వి. మార్కం దేయశర్మ,ఎం.శ్రీనివాసశర్మ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మాతృభూమిని మరువలేను!

### ఈ ప్రాంత అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా: కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్



రఘువీరారెడ్డితోపాటు కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్

**మడకశిర టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మడకశిర మండల పరిధిలోని నీలకంఠాపురంగ్రామం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, మాతృభూమిని మరువలేనని మా చిన్నాన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఈ ప్రాంత అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందిస్తూ.. అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం అందిస్తానని కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెలిపారు. ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా సేవా తత్పరతతో మాజీ మంత్రి మా బాబాయ్ రఘువీరారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు తనవంతుగా చేయూతనందిస్తానని ప్రముఖ సిని కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్‌నీల్ పేర్కొన్నారు. తన స్వగ్రామమైన నీలకంఠాపురంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేశారు. ఈసందర్భంగా రఘువీరారెడ్డి నిర్మించిన దేవాలయ నిర్మాణాన్ని చూపి ఆశ్చర్యం వేసిందని ప్రజలతో మమేకం చేసుకుని ఆలయాన్ని నిర్మించిన తీరు ఎంతగానో నాకు ఆనందాన్ని కలిగించిందన్నారు. ఆలయ నిర్మాణం గొప్ప ప్రాశస్తిని చాటే విధంగా నిర్మించడం అనిర్వచనీయమన్నారు. మా తండ్రి సుభాష్ జయంతిని పురస్కరించుకుని నీలకంఠాపురంరావడం ఈ గ్రామంలో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి తీసుకోవడం మా చిన్నాన్న చొరవ ఆసుపత్రి ఏర్పాటుకు మా చిన్నాన్నకు తాను సైతం చేయూతను అందిస్తానని ఈ సందర్భంగాకంటి ఆసుపత్రిడాక్టర్లతో ఆసుపత్రి నిర్వహణ తీరును తదితర వివరాలను అడిగి తెలుసుకుని స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం సినిమా విశేషాల గురించి మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రభాస్‌తో సినిమా ప్రారంభిస్తానని తెలిపారు. కెజిఎఫ్ లాగా దుమ్ముధూళితో మమేకమైన సినిమాలను ప్రస్తుతం నిర్మిస్తున్నారా అని విలేకరులు అడగగా అన్ని అలాగే చేయలేమని వీక్షిస్తే తెలుస్తుందని చమత్కారంగా సమాధానం ఇచ్చారు. ప్రశాంత్ నీల్ అంటే ప్రశాంత్ నీలకంఠాపుంర అని తన చావు అనంతరం కూడా ఇక్కడే తన సమాధి ఉంటుందని పేర్కొనడం విశేషం. అనంతరం తన తండ్రి సమాధి వద్దకు వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రశాంత్ నీల్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్టేజ్‌పైకి సునీతా రఘువీర్ ప్రశాంత్‌నీల్ తీసుకెళ్లారు. ఆసుపత్రి పరిశీలిస్తున్నప్పుడు ఆసుపత్రి నిర్మాణం తదితర అంశాలపై చిన్నాన్న రఘువీరాతో ముచ్చటించారు. పాఠశాల ఆవరణంలో ప్రశాంత్ నీల్ ప్రసంగించడానికి అభిమానులు భారీగా తరలి రావడంతో ప్రసంగించకుండానే దేవాలయ నిర్మాణాన్ని పరిశీలించడానికి వెళ్లారు. ప్రశాంత్ నీలకంఠాపురం అని ప్రశాంత నీల ప్రశాంత నీలాంటి నీలకంఠాపురం అని తన చావు అనంతరం తన సమాధి కూడా నీలకంఠాపురంలోనే అని తెలిపిన కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీలకంఠాపురం నిర్మించిన దేవాలయం అద్భుతంగా ఉన్నాయి. నిస్వార్థ సేవతో మా చిన్నాన్న చేస్తున్న కార్యక్రమంలో భాగంగా చేయూతను అందిస్తాను. ప్రస్తుతం ప్రభాస్‌తో సలార్ సినిమా నిర్మాణంలో ఉందని 2023 ఏప్రిల్‌లో ఎన్టీఆర్‌తో మరో సినిమా డైరెక్టర్ కెజిఎఫ్ సినిమా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెలపారు.తన తండ్రి జన్మదినం సందర్భంగా సమాధిని సందర్శించి ఘననివాళులు అర్పించారు. ఫిల్మ్ ఇండస్ట్రీలో తన సహచరులందరూ ప్రశాంత్ నీలకంఠాపురం అని పిలుస్తారని గర్వంగా తెలియజేశారు.

## మోటారు బైక్‌ను ఢీకొన్న ట్రాలీ ఆటో

# ముగ్గురు మృతి, నలుగురికి గాయాలు

### మెరుగైన వైద్యం కోసం ఇద్దరు తరలింపు

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు:** యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డులోని కస్తూర్బపాఠశాల వద్ద మంగళావారం మోటారు బైక్‌ను ట్రాలీఆటో ఢీ కొన్న సంఘటనలో ఆటో డ్రైవర్‌తో సహా మోటారు బైక్‌పై ప్రయాణిస్తున్న భార్యభర్తలు మృతి చెందారు.త్రిపురాంతకం మండంలోని వడ్డుపాలెం కు చెందిన దోర్లల్ల రంగయ్య(45) అతని భార్య మరియమ్మ(42)లు వైద్య పరీక్షల నిమిత్తం మోటారు బైక్‌పై య ర్రగొండ పాలెం వచ్చారు.పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలలో మరియమ్మకు పరీక్షలు చేయించి తిరిగి స్వగ్రామం వెళ్లేందుకు వారు మోటారు బైక్‌పై బయలుదేరారు.కస్తూర్బ పాఠశాల వద్ద ఎదురుగా వచ్చిన ట్రాలీ ఆటో ఢీ కొని బోల్తా పడింది.దీంతో రంగయ్య,మరియమ్మలతో పాటు ట్రాలీ ఆటో డ్రైవర్ భాగ్యరాజు(35) అక్కడికి అక్కడే మృతి చెందారు.ఆటోలో ప్రయాణం చేస్తున్న ఆసిఫ్,కిషోర్,నవీన్,మున్న లకు తీవ్రంగా గాయాలయ్యాయి.ట్రాలీ ఆటోకు చెందిన వీరందరు త్రిపురాంతకం రోడ్డులో కల్యాణ మండపం నిర్మాణం కోసం గుంటూరు జిల్లా పెద్దకాకాని నుంచి వచ్చిన కూలీలు మధ్యాహ్నం తాగేందుకు నీరు,నిత్యావసర వస్తువులు తెచ్చుకోవటానికి వీరు ట్రాలీఆటోలో యర్రగొండపాలెం వస్తున్న సమయంలో ఈ సంఘటణ జరిగిందని క్షతగాతులు తెలిపారు.రంగయ్య, మరియమ్మలకు ముగ్గురు పిల్లలు,డైవర్ భాగ్యరాజుకు ఇద్దరు పిల్లలు అని వారి బంధువులు తెలిపారు. కిషోర్,నవీన్‌లకు మెరుగైన వైద్యకోసం గుంటూరుకు తరలించారు. సీఐ కె.మారుతీకృష్ణ,ఎస్సై కోటయ్య హుటాహుటిన సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి విచారణ చేపట్టారు.ఈ కేసును నమోదు చేసి దర్యాప్తు జరుపుతామని వారు తెలిపారు.



సంఘటనా స్థలం వద్ద దృశ్యం



మృతి చెందిన భార్యాభర్తలు రంగయ్య, మరియమ్మ(ఫైల్)



మృతి చెందిన డ్రైవర్ భాగ్యరాజు(ఫైల్)



## ఏడుకొండలపై 19న గోకులాష్టమి, 20న ఉట్లోత్సవం

**తిరుమల,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఏడాది తిరుమలలో శ్రీకృష్ణ జన్మాష్టమి, ఉట్లోత్సవం వేడుకలను సంప్రదాయంగా జరుపుకుంటారు. ఈ ఏడాది ఈనెల 19వతేదీ కృష్ణాష్టమి, 20న ఉట్లోత్సవం పర్వదినాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమోక్తంగా శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. ద్వాపరయుగపురుషుడు శ్రీకృష్ణుడే శ్రీనివాసుడుగా తిరుమలలో కొలువై ఉండటంతో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం వైభవంగా జరుపుకుంటారు. 19వతేదీ శుక్రవారం ఉదయం దేవదేవునికి అభిషేకం సేవ చేసిన అనంతరం ఆలయంలోపల బంగారువాకిలి ముఖమండపంలో రాత్రి 7గంటల నుంచి 9వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామి వారిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. శ్రీఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి భూదేవిఅమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు. దీంతో గోకులాష్టమి ఆస్థానం ముగుస్తుంది. అంతకుముందు ఉదయం గోగర్భండ్యామ్ వద్ద వున్న ఉద్యానవనంలోని కాళీయ మర్థిని శ్రీకృష్ణుని విగ్రహానికి విశేష అభిషేకాలు, పూజలు అర్చకులు నిర్వహిస్తారు. **20న ఉట్లోత్సవం:** గోకులాష్టమి మరుసటిరోజు 20వతేదీ శనివారం తిరుమలకొండపై ఆలయ మాఢవీధుల్లో ఉట్లోత్సవం వేడుకగా జరుపుకుంటారు. సాయంత్రం 4గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీమలయప్పస్వామి బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరోతిరుచ్చిపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో ఉట్లను కొడుతూ వెంకన్నకు ఆనందాన్ని కలిగిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది.

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి



**విజయవాడ,ఆగస్టు 16, ప్రభాతవార్త:** టిడిపి మాజీ ఎంపి కొనకళ్ళ నారా యణ, టిడిపి నాయకులు కొనకళ్ళ బుల్లయ్యల సార్థధ్యంలో మంగళవారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర విచ్చేసారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు సర్ధార్ గౌతు లచ్చన్న ఆశయాల గురించి వివరించి, వారి ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలువునిచ్చారు.ఆయన విగ్రహా నికి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.

# వెయ్యి కిలోల వెండి కొనుగోలుకు దేవాదాయశాఖ గ్రీన్ సిగ్నల్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ వెయ్యి కిలోల వెండి కొనుగోలుకు అనుమతిస్తూ దేవాదాయశాఖ ఉత్తర్వులు జారి చేసింది. ఈ కొనుగోళ్ళలో పారదర్శకత ఉండాలనే లక్ష్యంతో ప్రత్యేక కమిటిని నియమించారు.కొనుగోలుకు సుమూహూర్తంగా ఈ నెల 24న ఖరారు చేసారు. ప్రత్యేక కమిటిలో పాలక మండలి చైర్మెన్‌తోపాటు స్థానిక అధికారులు, అర్చకులు, దేవాదాయశాఖ నుంచి మరో ఐదు మందిని సభ్యులుగా నియమించారు.గతంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏళ్ళ తరబడి మగ్గుతున్న వెండి నిల్వలు సుమారు 16టన్నులను రెండేళ్ళ క్రితం విక్రయించారు.ప్రస్తుతం కొత్తగా వెయ్యి కిలోల వెండి కొనుగోలు చేయాల్సి వచ్చింది.

**పెరుగుతున్న రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలు, రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకునే భక్తుల సంఖ్య రోజు రోజుకు గణనీయంగా పెరుగుతుంది. ఇక్కడి పూజలకు ఇక్కడే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మింట్‌లో నాగపడగలను తయారు చేస్తున్నారు. రోజుకు 15కిలోల వెండితో నాగపడగలను 5,10 గ్రాముల బరువుతో తయారు చేస్తున్నారు. ఈ నాగపడగలను భక్తులు పూజలు చేసుకున్న తరువాత స్వామి అమ్మవార్ల హుండీల్లో సమర్పిస్తారు.ఇవి ఆలయానికి వచ్చే ఆదాయ మార్గాల్లో ఒకటి.రోజుకు కనీసం 3వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరుగుతున్నాయి.ఈ సంఖ్యను పరిగణలోకి తీసుకున్న ధర్మకర్తల మండలి ఆలయాధికారులు వెండికొనుగోలుకుప్రతిపాదించారు.ప్రస్తుతం ఒక్కొక్కసారి సుమారు 1500 కిలోల వెండి నాగపడగలను హైదరాబాదులోని మింట్‌కు తీసుకెళ్ళి కరగించి వెండి కడ్డీలుగా చేసుకొని ఇక్కడకు తెచ్చి ప్రతి రోజూ వెండి నాగపడగలను తయారు చేసుకుంటున్నారు. ఇందుకు ఆలయంలో ప్రత్యేక మింట్‌ను ఏర్పాటు చేసారు. ఇక్కడి రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించిన నివేదికలను పరిశీలించిన దేవాదాయశాఖ 12 మందితోకమిటిని నియమిస్తూ వారి పర్యవేక్షణలో కొనుగోలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఈ నెల 24న కొనుగోలుకు నిర్ణయించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ

నిట్ నెం. 63 నుండి 67/2022-23 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 12.08.2022

విశాఖపట్నం వద్ద అనకాపల్లి (R&B) డివిజను యందు రూ.15,89,964/-ల వ్యయంతో 5 పనులకు ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. ఆన్‌లైన్‌లో బిడ్‌ల జారీకి తేది: 17.08.2022న మ.3.00గం.ల నుండి 24.08.2022న మ.3.00గం.లు. మరిన్ని వివరములను ఇ-మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in పై చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B), విశాఖపట్నం, అనకాపల్లి వద్ద.

DIPR.No. 5580/CL/Advt/1/1/2022-23 తేదీ: 16.08.2022

17-8Pg4 :Layout 1 8/17/22 12:02 AM Page 1



వార్త

వాదనలో మహాబలమైన సాధనం మౌనం.

–డబ్ల్యు ఎమర్సన్

# ఈ చావులను ఆపలేమా?

యుద్ధానికి వెళుతున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లుగా కదనరంగంలో దూకుతారు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగి రావడమో లేక పోరులో అమరులు కావడమో జరుగుతుంది. అలా యుద్ధంలో అసువులు బాసినా దానికి ఒక లక్ష్యం, అర్థం, పరమార్థం ఉంటుంది. వీటన్నింటిని మించి దేశం కోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని తృప్తి ఉంటుంది. మనదేశం కోసం యుద్ధంలో అసువులు బాసిన మన వీర జవానులను ఇప్పటికీ మననం చేసుకుంటూనే ఉంటాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. స్వాతంత్ర్యసమరంలో అసువులు బాసిన ఎందరోత్యాగమూర్తులను నేటికీ స్మరించుకుంటూ వారి త్యాగాలను మననం చేసుకుంటూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేదు. అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదంలో బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి వారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిసున్నారు. ఒక్కరో, ఇద్దరో కాదు, ఒకరోజు, రెండు రోజులో కాదు ప్రతినిత్యం ఈ మరణాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వేలాది మంది అసువులు బాస్తూనే ఉన్నారు. లక్షల సంఖ్యలో క్షతగాత్రులవుతున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తమవుతున్నాయి. తాజాగా సోమవారం కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒక చిన్నారితోసహా ఐదుగురు అసువులు బాసారు. మరో ఐదుగురు క్షతగాత్రులయ్యారు. గాయపడిన వారిని బీదర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హైదరాబాద్ సైబర్ క్రైం విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గిరిధర్ తన పదిమంది కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటకలోని కాలాబుర్గి జిల్లా గాన్గాపూర్ దత్తత్రేయస్వామి దర్శనం చేసుకొని తిరిగి వస్తుండగా బంగూర్ వద్ద కారు అదుపుతప్పి కంటైనర్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే నలుగురు మరణించారు. ఇక మంగళవారం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో ముప్పైఏడు మంది ఆర్మీజవానులు, మరో ఇద్దరు పోలీసులతో వెళుతున్న ఆర్మీబస్సు పహల్గామ్ లోయలో పడిపోయింది. బ్రేక్‌లు విఫలం కావడం వల్ల ఈ బస్సు పడిపోయిందని ఆరుగురు సైనికులు మరణించినట్లు, మరో ఇరవైఐదు మందికిపైగా గాయపడినట్లు, అందులో పదిమంది పరిస్థితి ఆందోళన కరంగా ఉందని అధికార వర్గాలే వెల్లడిస్తున్నాయి. ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కొత్త చట్టాలు ప్రవేశపెడుతున్నట్లు పాలకులు ఎంతగా చెప్తున్నా దేశవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్నాయే తప్ప తగ్గే సూచనలు ఏమాత్రం కన్పించడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా యేటా దాదాపు పన్నెండు, నుంచి పధ్నాలుగు లక్షల మంది చనిపోతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కలు వెల్లడిస్తున్నాయి. మరో ఐదుకోట్ల మంది క్షతగాత్రులవుతున్నట్లు ఆ లెక్కలు వివరిస్తున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాలు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. పోలీసు రికార్డుల్లోకి రాని, అందని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. బహుశా భారత్ చైనా యుద్ధంలో కూడా ఇంతమంది మరణించి ఉండక పోవచ్చు. ఈ చనిపోయేవారిలో అధికశాతం పద్దెనిమిది నుండి ముప్పైఐదేళ్ల వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడో లేక చేతికి అందివస్తున్న బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనస్సుపెట్టి ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు. దేశవ్యాప్తంగా ఈ పదేళ్లలో లక్షలాది కుటుంబాలు వీధినపడ్డాయి. వారి పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాదగాధలు వింటే ధ్వనించని హృదయం ఉండదు. వరదల్లోనో, మరే ప్రకృతి బీభత్సంలో వంద, రెండు వందల మంది అసువులు బాస్తే భూమి ఆకాశం దద్దర్లిలేటట్లు కేకలు వేసే నాయకులు ఈ ప్రమాదాల్లో ఇంతపెద్ద ఎత్తున మరణించినా, మరణిస్తున్నా వారి గురించి ఏమాత్రం పట్టించుకోక పోవడం అత్యంత దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవు తున్న వారిని ఆదుకోవద్దని చెప్పడం లేదు. ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలామంది రోడ్డు ప్రమాదాల్లో అసులువు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యం కాదు. ఈ ప్రమాదాల గూర్చి పాలకులకు తెలియంది కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈరోడ్డు ప్రమాదాల నివారణకు అత్యంత అట్టహాసంగా రోడ్డు భద్రతా సంస్థను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొన్ని మార్పులతో, మరింత పటిష్టంగా పర్యవేక్షణ చేసేందుకు పోలీసు డైరెక్టర్ జనరల్ హోదా కలిగిన అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. అప్పటి నుండి ఆ అధికారి కార్యాలయానికి జీతభత్యాల కింద యేటా లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత దీన్ని కూడా రెండుగా విభజించారు. కానీ వారికి బాధ్యతలు అప్పగించకుండా, పనిలేకుండా కేవలం సంతకం పెట్టి వెళ్లే పరిస్థితి కల్పించారు. వ్యక్తుల మీద కోపంతో వ్యవస్థను కూలదోశారని ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ. ప్రమాదాల్లో అధికశాతం వాహన చోదకులు మద్యం మత్తులో ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మొత్తం మీద ఈ చావులకు అందరూ బాధ్యులే. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. ప్రమాదాలకు అడ్డుకట్టవేయాలి. ప్రధానంగా మద్యంమత్తులో వాహనాలను నడిపి ప్రాణాలు తీసిన వాహన చోదకులకు కఠిన జైలుశిక్షతో పాటు మళ్లీ జీవితకాలంలో వాహనం నడపడానికి వీలులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.

బంగారంలోని ప్రతి కణానికి విలువ ఉన్నట్లే, జీవితంలో ప్రతిక్షణానికి విలువ ఉంది.



జార్జ్ ఇలియట్

సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనం.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### కుట్ర కోణం ఛేదించాలి

ఎంతో పరువు ప్రతిష్టలు గల పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్‌గారిపై అసభ్యకర వీడియోతో దుష్ప్రచారం చేయడం తగదు. వైకాపామంత్రులు, ఇతరనేతలు ఇందులో కుట్ర ఉందని అంటున్నారు. మరోవైపు గవర్నర్‌గారు, జాతీయ మహిళా కమిషన్ ఈఉదంతంపై తీవ్రంగా స్పందించారు. ఇప్పటికే అధికార పక్షం నేతలు ఈ అంశంపై ఎవరికి తోచిన విధంగా వారు విరుద్ధ ప్రకటనలు చేయడంతో ప్రజల్లో పలు అనుమానాలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో మాధవ్‌పై నింద తొలగించుకోవాలంటే సి.బి.ఐ దర్యాప్తుచేయించాలి. ప్రభుత్వం ఈ విషయం ఇంతటితో వదిలేస్తే మాజీ మంత్రి నాని చెప్పినట్లు మరికొంత మంది నేతలపై ఇలాంటి వీడియోలు విడుదల అవ్వొచ్చు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సాగుపై రైతన్న అనాసక్తి

సేద్యపు ఖర్చులు పెరగడం, ఆదాయం పడిపోవడంతో కౌలు రైతులు మాగాణి భూములసాగుపై అనాసక్తి కనబరుస్తున్నారు. సాగు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరగడం ఫలితంగా రాబడి తక్కువగా ఉండటం దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తుంది. ఎకరా పొలంలో వరి సాగు చేయడానికి 35వేల రూపాయల వరకు ఖర్చవుతుంది. పెద్దమొత్తంలో ఖర్చుపెడుతూ నాలుగు నెలల పాటు పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటే చివరికి కష్టాలేమిగలడం అన్నదాతలకు కన్నీళ్లుతెప్పిస్తున్నాయి. దీంతో పొలాలను బీడుగా వదిలేస్తున్నారు. రైతులు పంటలు సాగు చేయడానికి ముందుకు రాకపోవడంతో వ్యవసాయ పనులపై ఆధారపడిన కూలీలు పనులు దొరకక అర్ధాకలితో అలమటిస్తున్నారు. వ్యవసాయరంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రజాస్వామ్యం అంధకారంలోకి..

భారతదేశంలో ప్రజాస్వామ్యం అంధకారంలోకి వెళుతుంది. ప్రజలపై రాజకీయ శక్తులు అఘాయిత్యాలు అధికమై ప్రజలు స్వేచ్ఛగా స్వతంత్రంగా నివసించలేక తీవ్ర వేదనలకు గురి అవుతున్నారు. సామాన్యులపై రాజకీయ శక్తుల ఆగడాలు అధికమై ప్రజాస్వామ్యరాజ్యంలో శాంతియుతంగా బతికే అవకాశం లేకుండా పోతుంది. దేశంలో వ్యవస్థలు చట్టాలు కూడా నేరస్తులకు రాజకీయశక్తులకు అనుకూలంగా పలుకుతూ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రజలు శాంతియుతంగా స్వేచ్ఛగా బతికినాడే ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకోవచ్చు.

-డి. చాంద్‌బాషా, కర్నూలు

### నాయకుల భాషతీరు మారాలి

ఇటీవల పలుసందర్భాలలో వివిధ రాజకీయపార్టీల నాయకులు మాట్లాడే భాషతీరు సమంజసంగా లేదు. ప్రజల ఓట్లచే చట్టసభలకు ఎన్నికైన నేతలుతమ హుందాతనాన్నికోల్పోయి అసభ్యంగా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకే కలంకం, మాయని మచ్చ. వివిధ పార్టీల నాయకులు ఆయా పార్టీల సమావేశాలు, బహిరంగ సభలలో ప్రత్యర్థి పార్టీల నాయకుల మీద ఏక వచన సంబోధన చేయడం, అంతు చూస్తా, నాలుక కోస్తా, సమాధి కడుత, లాంటి చెప్పరాని మాటలు మాట్లాడుతూ వారి ప్రతిష్టను వారే దిగజార్చుకుంటూ ఉంటున్నారు. రాజకీయ నాయకులు ఇప్పటికైన తమ నోటి దురుసు తగ్గించుకుని హుందాగా వ్యవహరించడం నేర్చుకోవాలి. ఇటీవల ఒక పార్టీ బహిరంగ సభలో అద్దంకి దయాకర్ పరుష పదజాలంతో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిను దూషించి, తక్షణమే క్షమాపణలు కోరిఅభాసుపాలు కావడం, పి.సి.సి అధ్యక్షులు కూడా సారీ చెప్పడం ప్రజలు గమనిస్తూ ఉన్నారు. ఆదర్శంగా నిలుస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.

- కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### ఫ్యామిలీ డాక్టర్ ఎక్కడ?

ఈ నెల 15వ తేదీనుంచి ప్రతి గ్రామంలోనూ ఫ్యామిలీ డాక్టర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినా, అది ఎక్కడా అమలులోకి రాలేదు. వాస్తవానికి ఇప్పుడున్న వైద్యశాలల్లోనే తగినంతమంది వైద్యులు లేరు. వైద్య పరికరాలు పనిచేయని దుస్థితి. మందుల, సిబ్బంది కొరతతో ప్రజలకు వైద్యసేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఇప్పటికే వైద్యశాఖలో వందల కోట్ల రూపాయల బిల్లులు చెల్లింపులకు నోచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో అదనపు ఖర్చుతో కూడిన ఈ ఫ్యామిలీ డాక్టర్ పథకం ఆచరణ సాధ్యం కాదు. ఆర్భాటపు ప్రకటనలతో అభాసుపాలవడం తప్పితే ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### విలువల పతనం

నరనరాన కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఆ పార్టీలో ఎంతో కాలంగా ఉన్న రాజ్‌గోపాల్ బిజెపిలో చేరటం హర్షణీయం కాదు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ ఎంతో మేలు చేసింది. పదవుల నిచ్చి గౌరవించింది. అయితే బిజెపి పంచన చేరి అంతా మరచి పోయారు. ఏరుదాటిన రాజగోపాల్ తెప్పతగల బెట్టేశారు. ఒక పార్టీలో ఉండి మరో పార్టీలోకి ఫిరాయింపులు చేయడం ప్రజలను మోసగించడమే అవుతుంది. ఫిరాయింపులు చేసిన నాయకులపై చర్యలు తీసుకునేలా చట్టం తేవాలి.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కనీస హక్కులకు నోచుకోని పోలీసు వ్యవస్థ!

**పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్టపరిరక్షణే ధ్యేయంగా, ప్రజారక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు స్వీయ రక్షణే నేటి పరిస్థితుల్లో కరవుకాగా, త్యాగశీలురైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధి నిర్వహణలో మమేకమవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పోలీసు వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి శాంతిభద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. అలాగే పోలీసు స్టేషన్లకు పెద్ద మొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది.**



రామకిష్టయ్య సంగనభట్ల

బ్రిటిష్ ప్రభుత్వం 17 ఆగస్టు 1860 నాడు పోలీసు కమిషన్ ఏర్పాటు చేసింది. పోలీసు కమిషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860 నాడు సమర్పించింది. భారతదేశంలోని పోలీసు సంస్థల గురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణలను చేయడం, ఉన్న వాటిని అభివృద్ధి చేయడం గురించి సలహాలు ఇవ్వడం ఈ పోలీసు కమిషన్ విధులు. 22వ మార్చి 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే నేటికీ అమలులో ఉన్న పోలీసు చట్టం 1861 ఏర్పడింది. శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. విలువైనది ప్రాణం. అలాంటి ప్రాణాన్ని త్యాగం చేయడం అన్నది అత్యున్నత స్థాయి త్యాగం. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగుగంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే. ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకువచ్చేది పోలీసే. శాంతిభద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేది పోలీసు వ్యవస్థ. ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరగకుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం. బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్నసత్యం. అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్లు కనీస ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బైఐదు వసంతాలు దాటుతున్నా, వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, ఆధునిక సమకాలీన సమాజ పరిస్థితులకనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోకపోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్లుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల వలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపకపోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి. అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని కిందిస్థాయి ఉద్యోగులైన కానిస్టేబుళ్లు,, హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధారపడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో



ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సింది వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్లాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్లాల్సిన దుస్థితులు అనుక్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పనిదినాలు ఈ శాఖ ఉద్యోగులకు ఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం పణంగా పెట్టి, రౌడీలు, గుండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తల పడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా, పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్యకృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒక్కోసారి కొన్ని రోజుల ముందే ఆ ప్రాంతానికి వెళ్లి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్లే వరకూ, రాత్రి పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్టతో, కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురికాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. వీటన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ సొంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్లను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకితభావంతో విధులను, నిర్వర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలు, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు ఖచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో ధర్మవీర కమిషన్ సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోకపోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్టపరిరక్షణే ధ్యేయంగా, ప్రజారక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు స్వీయ రక్షణే నేటి పరిస్థితుల్లో కరవుకాగా, త్యాగశీలురైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధి నిర్వహణలో మమేకమవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పోలీసు వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి శాంతిభద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. అలాగే పోలీసు స్టేషన్లకు పెద్ద మొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతి పోలీసు స్టేషన్‌కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మొత్తం 600 టాటాసుమోలు, 1600 ఇన్నోవా కార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలుతోపాటు ప్రతినెల పోలీసు స్టేషన్ నిర్వహణకు, కమిషన రేట్ పరిధిలోని పోలీసు స్టేషను 75వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషన్‌కు 50వేలు, పట్టణ, మండల పోలీసు స్టేషన్లకు 25వేల చొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టంపరిచారు. ఇటీవల హోం గార్డులకు జీతభత్యాలను కూడా పెంచింది. ప్రధానంగా 'మీవెంటే మేమున్నాం' అంటూ వారికి అన్నివిధాలా అభయహస్తం అందిస్తూ 'మీ సంక్షేమమే మాకుముఖ్యం' అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ●

# మల్టీ అలైన్మెంట్‌తో భారత్ సరికొత్త ప్రయాణం

ఐ.ప్రసాదరావు

ప్రపంచదేశాలు అన్నియు రెండు కూటములు అమెరికా ఆధ్వర్యంలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో కొన్ని దేశాలు, మరికొన్ని దేశాలు రష్యా ఆధ్వర్యంలో సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న వేళ, 1947లో మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో మనదేశంతోపాటు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలు, అప్పుడే స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఏకమై ఈ రెండు కూటములలో చేరకుండా, కొత్త కూటమి (అలీన విధానం 'నామ్') ఏర్పాటు చేసుకుని, నేటి వరకూ కొనసాగుతున్నాయి. అయితే ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మన విదేశాంగ విధానం 'నామ్' నుంచి దూరం జరుగుతూ, అమెరికావైపు కొంచెం మొగ్గుచూపడం మొదలు పెట్టారు. గత రెండు సంవత్సరాలుగా కొవిడ్ కారణంగా, మార్పులు చెందుతున్న ప్రపంచ పరిస్థితులు, ఇటీవల రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరోపక్క చైనా-తైవాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు ఇటువంటి పరిస్థితుల్లో ప్రతీ దేశం తమతమ విదేశాంగ విధానం, ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలను దృష్టిలో ఉంచుకుని వివిధ దేశాలతో సంబంధాలు మెరుగుపరచుకోవడానికి మార్పులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. దీనిలో భాగంగా వాస్తవం చెప్పాలంటే మన భారతదేశం కూడా 2016నుంచి నామ్‌కు దూరంగా విదేశాంగ విధానంలో మార్పులు, చేర్పులు చేసుకుంటూ 'నాన్ అలైన్మెంట్ నుంచి మల్టీ అలైన్మెంట్" వైపు అడుగులు వేస్తోంది. మోడీ-జయశంకర్ ఆలోచనలతో సరికొత్త విదేశాంగ విధానం వైపు ప్రయాణం ప్రారంభం చేస్తున్నారు. విడివిడిగా ఉన్నదేశాలు, సంబంధాలను మెరుగుపరచడానికి 'బ్రిడ్జిలు' కట్టుకుంటూ ముందుకు సాగిపోవటమే మా విధానం అని భారత విదేశీ వ్యవహారాల మంత్రి జయశంకర్ ఉద్ఘాటించారు. ముఖ్యంగా మన చుట్టుపక్కల దేశాలతో సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు, చొరబాటులు, ఉగ్రవాదం సమస్యలు మనలను వెంటాడుతూ వచ్చాయి. దీనిలో భాగంగా మనం పాకిస్థాన్‌పై సర్జికల్ స్ట్రైక్ చేశాం. గాల్వాన్ వద్ద ఉద్రిక్తతలు మనం అందరం చూస్తూ ఉన్నాం. రష్యాతో మన వ్యాపారం ప్రస్తుతం కూడా సైనిక శక్తి నిమిత్తం 400 బిలియన్ల అమెరికన్ డాలర్లు ఈ రోజు కూడా జరుపుతున్న సందర్భంలో మనపై యూరప్ దేశాల ఒత్తిడి అధికంగా ఉంటుంది. వందే భారత్, ఆపరేషన్ గంగా వంటి కార్యక్రమాలు చేపట్టి వివిధ పనులు పూర్తి చేసుకుంటున్నాం. అదే సమయంలో సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంకకు అనేక రకాల సహాయసహకారాలు అందిస్తున్నాం. యుద్ధంతో సర్వం కోల్పోతున్న ఉక్రెయిన్ వాసులకు మానవతా దృక్పథంతో సేవలు అందించడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో మన విదేశాంగ విధానం పలుమార్పులు చోటు చేసుకున్నాయి. భారత దేశ జాతీయ సమగ్రత, ఆర్థికాభివృద్ధి, అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించుటకు మన విదేశాంగ విధానం పెద్దపీట వేస్తుంది. దేశ ముఖచిత్రాన్ని మార్చేవిధంగా అనగా త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు, అన్నిదేశాలతో సత్సంబంధాలు మెరుగుపరచడానికి, ప్రపంచంలో ఉన్న పెద్దసమస్యలు పరిష్కారానికి మనం పెద్దరికం తీసుకునే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దౌత్య సంబంధాలు మెరుగుపరచాలి. మన సంస్కృతి సంప్రదాయాలు, ఇతర దేశాలకు నమూనాగా ఉండేటట్లు చూసుకోవాలి వంటి విధానాలతో ముందుకుసాగుతున్నారు. సౌత్‌ఈస్ట్‌ఆసియా, వెస్ట్ ఆసియా, సెంట్రల్ ఆసియా, హిందూ సముద్ర ప్రాంతంలో, అలాగే బిగ్‌పవర్స్ అమెరికా, రష్యా, చైనా, జపాన్ వంటి దేశాలతో, యుఎఇ, ఇజ్రాయెల్, ఇరాన్, ఆఫ్రికా దేశాలతో మరింత సంబంధాలు మెరుగుపరిచే విధంగా ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా వివిధ కూట ములు జి7, జి20, ఐ2యు2, బీమ్‌స్టెక్, బ్రిక్స్ వంటి దేశాలతో భారత్ కీలక పాత్ర పోషిస్తుంది. అందుచేతనే ఇటీవల భారత్ ఇంటర్నేషనల్ సోలార్‌అమ్యునిట్స్, సమ్మిట్ విత్ సెంట్రల్ ఆసియన్ నేషన్స్, సమ్మిట్ విత్ పసిఫిక్ ఐలాండ్ నేషన్స్, ఇండో-నార్డిక్ సమ్మిట్ వంటివి నిర్వహించారు. ఇటీవల కొవిడ్ కాలంలో మనదేశం 'వ్యాక్సిన్' ఇతర దేశాలకు సరఫరా చేసింది. వివిధరకాల మందులు మానవతా దృక్పథంతో అందించుట జరుగుతుంది. ఇంటిగ్రేటెడ్ ఫుడ్‌పార్క్, రెనివబుల్ ఎనర్జీ ప్రాజెక్టు, సప్లయ్ చైన్ జపాన్, ఆస్ట్రేలియా, వంటి దేశాలతో సంబంధాలు, ఫిలిప్పైన్స్, వియత్నాం వంటి దేశాలతో సైనిక సహకారం, యుఎఇతో, ఎఫ్.టి.ఏ ఒప్పందాలు ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఫ్రాన్స్‌తో సైనికసహకారం, ఇజ్రాయెల్, ఇరాన్‌తో, ఆఫ్రికాదేశాలతో మరెన్నో ఒప్పందాలు చేసుకుంటూ భారత్ ముందుకు సాగుతోంది. చైనాతో, రష్యాతో వ్యాపారాలు కూడా మామూలుగానే కొనసాగిస్తున్నారు. ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కీలక పాత్ర పోషించే పరిస్థితి ఏర్పడింది. అభివృద్ధి చెందిన దేశాలతోపాటు ప్రపంచంలో వివిధ దేశాలు భారతదేశ ఆర్థిక, రాజకీయ విధానాల పట్ల ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఇందులో భాగంగానే 2023 జి20 సమావేశం భారత్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఏదిఏమైనా ప్రస్తుత రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచ దేశాల ఆలోచనలు మారిపోయాయి. ఏ ఒక్కదేశం, ఏ ఇతర ఒకటి రెండు దేశాలపై ఆధారపడే ఒరవడికి స్వస్తిపలుకుతున్నారు. అందుచేతనే మన దేశంకూడా ప్రపంచంలో చిన్నదేశంనుంచి అతిపెద్ద దేశంతోకూడా మంచిసంబంధాలు మెరుగుపరచడానికి, మన దౌత్య సంబంధాలు, విదేశీవిధానాలు పరిస్థితులు బట్టి మనకు లాభంగా అనుకూలంగా మార్చుకుంటూ ముందుకుపోవాల్సిన అవసరంఉంది. అదే సమయంలో భారత్ రాజ్యాంగస్ఫూర్తితో దేశంలో ప్రజాస్వామ్య లౌకికసామ్యవాద భావనలుమరింతగా బలపడేందుకు పునాది వేయాలి. అదే సమయంలో భారత్ రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలో ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద భావనలు మరింతగా బలపడేందుకు పునాది వేయాలి. ●

# యువతులపై పెరుగుతున్న పాశ్చాత్యీకరణ ప్రభావం



నీలం సంపత్

తరతరాలుగా సాంప్రదాయ ఉక్కు సంకెళ్లలో బందీగా ఉన్న మహిళలు చైతన్యవంతులై ఆ బానిస బంధనాలను ఛేదిస్తూ, స్వేచ్ఛా జీవులుగా అవతరిస్తూ లింగ వివక్షను తోసిరాజంటూ, పురుషులతో సమానంగా జీవనాన్ని కొనసాగిస్తున్న వేళ ఆధునిక నాగరికత విషవలయంలో చిక్కుకొన్న కొంత మంది యువతులు అనైతిక జీవనం వైపు ఆకర్షింపబడి అంతర్జాతీయ ఉమెన్ ట్రాఫికింగ్ మాఫియా వలలో చిక్కుకొని విలవిల్లాడుతున్నారనే వార్తల పుకార్లు శికార్లు చేస్తున్న వైనం స్త్రీవాదులకు ఆందోళన కలిగిస్తోంది. వస్తుసంస్కృతిలో భాగంగా స్త్రీ జాతిని తరతరాలుగా వేధిస్తున్న వ్యభిచారమనే సామాజిక దురాచారం, ఆర్థిక వనరుల లేమితో ఆకలి తీర్చుకోవడానికి అనివార్యంగా తమ శరీరాన్ని అమ్ముకోవలసిన దుస్థితికి నెట్టివేయబడుతున్న నిరుపేద యువతుల్ని ఆ వ్యభిచార కూపంలో నుండి కాపాడటానికి ప్రభుత్వాలు 1956 నుండి నేటివరకు ఎన్నో చట్టాలను జారీ చేయడంతో పాటు మరోవైపు ఆకలి కేకల పునాదులలోనే ఊపిరి పోసుకుంటున్న ఈ సామాజిక దురాచారం రూపు మాపడానికి సదరు యువతులను ఆర్థికంగా బలవంతులుగా మార్చి వారిని సాధికారత వైపు మళ్లించడానికి అనేక వినూత్న పథకాలను ప్రవేశపెట్టడంతోపాటు, వివిధ సామాజిక సేవా సంస్థల తోడ్పాటుతో వ్యభిచార రక్కసిపై జరుపుతున్న పోరాటం నేపథ్యంలో కొంత మేరకు ఆశించిన ఫలితాలను అందిస్తున్నాయనేది నిర్వివాదాంశమే. ఓవైపు వ్యభిచారాన్ని కూకటివేళ్లతో పెకిలించడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు కొత్త ఆశలను రేకెత్తిస్తుంటే మరోవైపు ఊహించని ఆశనిపాతంలా మధ్యతరగతే కాదు, ఉన్నత వర్గాలకు చెందిన యువతుల్లో సైతం కొంత మంది నాగరికత ముసుగులో మల్టీ ప్లెక్సులూ, షాపింగ్ మాల్స్, పబ్బులు, బార్లూ, రెస్టారెంట్లలో అత్యంత సంపన్న జీవనపు రుచి చూడాలనే ఆకర్షణలోపడి, ఆ కలర్‌ఫుల్ జీవనాన్ని అనుభవించడానికి అవసరమైన ఆర్థిక వనరుల సేకరణ కోసం సెక్స్‌వర్కర్లుగా మారి తమ శరీరాలను అమ్మడానికి సిద్ధపడుతుండడం తమ దృష్టిలోకి వచ్చిందనీ, ఇది ఆధునిక సమాజంలో స్త్రీ గౌరవంపై



మాయని మచ్చేనంటూ ఇటీవలే సాక్షాత్తు ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేయడం ఇప్పుడిప్పుడే చిగురిస్తున్న మహిళా సమానత్వం, సాధికారత, ఆత్మగౌరవాల పట్ల ఆశనిపాతమేనని చెప్పకతప్పదు. సామాజిక పర్యావరణం మానవ జీవనాన్ని అనివార్యంగా ప్రభావితం చేస్తుందనే వాదనను నిజం చేస్తూ తమ కలలను నిజం చేసుకోవాలనే దృఢ సంకల్పంతో తమ కుటుంబాలకు, తల్లిదండ్రుల ప్రత్యక్ష అజమాయిషీ, పర్యవేక్షణలకు దూరంగా పట్టణాలకు వలస వెళ్లి అక్కడే విద్యార్థులుగా, ఉపాధి కోసం వివిధ రంగాలలో ఉద్యోగులుగా జీవనాన్ని కొనసాగిస్తున్న యువతులలో కొంత మంది విశృంఖల జీవనపు విషవలయంలోకి నెట్టివేయబడి తప్పుదారిలో నడుస్తూ తమ ఆత్మగౌరవాన్ని తామే కోల్పోతున్న వైనంతో గుండె చెరువు అవుతోంది. నిన్నటివరకు విలాసమంటే తెలియక అరకొర జీవితాలను గడిపిన యువతుల్లో కొంతమంది కాస్మోపొలిటన్ కల్చర్ ఉధృతి వారి కళ్లముందే తోటి వారు కోట్ల రూపాయల విలువ చేసే మాల్స్‌లో విలువైన వస్తువులను కొనుగోలు చేస్తూ సంపన్న జీవనాన్ని అనుభవిస్తుంటే తామెందుకువాటిని అనుభవించరాదనే ధోరణే కొంతమంది యువతులను డబ్బుల సంపాదన కోసం వ్యభిచారంవైపు మళ్లిస్తుందనే సామాజిక వేత్తల అభిప్రాయం ఎంతోప్రాధాన్యత సంతరించుకుంటుంది. స్త్రీల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తున్న వ్యభిచారమనే సామాజిక దురాచారాన్ని అది బలపడడానికి సహకరిస్తున్న మద్యం, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు, ఉమెన్ ట్రాఫికింగ్ లాంటి సామాజిక రుగ్మతలను కూకటివేళ్లతో పెకిలించాలి. పాశ్చాత్య నాగరికత ప్రభావంతో పెడదారులు బడుతున్న యువతను చైతన్యపరిచి మహిళల గౌరవాన్ని పెంపొందిస్తూ స్త్రీని ఓవస్తువుగా కాకుండా ఓ మనిషిగా, ఓ మానవతా మూర్తిగా గుర్తించే ఓ ఆదర్శ సమాజనిర్మాణానికి నడుం కట్టాలి. లింగ వివక్ష అమానవీయ చట్రంలోనుండి స్త్రీలను కాపాడాల్సిన బాధ్యతను కుటుంబ సంస్కృతిలో భాగంగాభావిస్తూ తమ తమ కుటుంబాలలోకి నూతనంగా ప్రవేశిస్తున్నసభ్యులకు ఉగ్గుపాలతోనే సదరు మానవీయ విలువలను రంగరించిపోస్తూ వయస్సుతో పాటు తమ పిల్లలజీవనశైలినీ, అలవాట్లనూ, మానసిక పరివర్తననూ ఎప్పటికప్పుడూ పరిశీలిస్తూ వారు విలాసవంతమైన జీవితాలచే ఆకర్షించబడి కాలుజారకుండా కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిందే. మరోవైపు ప్రభుత్వాలు సైతం పాశ్చాత్యీకరణ ద్వారా యాత్రికులను ఆకర్షిస్తూ రాబడి వనరులను పెంపొందించుకునే నెపంతో ఈ సమాజంలో మానవతా విలువలను సమాధి చేస్తున్న వ్యభిచారం లాంటి సామాజిక దురాచారాల్ని ప్రేరేపించే సాంఘిక పర్యావరణాన్ని సృష్టించడాన్ని ససేమిరా కొనసాగించ రాదు. బాల్యం నుండే ప్రాథమిక విద్యార్థి దశ నుండే మానవీయ విలువలను ఈ తరానికి అందించే విద్యావిధానాన్ని రూపొందించి ఆచరించాలి. ●

17-08Pg5:Layout 1 8/17/22 12:23 AM Page 1



# ఫిఫా నుంచి భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య సస్పెన్షన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** అఃలభారత ఫుట్‌బాల్‌ఫెడరేషన్‌కు అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఫిఫా) షాకిచ్చింది. భారత్ సమాఖ్యను సస్పెండ్‌చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమలుకువస్తుందని ఫిఫా వెల్లడించింది. ఫిఫా కౌన్సిల్ ఏకగ్రీవంగా తీసుకున్నట్లు తెలిపింది. థర్డ్‌పార్టీలప్రభావంతో ఫిఫా నిబంధనలను ఎఐఎఫ్‌ఎఫ్ ఉల్లంగించినందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ఎఐఎఫ్‌ఎఫ్ నిర్వాహక కమిటీకి సంబంధించి కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్‌ను నియమిస్తామనే ఆదేశాలను వెలువరించేంతవరకూ సస్పెన్షన్ కొనసాగుతుందని, కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్‌ను ఏర్పాటుచేస్తున్నామనే ఆదేశాలు వచ్చిన వెంటనే సస్పెన్షన్ ఎత్తివేస్తామని ఫిఫా తెలిపింది. మరోవైపు ఈ ఏడాది అక్టోబరు 11నుంచి 30వరకూ భారత్‌లో ఫిఫా అండర్17 వుమన్స్ వరల్డ్‌కప్ జరగాల్సిఉంది. ఎఐఎఫ్‌ఎఫ్ నిషేధం విధించిన నేపథ్యంలో ఈ టోర్నీని మరోదేశానికి తరలిస్తామని ఫిఫా వెల్లడించింది మరోవైపు భారతయువజన క్రీడా మంత్రిత్వశాఖతో టచ్‌లో ఉన్నట్లు వివరించింది. భవిష్యత్తులో ఈ వివాదం సర్దుకుంటుందని భావిస్తున్నట్లు ఫిఫా వివరణ ఇచ్చింది.

# రేప్ నిందితుల విడుదలకు కేంద్రం వ్యతిరేకం

## అయినా బిల్కిస్‌బానో నిందితులను విడుదల చేసిన గుజరాత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** గుజరాత్‌లో జరిగిన 2002 దాడుల్లో బిల్కిస్‌బానోపై సామూహిక అత్యాచారం అనంతరం ఆకుటుంబాన్ని హత్యచేసిన 11 మంది నిందితులను విడుదలచేయడంపై ఒకేపార్టీ అధికారంలో ఉన్నప్పటికీ గుజరాత్ రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలమధ్య వివాదం తలెత్తింది. ఆజాదికా అమృత్ మహోత్సవ్ సందర్భంగా కొందరు ఖైదీలను విడుదలచేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్రం ఇందుకు సంబంధించి రాష్ట్రాలకు మార్గదర్శకాలు కూడా జారీచేసింది. అయితే వీరిలో అత్యాచార బాధితులను విడుదలచేయడానికి వీలులేదు. ఈ విధానంలో కీలకంగా కేంద్రం పొందుపరిచింది. అయితే సాంకేతికంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు బిల్కిస్ బానో కేసుకు వర్తింపచేయలేదు. కేసులో జీవితఖైదుపడిన 11 మంది నిందితులను విడుదలచేసారు. గర్భిణీగా ఉన్న మహిళపై అత్యాచారంచేయడంతోపాటు ఆకుటుంబాన్ని హత్యచేసిన దుండగులను గుజరాత్‌ప్రభుత్వం తన సొంత విధానంతో విడుదలచేసింది. 1992లో అప్పటి ప్రభుత్వ విదానాలనుచూపించి వారికి విముక్తినిచ్చింది. అయితే గడచిన మేనెలలో సుప్రీంకోర్టు ఇందుకు సంబంధించి ఒక నిందితుడికి రిమిషన్ కల్పించాలన్న అభ్యర్థనను సుప్రీం కోర్టు పరిగణనలోనికి తీసుకుంది. అయితే గుజరాత్ అనుసరించిన విధానం ఇపుడు కేంద్రం అత్యాచార నిందితులను విడుదలచేసేందుకు వీలులేదన్న నిబంధనను అతిక్రమించినట్లుగా ఉంది. నాలుగోనెంబరు పేజి, ఐదోనెంబరు పాయింట్‌లో కేంద్రం మార్గదార్శకాలు స్పష్టంగా రూపొందించిందని, హోంశాఖ వెబ్‌సైట్‌లోనే ఉన్నట్లు విపక్షాలు ఆరోపించాయి. ఈ నిబందనలప్రకారం జీవితఖైదు శిక్షపడిన 11 మంది నిందితులు విడుదలకు అర్హతలేదని స్పష్టంచేసాయి. కేంద్రం నిబంధనలకు విరుద్ధంగా బిల్కిస్‌బానో కేసులో నిందితులను జైలునుంచి విడుదలచేసారు.21 ఏళ్ల బిల్కిస్ బానో ఐదునెలల గర్భిణీగా ఉన్న సమయంలో ఆమెపై అత్యాచారంచేసి అనంతరం ఆమెకుమార్తెతోపాటు ఆకుటుంబంలోని ఆరుగురిని చంపివేసారు. 2002 మార్చి 3వతేదీ దాహోద్‌జిల్లాలో ఈ దారుణం జరిగింది. హింసనుంచి తప్పించుకునేందుకు వారంతా పొలాల్లో దాక్కున్నారు. అంతకు కొద్దిరోజులముందే 59 మంది కర్‌సేవలకులను సాబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో వస్తుండగా బోగీని మొత్తం దగ్ధంచేసారు. ఈపరిణామాలక్రమంలో బిల్కిస్‌బానోపై దారుణం జరిగింది. 2008లో ముంబయిలోని ప్రత్యే కోర్టు 11 మంది నిందితులకు జీవితఖైదు శిక్ష విధించింది. తర్వాత బాంబే హైకోర్టు స్టే విదించింది. 2019లో సుప్రీంకోర్టు గుజరాత్‌ప్రభుత్వం బాధిత కుటుంబానికి 50 లక్షలపరిహారం, ఒక సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలనికూడా పక్కా ఇంటిని సమకూర్చాలని ఆదేశించింది. ఆదేశాల జారీఅయిన మూడేళ్ల తర్వాత ఇపుడు నిందితులందరూ విడుదలయ్యారు.

తామంతా 15 ఏళ్లపాటు జైలుశిక్ష అనుభవించామని, సిఆర్‌పిసి ప్రకారం తమకు విముక్తికల్పించాలని అభ్యర్థించారు. గోధ్రా జైలునుంచి విడుదలయిన వెనువెంటనే నిందితులు వారి కుటుంబసభ్యులు మిఠాయిలు పంచుకుని హర్షం వ్యక్తంచేసారు. బిల్కిస్ బానో భర్త యాకూబ్ రసూల్‌మాట్లాడుతూ నిందితుల విడుదలపై తాము మాట్లాడలేమని అన్నారు. తమకు ఈ సమాచారం కూడా తెలియదని, ప్రాణాలు కోల్పోయిన తమ కుటుంబీకుల ఆత్మలకు శాంతిచేకూరాలనే తాము ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 8,813, మృతులు 29

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,42,77,194

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి**

**హైదరాబాద్ ఆగస్టు16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 8,813కేసులు నమోదయ్యాయి. 29 మంది మర ణించారు ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,77,194కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్ల డించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,38,844మంది కోలు కోగా 1,11,252మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కార ణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,098కు చేరినట్లు కేంద్ర ప్రభు త్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.56 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మర ణాల రేటు 1.19శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,73,529కి చేరగా, 79,13,209 మంది వరకు కోలుకున్నారు. 1,48, 172 మంది ప్రాణాలు కోల్పో యారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,38,154కి చేరింది. అందులో 66, 58,740 మంది కోలుకున్నారు. 70,644మంది మరణించారు. కర్ణాట కలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,32,489కి చేరింది. అందులో 39, 81,825మంది కోలుకున్నారు. 40,189మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితుల సంఖ్య 35,59,491కి చేరింది. అందులో 35,14,313మంది కోలుకున్నారు. 38,033మంది మరణించారు.





# రక్షణరంగంలో అత్యాధునిక టెక్నాలజీ రక్షణమంత్రి రాజ్‌నాథ్

## డిఆర్‌డిఒ తయారీ సామగ్రి సైన్యానికి అందచేత

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం దేశీయంగా అభివృద్ధిచేసిన రక్షణరంగ సామగ్రిని భారత సైన్యానికి అందచేసారు. ఎఫ్ ఇన్సాస్‌కు ఈ మొత్తంసామగ్రిని ప్రత్యేకంగా జరిగిన కార్యక్రమంలో అందించారు. కొత్తతరం యాంటీపర్సనల్ మైన్; నిపున్, ఆటోమేటిక్ సమాచార వ్యవస్థల సామగ్రిని కూడా అందించారు. యుద్ధట్యాంకులకు అధునిక వ్యవస్థలు, థెర్మల్ ఇమేజర్స్, అత్యధిక సామర్థ్యం కలిగిన సాయుధ వాహనాలను, సాయుధ పడవలను కూడా అందించారు. డిఆర్‌డిఒ ఆధ్వర్యంలో భారత ఆర్మీ సంయుక్తంగా వీటిని తయారుచేసింది. సాయుధ దళాలకు అవసరమైన మౌలిక వనరుల అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడు ఆయుధ ఆధునీకరణ జరుగుతోందని సింగ్ అన్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఇపుడు రక్షణరంగంలో వినియోగిస్తున్నామని, భవిష్యత్తు సవాళ్లను కూడా ఎదుర్కొనేందుకు ధీటుగా దేశీయ పరిజ్ఞానం అభివృద్ధి చెందిందని అన్నారు. ఎఫ్ ఇన్సాస్ విభాగం సైనికునికి మూడు ప్రాథమిక ఉపవ్యవస్థలుంటాయి. అసాల్ట్ ఆధునిక తుపాకితోపాటు పగలు రాత్రి కూడా స్పష్టంగా కనిపించేవిధంగా హోలోగ్రాఫిక్ దృష్టిమాద్యమాలు కలిగి ఉంటారు. సైనికుడికి హెల్‌మట్‌పై వీటిని ఏర్పాటుచేస్తారు. మల్టీమోడ్ హ్యాండ్‌గ్రేనేడ్ కూడా ఉంటుంది. ప్రత్యేకంగా డిజైన్‌చేసిన బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్‌తోపాటు హెల్మెట్‌కూడా ఆధునిక వ్యవస్థతో ఉంటుంది. ఇక మూడో వ్యవస్థలో అత్యాధునిక సమాచార వ్యవస్థలున్న పరికరాలుంటాయి. ఇపుడు సియాచిన్ హిమనీ ప్రాంతంలో సోలార్ ఫోటో వోల్టాయిక్ ఎనర్జీ ప్రాజెక్టును ఏర్పాటుచేస్తున్నారు. దీనితో ఆప్రాంతంలో బసచేసే సైనికులకు విద్యుత్ అవసరాలను పూర్తిస్థాయిలో అందించేందుకు నిర్ణయించారు.

# మాజీ మంత్రి సుభాష్ సింగ్ మృతి

**పాట్నా, ఆగస్టు 16:** బీహార్ మాజీ మంత్రి సుభాష్ కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స



పొందుతూ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. దీంతో పలువురు నేతలు, మాజీ ఉప ముఖ్యమంత్రి తర్కిషోర్ ప్రసాద్ ట్వీట్‌లో ట్విట్టర్ ద్వారా నివాళ్లు అర్పించారు. బీహార్ ప్రభుత్వ మాజీ మంత్రి, గోపాల్ గంజ్ ఎమ్మెల్యే సుభాష్ సింగ్ మృతికి హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ, దేవుడు ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చడంతో పాటు ఆయన కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను. ఆయన మరణం బీహార్ రాజకీయాలకు, బిజెపికి తీరని లోటు అని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.

# దళిత విద్యార్థి మృతితో రాజస్థాన్‌లో పెరిగిన రాజకీయ వేడి

## సిఎం గెహ్లోత్‌కు రాజీనామాల తలనొప్పులు



**కోట,(రాజస్థాన్), ఆగస్టు 16:** రాజస్థాన్‌లోని కోట ప్రాంతంలో ఒకస్కూలులోని కుండలో నీళ్లుతాగాడని దళిత విద్యార్థిని చితక్కొట్టిన కేసుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా తలపోట్లు పెరిగాయి. గ్రామంలోని ఒక ప్రైవేటుపాఠశాలలో తొమ్మిదేళ్ల దళిత విద్యార్థి ఇంద్రకుమార్‌ను ఉపాధ్యాయుడు ఇష్టం వచ్చినట్లు కొట్టడంతో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ విద్యార్థి చనిపోయాడు. దీనిపై బారన్ అత్రు నియోజకవర్గంలో రాజీనామాలపర్వం ముమ్మరం అయింది. ఎమ్మెల్యే కూడా తన రాజీనామా లేఖను సీఎం గెహ్లోత్‌కు పంపించారు. కాంగ్రెస్ నేత సచిన్‌పైలట్ మంగలవారం జలోర్ ప్రాంతానికివెళ్లి బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. అయితే ఎమ్మెల్యే రాజీనామాకు మద్దతిస్తూ బారన్ మున్సిపాలిటీలో 12 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు రాజీనామాలుచేసారు. వీరంతా తమ రాజీనామాలను డివిజనల్ కమిషనర్‌కు పంపిస్తామని ప్రకటించారు. జాలోర్‌ప్రాంతంలోజరిగిన ఈసంఘటనపై సచిన్‌పైలట్ స్పందిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అయితే ఈసంఘటనను రాజకీయం చేయడం తగదన్నారు. కాంగ్రెస్ చీఫ్ గోవింద్‌సింగ్ దోతాస్రా మాట్లాడుతూ 20 లక్షల రూపాయలు కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. దోత ాస్రాతో పాటువమిళా శిశుసంక్షేమ మంత్రి మమతా భూపేష్, ప్రజాపనులశాఖమంత్రి భజన్‌లాల్ జాతవ్, ఉపద్రవ నివారణమంత్రి గోవింద్‌రామ్ మేఘ్‌వాల్‌లు బాలుడి కుటుంబాన్ని పరామర్శించారు. జ3ఆలోర్‌ప్రాంతంలోని సురానా గ్రామంలో వీరు నివసిస్తున్నారు. ఆర్థికసాయం పార్టీతరపున అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రభుత్వం తరపున ఐదులక్షలరూపాయలు సిఎం రిలీఫ్ ఫండ్‌నుంచి అందిస్తున్నట్లు వివరించారు.

పార్టీ అధినేత్రిసోనియా గాంధీ , నాయకుడు రాహుల్‌గాంధీలుకూడా ఆకుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇవ్వాలని ఆదేశాలు జారీచేసారన్నారు. వేగంగా విచారణజరిపి నిందితులకు శిక్షపడేలా చూస్తామన్నారు. విద్యాశాఖ ఇప్పటికే ప్రైవేటు స్కూలుకు నోటీసులు జారీచేసిందని,

గుర్తింపును కూడా రద్దుచేస్తామని అన్నారు. ఈసంఘటనకు సంబంధించి ఒక కానిస్టేబుల్‌ను సస్పెండ్‌చేసినట్లు తెలిపారు.

# ప్రపంచదేశాల్లో ఆగని కరోనా ఉధృతి

## *59.63* కోట్లకు పెరిగిన బాధితులు – *64.57* లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఆగస్టు 16:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి కొనసాగుతూనే ఉంది. ఒక్కరోజులోనే 3.68 లక్షలమందికి కొత్తగా వైరస్ సోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 76,497 మందికి వైరస్ సోకుతుంటే వారిలో 828.4 గురు చని పోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం మంగళవారం నాటికి 59.63 కోట్లమందికి కరోనాసోకి 64.57 లక్షలమంది చని పోయారు. మరో 44,353 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలపరంగాచూస్తే 57.04 కోట్లమంది కోలుకోగా మరో 1.94 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.88 కోట్లమందికి కరోనాసోకి 18.90 లక్షలమంది చనిపోయారు. మరో 9440 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.45 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.25 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 15.14 లక్షలమంది చనిపోయారు. మరో 9845 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 10.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.76 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.74 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.57 లక్షలమంది చనిపోయారు. మరో 13,330 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 16.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 69.30 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.30 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.21 లక్షలమంది చనిపోయారు. మరో 10,583 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.61 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లవరకూ బాధితులుంటే వారిలో 2,57,126 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.98లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీప కల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.18 కోట్ల మందికిపైగా బాధితులుంటే వారిలో 18,250 మంది చనిపోయారు. రికవరీలు 1.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.20 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వెంటిలేటర్‌సాయంతో చికిత్సలు అందు కుంటున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# ఒకేసారి 27 వేల టన్నుల బొగ్గుతో సూపర్ వాసుకి

## భారతీయ రైల్వే చరిత్రలో ఇదే మొదటిసారి

**న్యూఢిల్లీ, ఆగస్టు16:** భారతీయ రైల్వే మరో ఘనతను సాధించింది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 3.5 కిలోమీటర్ల పొడవైన గూడ్స్ రైలు' సూపర్ వాసుకి'ని విజయవంతంగా పరీక్షించింది.' ఆజాది కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా ఆగ్నేయ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఛత్తీస్‌గఢ్‌లోని భిలాయ్ నుంచి కోర్బా వరకు ఈ సరకు రవాణా రైలు ప్రయాణించింది. అయిదు ఇంజిన్లు, 295 లోడెడ్ వ్యాగన్‌లతో మొత్తం 27 వేల టన్నుల బొగ్గును ఒకేసారి తరలించింది. ఒకే రైలులో ఇంత మొత్తంలో బొగ్గు రవాణా భారతీయ రైల్వే చరిత్రలో ఇదే మొదటిసారి. ప్రస్తుతం ఒక ట్రిప్‌లో 9000 టన్నుల బొగ్గును మోసుకెళ్లే రైల్వే రేక్‌ల కంటే ఇది మూడు రెట్లు ఎక్కువ. సూపర్ వాసుకి తరలించే బొగ్గుతో 3000 మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను ఒకరోజు పూర్తిగా నడపొచ్చు. గతేడాది సైతం వాసుకి, త్రిశూల్ పేర్లతో రైల్వేశాఖ పొడవైన సరకు రవాణా రైళ్లను నడిపింది. అయితే ఆ ఏర్పాట్లు సూపర్ వాసుకితో పోల్చితే చిన్నవే. ఇదిలా ఉండగా రైల్వేశాఖ ఈ పొడవైన సరకు రవాణా రైళ్లను తరచుగా ఉపయోగించాలని యోచిస్తోంది. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో బొగ్గు కొరతను నివారించేందుకు, డిమాండ్ సీజన్‌లో వీలైనంత ఎక్కువ బొగ్గు రవాణా చేసేందుకు వినియోగించాలని భావిస్తోంది. ప్రత్యేక సరకు రవాణా కారిడార్ పూర్తయితే ప్రయాణికుల రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగకుండా పొడవైన గూడ్స్ రైళ్లను నడిపేందుకు మరింత వీలు కలుగుగుతుందని రైల్వేశాఖ భావిస్తోంది.

# భారత్ విజ్ఞప్తులు శ్రీలంక బేఖాతరు – హంబన్‌తొట్టె చేరిన నిఘా నౌక

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** భారత్ ఎంత వారించినప్పనటికీ చివరి నిమిషంలో శ్రీలంక అనుమతులు ఇవ్వడంతో చైనా నిఘా' యువాన్ వాంగ్-5' మంగళవారం ఉదయం హంబన్‌టొట రేవును చేరుకొంది. ఈ విషయాన్ని రేవులోని హార్బర్ మాస్టర్ కెప్టెన్ నిర్మల్ డిసెల్వ ధ్రువీకరించారు. ఈ నౌక రాకను కొన్ని వారాల ముందే పసిగట్టిన భారత్ తక్షణమే స్పందించి శ్రీలంకకు అభ్యంతరాలను తెలియచేసింది. దీనిపై స్పందించిన లంక అధికారులు యువాన్ వాంగ్-5 ప్రయాణాన్ని వాయిదా వేయాలని చైనా అధికారులను కోరారు. శ్రీలంక సూచన మేరకు ఈ ప్రయాణం వాయిదా పడినట్లు ప్రచారం జరిగినా, గత వారం యువాన్ వాంగ్ హంబన్‌టొట దిశగా 1,000 కిలోమీటర్ల దూరంలో కదులుతున్నట్లు గుర్తించారు. ఈ నౌక ప్రయాణాన్ని ఎందుకు వాయిదా వేయాలంటూ చైనా అధికారులు శ్రీలంక అధికారులను ప్రశ్నించడంతో, వారు సరైన వివరణ ఇవ్వలేకపోయారు. ఫలితంగా నౌకకు శనివారం శ్రీలంక అనుమతి మంజూరు చేసింది. ఈ నౌక శ్రీలంక జలాల్లోకి ప్రవేశించిన తర్వాత ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్‌ను ఆఫ్ చేయాలనే నిబంధనపై అనుమతి ఇచ్చినట్లు కొలంబో అధికారులు చెబుతున్నారు. లంక జలాల్లో ఎటువంటి సర్వేలు నిర్వహించడానికి అనుమతించమని పేర్కొన్నారు. ఆగస్టు 16-22 మధ్యలో కేవలం ఇంధనం నింపుకోవడానికి మాత్రమే అనుమతి ఇచ్చామని పేర్కొన్నారు. ' యువాన్ వాంగ్-5 విషయంలో మా పొరుగు దేశాలతో భద్రత, సహకారం తమ అత్యున్నత ప్రాధాన్యం ఇస్తాము. ప్రతి దేశం సార్వభౌమత్వం సమానమే అనే సూత్రానికి అనుగుణంగా అన్ని పక్షాల ప్రయోజనాలు, ఆందోళనను పరిగణనలోకి తీసుకొంటాము' అని శ్రీలంక విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. హంబన్‌టొట అభివృద్ధికి చైనా 1.2 బిలియన్ డాలర్ల రుణాన్ని ఇచ్చింది. శ్రీలంక ఆ రుణం చెల్లించలేకపోవడంతో ఈ పోర్టును 99 యేళ్ల లీజుకు బీజింగ్ తీసుకొంది.

# బస్సు ఆయిల్ ట్యాంకర్ ఢీ

## 20 మంది సజీవ దహనం

**పంజాబ్(పాకిస్తాన్'),ఆగస్టు 16:** పాకిస్థాన్‌లోని పంజాబ్‌ప్రావిన్స్‌లో ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. ఇక్కడి ఓ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న బస్సు వెనకనుంచి ఆయిల్‌ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో భారీ ఎత్తున మంటలు చెలరేగి 20 మంది సజీవదహనం అయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 24 మంది ప్రయాణీకులు ఇద్దరు సిబ్బంది ఉన్నారు. ఆ బస్సు కరాచీనుంచి లాహోర్ వెళుతోంది. కాగా ఘటన జరిగిన వెంటనే ట్యాంకర్‌డ్రైవర్ పరారీ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కొందరి దేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. డిఎన్ఎ టెస్టుల ద్వారా మృతదేహాల గుర్తింపుచేపడతామని తెలిపారు. గాయాలపాలయిన ఆరుగురుని ముల్తాన్‌నగరంలోని నిష్తార్ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. రోడ్డుప్రమాదఘటనపై పాకిస్థాన్‌ప్రధాని షెబాజ్ షరీఫ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం కలిచివేస్తోందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతితెలిపారు.

# మాజీ కెప్టెన్‌పై శ్రీలంకబోర్డు రూ.200 కోట్లకు దావా



కొలంబో,ఆగస్టు 16: శ్రీలంక క్రికెట్‌పరిస్థితులపై మాజీ సారథి అర్జునరణతుంగ దారుణమైన వ్యాఖ్యలుచేసారంటూ శ్రీలంక క్రికెట్‌బోర్డు ఆగ్రహం వ్యక్తంచేస్తోంది. తప్పుడు ప్రకటనలుచేసినందుకు అర్జున రణతుంగపై 200 కోట్ల రూపాయలకు దావావేయాలని ఎస్ఎల్‌సి నిర్ణయించింది. ఈమేరకు లెటర్స్ ఆఫ్ డిమాండ్ పంపించినట్లు బోర్డు ఒక ప్రకటనలో వెల్లడించింది. రణతుంగ వ్యాఖ్యలపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలన్న అంశాన్ని సోమవారం జరిగిన ఎస్ఎస్‌సి కార్యనిర్వాహక కమిటీ సమీవేశంలోనిర్ణయించారు. శ్రీలంక క్రికెట్‌లోని సుహృద్భావ పూరిత వాతావరణాన్ని దెబ్బతీసేలా రణతుంగ ఉద్దేశపూర్వకంగా క్రికెట్‌బోర్డుపై ద్వేషభావనలు గుప్పించాడని ఆరోపించింది. గడచిన కొంతకాలంగా శ్రీలంక క్రికెట్ పతనం కావడం బోర్డు వ్యవహారాల్లో స్థిరత్వం లేకపోవడం, అవినీతి వంటి విషయాలపై అర్జున రణతుంగ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

# కాశ్మీరీ పండిట్ హత్య, సోదరుడికి తీవ్రగాయాలు

**శ్రీనగర్, ఆగస్టు 16:** జమ్మూకశ్మీర్‌లో హై అలర్ట్ ప్రకటించి, భద్రతా బలగాలు అడుగడుగునా పహారా కాస్తున్నప్పటికీ ఉగ్రవాదులు రెచ్చిపోతూనే ఉన్నారు. మంగళవారంకశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో ఉగ్రవాదులు కశ్మీరీ పండిట్‌ను కాల్చి చంపారు. అతని సోదరుడిని గాయపరిచారు. బాధితుడి సోదరుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇక తాజాగా చోటు చేసుకున్న ఘటనతో మరోమారు కాశ్మీరీ పండిట్‌లు భయం గుప్పిట్లో మగ్గుతున్నారు. బుద్గామ్‌లోని ప్రభుత్వ కార్యాలయంలో కాశ్మీరీ పండిట్ హత్యకు గురైన మూడు నెలల తర్వాత మళ్లీ చోటు చేసుకున్న ఈ ఘటన ఆందోళన కలిగిస్తుంది. షోపియాన్‌లోని చోటిపోరా ప్రాంతంలోని ఆపిల్ తోటలో ఉగ్రవాదులు పౌరులపై కాల్పులు జరిపారు. ఇద్దరూ మైనారిటీ వర్గానికి చెందినవారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. ఉగ్రవాదులు హతమార్చిన మృతుడు కాశ్మీరీ పండిట్ 45యేళ్ల సునీల్ కుమార్‌గా, అతని సోదరుడిని పింటు కుమార్‌గా భద్రతా బలగాలు గుర్తించారు. దాడి చేసిన ఉగ్ర వాదులను పట్టుకునేందుకు ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టారు.



# వాళ్ల కాళ్లు విరగ్గొట్టండి.. నేను బెయిల్ ఇప్పిస్తా

## ఠాక్రే వర్గంపై శిండే వర్గం ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

**ముంబై, ఆగస్టు 16:** శివసేన పార్టీ హక్కులపై మాజీ సిఎం ఉద్ధవ్ ఠాక్రే, ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే వర్గాల మధ్య వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యం ఠాక్రే వర్గాన్ని హెచ్చరిస్తూ శిండే వర్గం ఎమ్మెల్యే ఒకరు అనుచిత వ్యాఖ్యలు చేశారు. ' మీకు అడ్డుపడితే వాళ్ల కాళ్లు విరగ్గొట్టండి.. అవసరమైతే నేను బెయిల్ ఇప్పిస్తా' అంటూ ఆ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమా రానికి దారితీశాయి. ముంబైలోని మాగాఠణే ప్రాంతంలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఆ ప్రాంత ఎమ్మెల్యే ప్రకాశ్ సుర్వే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శివసేనలో విభేదాల గురించి పరోక్షంగా ప్రస్తావించారు.

' ఎవరిది నిజమైన శివసేన? దీని గురించి మీకు ఎవరైనా ఏమైనా చెబితే గట్టిగా జవాబు చెప్పండి. ఎవరి దాదాగిరిని సహించేది లేదు.

# 31 మందితో నితీష్‌కుమార్ కేబినెట్ విస్తరణ

- హోంశాఖతనవద్దనే ఉంచుకున్న సిఎం
- డిప్యూటీకి హెల్త్, రోడ్లు, పట్టణ,గ్రామీణాభివృద్ధిశాఖలు

**పాట్నా,ఆగస్టు 16:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ పట్నాయక్ తన కేబినెట్‌ను 31 మందితో విస్తరించారు. వీరిలో ఆర్జేడికి 16 మంత్రిపదవులు దక్కాయి. జనతాదళ్‌యునైటడ్ పార్టీకి 11 మందికి మంత్రిపదవులు కల్పించారు. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ హోంశాఖను తనవద్దే ఉంచుకోగా ఆయన డిప్యూటి తేజస్వియాదవ్‌కు ఆరోగ్యం, రరోడ్లనిర్మాణం, పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధిశాఖలు కేటాయించారు. తేజస్వి యాదవ్ సోదరుడు తేజ్‌ప్రతాప్‌యాదవ్ బీహార్‌కు కొత్త పర్యావరణ మంత్రిగా నియమితులయ్యారు. జెడియు తనకు గతంలో ఉన్న మహ్మ ద్ జామాఖాన్, జయంత్‌రాజ్, శీలాకుమారి, సునీల్‌కుమార్, సంజయ్‌ఝా,మదన్ సాహ్ని, శ్రావణ్‌కుమార్, అశోక్ చౌదరి, లేషిసింగ్, విజయ్‌కుమార్‌చౌదరి, బిజేంద్రయాదవ్‌లకు మంత్రిపదవులు మళ్లీ లభించాయి. ఆర్‌జెడినుంచి తేజ్‌ప్రతాప్ యాదవ్, అలోక్‌మెహాతా, సురేంద్ర ప్రసాద్‌యాదవ్, రమానంద్‌యాదవ్, కుమార్ సర్వజీత్, లలిత్‌యాదవ్, సమీర్‌కుమార్, మహాసేథ్, చంద్రశేఖర్, జితేంద్రకుమార్‌రాయ్, అనితాదేవి, సుధాకర్‌సింగ్, ఇజ్రాయిల్ మన్సూరి, సురేంద్రరామ్, కార్తికేయసింగ్; షానవాజ్ ఆలమ్, షమీమ్ అహ్మద్‌లు మంత్రులుగా ప్రమాణంచేసారు. కాంగ్రెస్ పార్టీనుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు అఫాక్ ఆలమ్, మురారిలాల్ గౌతమ్‌లను కేబినెట్‌లోకి తీసుకున్నారు. సంతోష్‌సుమన్‌జితన్‌రామ్ మాంజి పార్టీనుంచి ఎన్నికకాగా ఆయనకు మంత్రిపదవి లభించింది.

అలాగే ఏకైక స్వతంత్రఎమ్మెల్యే సుమిత్‌కుమార్‌సింగ్‌ను కూడా కేబినెట్‌మంత్రిగా తీసుకున్నారు. ముఖ్యమంత్రితో సహా బీహార్ కేబినెట్‌కు 36 మందివరకూ మంత్రులను నియమించుకునే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి కొన్ని మంత్రిపదవులను ఖాళీగానే భవిష్యత్తు విస్తరణకోసం ఉంచినట్లు తెలుస్తోంది. బీహార్‌లోని మహాకూటమి ప్రభుత్వం మొత్తం 163 మందివరకూ ఉన్నారు. ఇపుడు మొత్తం స్వతంత్ర ఎమ్మెల్యేతో కలిపితే 164కి పెరిగింది. కొత్తప్రభుత్వం ఈనెల 24వ తేదీ బీహార్ అసెంబ్లీలో తన మెజార్టీని నిరూపించుకోవాల్సి ఉంది.

17-8Pg6exHMNWJQE:Layout 1 8/17/22 12:24 AM Page 1



# జర్నలిస్టుల సమస్యలపై ఎపిఎంఎస్ నిరంతర పోరాటం: జిల్లా అధ్యక్షుడు బాబి

**నూజివీడు, ఆగస్టు 16, ప్రభాతువార్త' :** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపిఎంఎఫ్) జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని ఏలూరు జిల్లా అధ్యక్షుడు మత్తే బాబి అన్నారు. ఎపిఎంఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు పివి కిషోర్, బడుగు శ్రీకాంత్ అధ్యక్షతన స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం భవిష్యత్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బాబా ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో ఎపిఎంఎఫ్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నూజివీడు నియోజకవర్గ స్థాయి ఏపిఎంఎఫ్ కమిటీ కార్యవర్గ ఎన్నిక సమావేశం ఈ నెల 24న నూజివీడులో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టులకు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తినా వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వస్తామని అన్నారు. ఈ యూనియన్‌లో సభ్యతం ఉన్నవారికి రూ.2 లక్షల వరకు భీమా వర్తించే విధంగా ఒక ప్రణాళిక ప్రకారం సభ్యత్వాలను స్వీకరిస్తామని తెలిపారు.



జర్నలిస్టులందరికి న్యాయం చేయడమే ఏపిఎంఎఫ్ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కె.శ్రీనివాసరావు, కె.వి.బ్రహ్మాచార్యులు, పివి సుబ్రహ్మణ్యం పి.అర్జునరావు, వి.రవికుమార్, పి.వెంకటేశ్వరరావు, డి.పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# భాష్యం విద్యాసంస్థల్లో విద్యాశాఖ అధికారుల తనిఖీ

**గుంటూరు విద్య, ఆగస్టు 16, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలో 25శాతం ప్రవేశాలు కల్పించేందుకు గాను గుంటూరు జోన్‌లోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో స్కూల్ అటెండెన్స్ యాప్‌లో లోకేషన్ రిజిష్టర్ చేయించుకోవాలని ఇంతవరకు జోన్ పరిధిలోని 1800పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని వెంటనే జోన్‌లోని ప్రతి ప్రైవేట్ పాఠశాల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పాఠశాల విద్యా ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, వి.ఎస్.సుబ్బారావు అన్నారు.ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్స్ పొందేందుకు తల్లిదండ్రుల మరికయు సహాయకులకు టోల్ ఫ్రీ 14417ను కల్పించినట్లు,ఆ టోల్ ఫ్రీ నెం అన్ని పనిదినాల్లో ఉదయం 9నుండి సాయంత్రం 6గంటల వరకు పనిచేస్తున్నట్లు తెలిపారు.నేడు గుంటూరులోని సాంబశివపేట,చంద్రమౌళినగర్ లోని భాష్యం విద్యాసంస్థలను గుంటూరు జిల్లావిద్యాశాఖాధికారి పి.శైలజ, గుంటూరు ఉపవిద్యాశాఖాధికారి ఎన్.సుధాకర్ రెడ్డి,గుంటూరు మండల విద్యాశాఖాధికారి ,ఎస్ఎం ఎమ్ఎం ఖుద్దూస్ తో కలసి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ కు తగు సూచనలు చేశారు.తప్పక 25శాతం ప్రవేశాలు కల్పించేందుకు స్కూల్ అటెండెన్స్ యాప్‌లో లోకేష్ రిజిస్టర్ చేయించుకోవాలని,పాఠశాలలో విద్యార్థులసంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు తీసుకోవాలని పాఠశాలలో తప్పక ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు మాత్రమే ఉపయోగించాలని అన్నారు.గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ మాట్లాడుతూ అడ్మిషన్ రిజిస్టర్లు పక్కా ఉండాలని భవిష్యత్‌లో ఎటువంటి తేడాలు రాకుండా చూసుకోవాలని,ప్రభుత్వం సరఫరా చేసిన ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు విద్యార్థులు అందరికి అందించాలని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు.



రికార్డులు పరిస్థితి వివరిస్తున్న పాఠశాల విద్య ఆర్జేడి సుబ్బారావు డిఈఓ శైలజ,ఎంఈఓ ఖుద్దూస్




# విదేశీ విద్యాపథకంపై అంబేడ్కర్ పేరు తొలగింపునకు నిరసనగా దీక్ష

**మంగళగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పేరుతో విదేశీ విద్య పథకం గతంలో ప్రవేశపెడితే సీఎం జగన్ అధికారంలోనికి వచ్చాకా విదేశీ విద్యకు అంబేడ్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్య పేరు పెట్టుకోవడం పై మంగళగిరి టిడిపి నాయకులు పోరుబాటకు సిద్ధమయ్యారు.మంగళగిరి అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం విదేశీ విద్యకు అంబేడ్కర్ పేరు తొలగింపుపై టిడిపి ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టారు.టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు మంగళవారం నాటి దీక్షలను ప్రారంభించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా పలువరు నాయకులు మాట్లాడుతూ ఏ రాజ్యాంగం పై ప్రమాణం చేసి జగన్‌రెడ్డి సీఎంగా గద్దెనెక్కాడో, అలాంటి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేడ్కర్ పేరు తొలగించి,తన పేరు పెట్టుకోవడం దళితులను అవమానపరచడమే అవుతుందన్నారు.జగన్ అధికారంలోనికి రాగానే 29 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేశారని ఆరోపించారు.ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నవారిలో టిడిపి నాయకులు కనికళ్ళ చిరంజీవి,వేమూరి మైనర్‌బాబు,యర్రగుంట్ల భాగ్యరావు, కంభంపాటి శిరీష ,పినపాటి జీవన్‌కుమార్,పడవల మహేష్,కొప్పుల మధుబాబు, బేతపూడి సుధాకర్,మేకల అనిల్ కుమార్, తెనాలి మాణిక్యం,నెమలికంటి అనూష తదితరులు ఉన్నారు.పెద్దసంఖ్యలో టిడిపి శ్రేణులు,ప్రజా,దళిత సంఘాల నేతలు ఆమరణ నిరాహారదీక్షలో కూర్చున్నవారికి సంఘీభావం తెలియజేశారు. సంఘీభావం తెలిపిన వారిలో టిడిపి మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకీదేవి,కళ్ళం రాజశేఖరరెడ్డి,గుత్తికొండ ధనుంజయ,ఆరుద్ర భూలక్ష్మీ,జంగా వెంకటేష్ తదితరులు ఉన్నారు.విదేశీ విద్యకు డాక్టర్ అంబేడ్కర్ పేరు తొలగింపుపై ఆమరణ నిరాహారదీక్షకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంఘీభావం ప్రకటించారు.

# రాష్ట్రానికి మళ్లీ జగనే సిఎం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్‌రెడ్డి కానున్నారని జాతీయ మీడియా సర్వేలు వెల్లడించాయని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాలపై స్పందించారు. తిరుగులేని ప్రజాదరణ కలిగిన సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లోనూ ప్రజలు పట్టం కడతారని వరుస సర్వేలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్ అత్యధిక సీట్లతో ప్రభంజనం సృష్టిస్తారని జాతీయ మీడియా సంస్థలు టైమ్స్ నౌ, ఇండియా టుడే నిర్వహించిన సర్వేలు స్పష్టం చేశాయని చెప్పారు. రాష్ట్రంలోని 25 పార్లమెంట్ స్థానాలకు గాను వైఎస్సార్‌సీపీ 17 నుంచి 23 లోక్‌సభ స్థానాలు గెలుచుకుంటుందని టైమ్స్ నౌ, ఇండియా టుడే 18 స్థానాలు, ఇండియా టీవీ 19 స్థానాలు గెలుస్తోందని ఆయా సర్వేల్లో వెల్లడించినట్టు ఆయన చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఈ మేనిఫెస్టోనే కరదీపికగా సమన్యాయం, సమగ్రత, సమానత్వం ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తున్నారని ఆయన తెలిపారు. జగన్ ప్రభుత్వం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలను ఉచితాలుగా చూడటం సరికాదనన్న ఆయన ప్రజల భవిష్యత్ కోసం పెడుతున్న పెట్టుబడిగా చూడాలని చెప్పారు.

# జిఎంసీ అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## రాష్ట్ర శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు

**గుంటూరు నగరపాలక సంస్థ, ఆగస్టు 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ నగరపాలక సంస్థల్లో పురపాలక సంస్థల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు మంగళవారం రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి ఆదిమూలపు సురేష్‌కు క్యాంపు కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు. నవరత్నాలను కార్మికులందరికీ వర్తింపచేయాలని, మున్సిపల్ శాఖలోని 30కేటగిరిలలో విధులు నిర్వహిస్తున్న నాన్ పిహెచ్ కార్మికులను వెబ్‌సైట్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపటం వలన సంక్షేమ పథకాలు ఆయా కార్మికులకు అందటం లేదని పేర్కొన్నారు .కార్మికులను విభజించి పాలించటం తగతన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికులందర్ని పర్మినెంట్ చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# తెలుగు జాతి చిరస్మరణీయుడు గౌతు లచ్చన్న

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య సంగ్రామంలో స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేయడం, అనేకసార్లు అరెస్టు కావడం గౌతు లచ్చన్న పోరాటం బ్రిటీష్ ప్రభుత్వానికి కనిపించి, కాల్చివేత ఆర్డర్స్ పాస్ చేసిందని, ఆయన తలపై రూ.10వేలు రివార్డు ప్రకించడం లచ్చన్న పోరాట స్ఫూర్తిని నిదర్శనమని అఖిల భారత గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు పేరం శివనాగేశ్వరరావు అన్నారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో మంగళవారం గౌతు లచ్చన్న జయంతి ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు శివనాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రతైఉ నాయకుడిగా, అనేక రైతు కార్యక్రమాలు చేయడంతో పాటు బహుజననాయకుడిగా బలహీనవర్గాల కోసం అనేక ఉద్యమాలను నెరిపి వారి అభివృద్ధి కోసం ఇతోధికమైన కృషి చేశారన్నారు. ఈ దేశంలో ప్రజలచేత సర్దార్ బిరుదును పొందినటువంటి మహనీయుడు గౌతు అచ్చన్న అని నివాళులర్పించారు. ఈయనకు కేంద్ర ప్రభుత్వంవెంటనే భారతరత్న ప్రకటించాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సమావేశంలో జంగారెడ్డిగూడెం మున్సిపల్ కౌన్సిలర్ పిపిఎన్.చంద్రరావు, గౌడ సంఘ నాయకులు బత్తిన చిన్న, మేకా సింహాద్రి, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, మారిశెట్టితాతాజీ, తల్లాడ సంజయ్,గుబ్బల సత్యవేణి, మార్గాని సుశీల, రాజులపాటి అన్నవరం, గురవయ్య, కాసాని ప్రసాద్, పరసా రాంబాబు, పడమటి గిరి, కొప్పుల దుర్గారావు, మట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అధిక సంఖ్యలో గౌడ సంఘీయులు పాల్గొన్నారు.



# రేపు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు విడుదల

**తిరుమల,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** ప్రత్యేక ప్రవేశదర్శనాలు 300 రూపాయలు టిక్కెట్లు ఆన్ లైన్‌కు సంబంధించి అక్టోబర్ నెల కోటాను టిటిడి గురువారం ఉదయం విడుదల చేస్తోంది. రోజు వారీగా 25వేల దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్‌లో భక్తులకు అందుబాటులో వుంచింది. ఈ టిక్కెట్లను భక్తులు ముందుగానే ఆన్‌లైన్‌లో అందుకునే వీలు కల్పిస్తూ గురువారం సాలకట్ల బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని విడుదల చేస్తోంది.



# చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య

## ఆన్‌లైన్ లోన్ యాప్స్ కారణమంటున్న బంధువులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డ యువకుడి మృతదేహాన్ని డిఆర్ఎఫ్,ఎన్డిఆర్ఎఫ్,ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించి ఎట్టకేలకు మంగళవారం బయటకు తీసారు.మృతున్ని నాగర్‌కర్నూల్ జిల్లా,తూడూరు మండలం,హెత్మకూరు గ్రామానికి చెందిన సింగిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి(19)గా గుర్తించారు.మృతుడు ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడ గ్రామంలోని తన అమ్మమ్మ బుచ్చమ్మ ఇంటి వద్ద ఉంటూ మంగల్‌పల్లిలోని భారత్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.కాగా సోమవారం ఉదయం చెరువుతూము పైనుండి ఒ యువకుడు చెరువులో దూకినట్లు ఒ మహిళా 100కు దయల్ చేసి పోలీసులకు సమాచారం అందించడంలో పోలీసులు వెంటనే చెరువులో గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోయింది. ఎన్డిఆర్ఎఫ్ బృందాలతో మంగళవారం ఉదయం బోట్లు,స్విమ్మర్లతో గాలింపుచర్యలు చేపట్టి ఎట్టకేలకు మృతదేహాన్ని చెరువులోనుంచి వెలికి తీసారు. చెరువుతూము వద్ద లభ్యమైన సెల్‌ఫోన్, బస్‌పాస్ ఆధారాలతో ప్రాథమికంగా ఎస్. విష్ణు వర్ధన్‌రెడ్డిగా నిర్ధారణకు వచ్చినప్పటికి మృతదేహం లభ్యమయ్యేవరకు కొంత సదిగ్ధం నెలకొంది. విష్ణువర్ధన్‌రెడ్డి ఆత్మమత్యకు ఆన్‌లైన్ లోన్ యాప్స్ కారణమవచ్చని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సైదులు తెలిపారు.

# సిఎం విద్యాదీవెనతో నిరుపేదల జీవితాల్లో చదువుల వెలుగులు

## ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 16 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విన్నూత్న పథకం విద్యాదీవెనతో నిరుపేదల జీవితాల్లో విద్యావెలుగులు ప్రసరిస్తున్నాయని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని సుబ్బమ్మ మోహన్‌రావు ఫౌండేషన్ సంస్థ ఏర్పాటు చేసిన విద్యార్థుల సన్మాన సభకు ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేశారు.ఈ సందదర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నో వ్యయ ప్రయాసకోర్చి నిరుపేదల చదువులకు నిధులు కేటాయిస్తున్నారని వివరించారు. సత్తాలేని ప్రతిపక్షాలు అవాక్కులు చెవాక్కులు పేలుతున్నారన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి కార్పొరేట్ పాఠశాలల్లో చదువులా నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అవకాశం కల్పించటాన్ని కకూడా తప్పు పడుతున్నారని మధుసూదనరెడ్డి విమర్శించారు.జగనన్న విద్యాదీవెన ఎంత ఉపయోగపడుతుందో వివరిస్తూ ఇక్కడ చదివే విద్యార్థుల తల్లిదండ్రులను ఎలా అమలు జరుగుతున్నదన్నది అడిగి తెలుసుకున్నారు. ఇలా నిరుపేదలు ఎంతో సంతృప్తిగా ఉంటే ప్రతిపక్షాలు విమర్శలు చేయటం తగదన్నారు.రాష్ట్రంలోని నిరుపేదల చదువులకు ముఖ్యమంత్రి భరోసాగా నిలిచారన్నారు. పారదర్శకతో కమిషన్లను ఏర్పాటు చేసి ప్రభుత్వోద్యోగాల్లో నియామకాలు చేపడుతున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు తమకు ఇష్టమైన చదువులను చదువుకొనుటకు పైసా ఖర్చులేకుండా ప్రభుత్వం భరిస్తుందన్నారు.గతంలో ఏ ప్రభుత్వం అయినా ఇలాంటి పథకాలు అందించారా? అని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి ప్రశ్నించారు.

విద్యార్థులకు ప్రశంసలు: శ్రీకాళహస్తి పట్టణంలో పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం సాధించిన విద్యార్థులకు ఫౌండేషన్ ప్రసంశాపత్రాలు,వెండి పతకాలను అందించారు.విద్యార్థులకు రూ.వెయ్యి నగదు బహుమతితో పాటు వెండి డాలర్‌ను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అందించారు. ఈ కార్యక్రమాలకు ఫౌండేషన్ నిర్వాహకులు మోహన్‌రావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధుగులు శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యుడు మున్నారాయల్, ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి, వెంకటేశ్వర్లు రెడ్డి, కంచిగురవయ్య, బావాజి, సుమతి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలను పొందిన విద్యార్థులతో ఎమ్మెల్యే, ఆలయ చైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు

# ఓ పెద్ద కుంభకోణం బయటపెట్టబోతున్నా

## నారా లోకేష్

**మంగళగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త :**రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఓ పెద్ద కుంభకోణం వచ్చేవారం బయట పెట్టబోతున్నట్లు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్‌లోని సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ 10వ తరగతి పాస్ డిగ్రీ ఫెయిల్ అయిన తెలివితేటలు సీఎం జగన్ రెడ్డి వని ఎద్దేవచేశారు.జగన్మోహన్‌రెడ్డి హాయంలో రా ష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు ఏమి లేవని,రాష్ట్రం నుంచి వెళ్ళిపోయిన పరిశ్రమలు తప్ప అని ఎద్దేవాచేశారు.పెట్టుబడులు పెట్టాలంటే సీఎంఓలో వాటా ఎంత ఇవ్వాలి అనేచర్చ జరుగుతుందని ఆరోపించారు. గత 3ఏళ్ళలో రాష్ట్రానికి తెచ్చిన పరిశ్రమలపై శ్వేతపత్రం విడుదలు చేస్తే చర్చకు సిద్ధమని నారా లోకేష్ సవాలు విసిరారు. జగన్మోహనరెడ్డి రిబ్బన్ కటింగ్ చేస్తున్న ప్రతి పరిశ్రమ తెలుగుదేశం ప్రభుత్వం కృషి ఫలితమే అని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో 5లక్షల ఉద్యోగుల కల్పన జరిగిందని జగన్ ప్రభుత్వమే ఒప్పుకుందని చెప్పారు.దాదాపు 500 హామీలుఇచ్చిమాట తప్పి మడమ తిప్పిన జగన్మోహనరెడ్డిని 175నియోజకవర్గాలు గెలిపించాలా? అని ప్రశ్నించారు. మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్‌లో సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు.నియోజకవర్గంలో పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు ప్రారంభమైన సంజీవని ఆరోగ్యకేంద్రం.ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రుల చుట్టు తిరగలేని డబ్బు ఖర్చు చేయలేని నిరుపేదలు మధ్యతరగతి ప్రజల కోసం సంజీవని ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేశారు.ఒక జనరల్ ఫిజిషియన్ అయిన డాక్టర్ క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్,ఫిమేల్ నర్స్ కాంపౌండర్. ఆరోగ్యకేంద్రంలోనే 200కి పైగా రోగనిర్ధారణ పరీక్షలు కూడా పూర్తిగా ఉచితంగా చేసే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవసరమైనవారికి ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.



# ప్రసూతి ఆస్పత్రిని తరలించడం అన్యాయం

## - సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ

**తిరుపతినగరం, ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాయలసీమకే తలమానికమైన పేద మహిళల ప్రసూతి ఆస్పత్రిని నగర పాలక సంస్థగా మార్చడం అధికార దుర అహంకారమని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ అన్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ప్రసూతి ఆస్పత్రి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ మొదట ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. అనంతరం ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతిలోని మహిళలకు ఉన్న ఏకైన ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని తిరుపతి నగర పాలక సంస్థకి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. చుట్టు పక్కల ఉన్న స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులు ఉండగా ప్రసూతి ఆస్పత్రిని తరలించడం బాధాకరమన్నారు. మహిళా సంఘాలు మాట్లాడుతూ మహిళలకు ఉన్న ఏకైన ప్రసూతి ఆస్పత్రిని తరలించడం మేము సహించమని, దాని వెంటనే విరమించుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నేతలు రామానాయుడు, మురళీ, చిన్నం పెంచలయ్య, విశ్వనాథ్, ఏఐటీయూసీ రాధాకృష్ణ, జయలక్ష్మి, నదియా, మంజుల, శశికుమార్, చలపతి, శ్రీరాములు, రామకృష్ణ, శీను, బలరాం, పద్మనాభరెడ్డి, మహేంద్ర, నాగరాజు, కుమార్, బాల, పూర్ణ, మహేంద్ర, రవి, హారిత, ప్రమీల, విజయ, పార్వతి, వనిత, వినయ్, ప్రసాద్, హారికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో తెలంగాణ వాసి ఆత్మహత్య

**తిరుపతిక్రైమ్,ఆగస్టు 16ప్రభాతవార్త:** తిరుపతి నగరంలోని వేశాలమ్మగుడి వీదిలో తెలంగాణా నిజామాబాద్‌కు చెందిన వృద్ధుడు (62) ఆత్మహత్య చేసుకున్నట్లు తిరుపతి పోలీసులు భావిస్తున్నారు. నగరంలోని వెస్టు పోలీసుస్టేషన్ పరిధిలోని వేశాలమ్మగుడి ప్రాంతంలో మున్సిపల్ మినరల్ వాటర్ ప్లాంట్‌వెనుక ఖాళీస్థలంలో పంచెతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఉదయం వెస్టు పోలీసులకు సమాచారం అందింది. తిరుపతి వెస్టు సిఐ శివప్రసాద్, ఎస్ఐ చలపతి సంఘటనాస్థలికి చేరుకున్నారు. మృతుని జేబులోని రైల్వే టిక్కెట్ ఆధారంగా నిజామాబాద్‌కు చెందిన వ్యక్తిగా తెలుస్తోందన్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 0877-2289009,9440796750,9492707027 నంబర్లకు సమాచారం అందించాలని సిఐ శివప్రసాద్ కోరారు. మృతదేహాన్ని శవపంచనామా కోసం ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు.

# వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ :ఎస్‌పిడిసిఎల్

**తిరుపతి,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాను అందించేందుకు, హోల్‌సేల్ మార్కెట్‌లో గరిష్ఠ విద్యుత్ కొనుగోళ్ళను తగ్గించి, డిస్కామ్‌ల కార్యకలాపాల వ్యయాన్ని తగ్గించే లక్ష్యంగా పనితీరుసాగించే దిశగా ఏపిఎస్‌పిడిసిఎల్ కృషి చేస్తోంది,. కేంద్ర సంస్థ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిసిఎంసి సహకారంలో ఏపి ఎస్‌పిడిసిఎల్ తమ డిస్కామ్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ యాక్షన్ ప్లాన్‌ను సమర్ధవంతంగా అమలుచేయాలని యోచిస్తోంది. మంగళవారం తిరుపతిలో ఏపిఎస్‌పిడిసిఎల్ సమన్వయంతో ఏపి స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ డిస్కామ్ కెపాసాటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ నిర్వహించి విద్యుత్ ఆదా, కొనుగోళ్ళు, మెరుగైన విద్యుత్ సరఫరాపై సమీక్షంచింది. 2070 నాటికినెట్‌జీరో ఎమిషన్స్ సాధించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ ప్రణాళిక ఉపయోగపడుతుందన్నారు.

# ఎస్సీ గురుకులాల్లో సప్లిమెంటరీ విద్యార్థులకు అడ్మిషన్లు

**సచివాలయం, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ఈఏడాది పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కూడా ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ అడ్మిషన్లు ఇవ్వాలని రాష్ట్ర సాంఘీయ సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున ఆదేశించారు.ఇంటర్‌లో ఎంఈసి,సీఇసి కోర్సులను, ఎంపిసీ,బైపీసీలుగా మార్చే ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా అధికారులను ఆదేశించారు.రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన జిల్లా గురుకులాల సమన్వయకర్త (డిసీఓ)ల సమావేశంలో నాగార్జున గురుకులాల్లో ప్రవేశాలతో సహ పలు అంశాలను సమీక్షించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో ఒక సీటు కూడా మిగిలిపోకుండా చూడాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అలోచన అని చెప్పారు.ఇంటర్మీడియట్ లో ప్రస్తుతం ఉన్న సీట్లు కాకుండా అదనపు సీట్ల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని అధికారులను నాగార్జున ఆదేశించారు.గురుకులాల్లో ఎక్కువగా డిమాండ్ లేని ఎంఈసి,సీఇసీ సీట్లను ఎంపిసీ బైపీసీలుగా మారే ్చదు చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.రిజర్వుడు కేటగిరికీ చెందిన విద్యార్థుల సంక్షేమం పట్ల సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు.గురుకులాలకు అవసరమైన లైబ్రేరియన్,ఎలక్ట్రిషియన్ ఖాళీలను జిల్లా స్థాయిలో భర్తీ చేసుకోవడానికి కూడా చర్యలు చేపట్టాలని డిసిఓలను మంత్రి ఆదేశించారు.కావాల్సిన నిధులను మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని నాగార్జున పేర్కొన్నారు.



సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున





## సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన
# మంత్రి గుడివాడ, మేయర్ గొలగాని

అల్లిపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త

విశాఖపట్నం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మంగళవారం అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం సెజ్‌లో ఏటిసి టైర్స్ నూతన యూనిట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన నేపథ్యంలో కలిశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డికి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. పూల భోకేతో స్వాగతం పలికారు. అనంతరం వారు విశాఖ జిల్లాకు సంబందించిన పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. విశాఖపట్నం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, త్వరలో చేపట్టబోయే పలు కార్యక్రమాలపై ప్రస్తావించారు.

## ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో
# దేశ వ్యాప్తంగా ఏపీ టాప్

గ్రోత్ రేట్‌లో భారత్‌లో ఏపీ 11.43 శాతం

అచ్యుతాపురం సెజ్‌లో ఏటీసీ టైర్ల

కంపెనీ రెండో దశ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం జగన్








ప్రభాతవార్త, విశాఖపట్నం

మూడేళ్ళుగా ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో దేశ వ్యాప్తంగా ఏపీయే నంబర్-1 స్థానం సంపాదించిందని, గ్రోత్ రేట్‌లో కూడా ఏపీ 11.43 శాతం సాధించి అన్ని రాష్ట్రాల కంటే మనమే ముందున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో జపాన్‌కు చెందిన యకుహమో సంస్థ ఏర్పాటు చేసిన ఏటీసీ టైర్ల కంపెనీ రెండు దశ పనులకు సీఎం జగన్మోహన్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. తొలి దశ ఉత్పత్తుల్ని ప్రారంభించిన అనంతరం కొద్ది సేపు కంపెనీలో కలియదిరిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడేళ్ళల్లో ఏపీలో 98భారీ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, రూ.39,350 కోట్లతో ప్రారంభమైన సంస్థల్లో సుమారు 60,541 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. రూ.8,285 కోట్లతో ఎంఎస్‌ఎంఈ సంస్థలు ప్రారంభమైతే 1,98,521 మందికి ఉద్యోగాలు వేయించామన్నారు. రానున్న రెండేళ్ళలోకూడా రూ.1.54 కోట్లతో 56 భారీ పరిశ్రమలు రానున్నాయని, 1,65,150 మందికి ఉపాధి లభించనుందని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిశ్రమల్లో 75శాతం మంది స్థానికులకే ఉదో యగాలు కల్పించాలని చట్టం చేశామని, తద్వారా ఏపీలో ఉద్యోగాల కొలువులు పెరుగుతున్నాయని సీఎం జగన్‌చెప్పారు. మెరుగైన ఉద్యోగాలుంటే పేదరికం అనేదే ఉండదని, ఆ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. తాము మిగతా11లో







# 'వాసుపల్లి' నివాసానికి సీఎం జగన్

## ఆయన తనయుడు సూర్య దంపతులను ఆశీర్వదించిన సీఎం



విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం మధ్యాహ్నం విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ నివాసంలో దాదాపు అర గంట సేపు గడిపారు. ఇటీవల వాసుపల్లి కుమారుడు సూర్యకు రాశీతో వివాహమైన సందర్భంగా.. వారిని ఆశీర్వదించేందుకు జగన్ స్వయంగా మర్రిపాలెంలోని ఎమ్మెల్యే వాసుపల్లి ఇంటికి వెళ్లారు. వధూవరులను ఆశీర్వదించడంతో పాటు వారి యోగక్షేమాలను కనుక్కొని వారితో కాస్సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి ముందుగా మంగళవారం ఉదయం విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి నేరుగా అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో జపాన్‌కు చెందిన యకహమో సంస్థ ఏర్పాటు చేసిన ఏటీసీ టైర్ల కంపెనీ రెండో దశ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అయన నేరుగా మర్రిపాలెంలోని ఎమ్మెల్యే వాసుపల్లి నివాసానికి చేరుకొని, అక్కడ వధూవరులను ఆశీర్వదించిన అనంతరం నేరుగా విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ నుంచి గన్నవరం బయల్దేరివెళ్లారు.

# లాసన్స్ బే పార్కు కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టండి

## మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

లాసన్స్ బే పార్కులో ఉండాల్సిన సిబ్బంది కొంటే తకు వ్వ సిబ్బందితో పనిచేయిస్తూ బిల్లు మాత్రం మొత్తం డ్రా చేస్తున్న కాంట్రాక్టర్‌ను తక్షణమే బ్లాక్ లిస్టులో పెట్టాలని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి ఆదేశించారు. మంగళవారం జోన్-3 పరిధిలోని లాసన్స్ బే పార్కును ఆమె సందర్శించి, సిబ్బంది పనితీరుపై ఆరా తీసారు. జీవీఎంసీ పరిధిలో ఇక్కడెంతమంది పనిచేస్తున్నారు? కాం ట్రాక్ట్ పద్ధతిలో ఇంకెమంది ఉన్నారన్న విషయాలపై హాజరు పట్టీ ఆధారంగా ఆరా తీశారు. పార్కు నిర్వహణలో జీవీఎంసీ నుంచి ఇద్దరు పనిచేస్తుండగా, కాంట్రాక్టర్ నియమించిన వారిలో నలుగురు ఉండాల్సిన చోట ఐదేళ్లగా ఇద్దరే పనిచేస్తుండడంపై మేయర్ ఆగ్రహం మిగతా11లో

## అధ్యాయన యాత్రా? విహారయాత్రా?
# 'గ్రేటర్'లో పైసా వసూల్!

### అధ్యాయన పేరిట యాత్రకు 43 మంది కార్పొరేటర్ల భర్తలు కూడా సయ్యట!
### యాత్రను బహిష్కరించిన సీపీఎం, జనసేన కార్పొరేటర్లు



(ప్రభాతవార్త-విశాఖపట్నం)


అధ్యాయన యాత్రా? విహారయాత్రా? 'యా త్ర' ఎదైనా సరే 'గ్రేటర్' సభ్యులు మాత్రం అక్రమ వసూళ్ళకు తెరలేపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేశంలో వివిధ మునిసిపల్ కార్పొరేషన్లలో చేపట్టిన అభివృద్ధి, అక్కడ అవలంభిస్తున్న విధానాలు తదితర వాటిపై అధ్యాయన చేసేందుకు అధికారికంగా 'అధ్యాయన యాత్ర' పేరిట ముంగళవారం విశాఖ నుంచి 'గ్రేటర్' సభ్యులు బయల్దేరారు. అయితే... వారం రోజులు పాటు ఢిల్లీ, చండీఘర్, సిమ్లా, మనాలి, ఆగ్రా మునిసిపల్ కార్పొరేషన్లలో పర్యటించి... అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించేందుకు ఇక్కడ నుంచి బయల్దేరి వెళ్లారు. ఒక్కొక్కరికి రూ.95 వేలు చొప్పున మొత్తం రూ.1.33 కోట్లు జీవీఎంసీ మిగతా11లో

# సంక్షేమ పథకాలను ఉచితాలతో పోల్చరాదు

## సోషల్ ఇన్వెస్ట్‌మెంట్ మాత్రమే... వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నేత వి.విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు అన్నవి ఉచితాలు కావు అని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వి.విజయసాయిరెడ్డి అన్నారు. వాటిని ఉచితాలతో పోల్చి చూడడం పూర్తిగా తప్పు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉచితాల మీద ఇప్పుడు విమర్శలు వస్తున్నాయని, కానీ సంక్షేమ పథకాలను ఆ కేటగిరీలో చేర్చడం కూడని పని విస్పష్టంగా పేర్కొన్నారు. ప్రజల సొమ్మును ఉచితాలుగా పంచిపెట్టడం ద్వారా భారీ ఆర్థిక నష్టం చేకూరుతుందన్న ప్రధాని నరేంద్రమోడీ ఈ మధ్య పదే పదే చేస్తున్న ప్రకటనల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ తన విధానాన్ని స్పష్టంగా తెలియజేసింది. ఆ పార్టీ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి సంక్షేమ పథకాలను ఉచితాలుగా ఎలా చూస్తారని ప్రశ్నించారు. ఉచితాలు అంటే ఓ టీవీని, లేక ఫ్రిజ్‌ను ఓ ఇంటికి తాయిలంగా ఇవ్వడంగా ఆయన పేర్కొన్నారు. దానివల్ల ఆ ఇంటికి కొన్నాళ్ళ పాటు ప్రయోజనం సమకూరినా దీర్ఘకాలంగా ఏమీ లబ్ది ఉండదని ఆయన పేర్కొన్నానరు. అదే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాల వల్ల పేదల జీవితాల్లో గణనీయమైన మార్పు వస్తోందని ఆయన చెప్పారు. దానివల్ల వారు అన్ని రకాలుగా ప్రగతిబాటన నడచి ఓ నిర్ణీత కాలానికి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తారని వివరించారు. అందువల్ల సంక్షేమం అన్నది దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగించేదే తప్ప నష్టం చేకూర్చేది కానే కాదని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేస్తురన్న రైతు భరోసా రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తోందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల ఎనరోల్‌మెంట్ పెరుగుతుందని, వారు రేపటి పౌరులుగా ఉత్తమ విద్యార్థులుగా మారుతారన్నారు. అదే విధంగా ఆరోగ్యం మీద చేసే ఖర్చు కూడా ఎప్పుడూ వృధా కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక ఆంధ్రప్రదేశ్ అప్పుల రాష్ట్రంగా మారుతోందన్న విమర్శలకు విజయసాయిరెడ్డి బదులిస్తూ... 2014లో రాష్ట్రం విడిపోయిన నాటికే 1.24 లక్షల కోట్ల అప్పుగా మారిందని వివరించారు. ఉచితాల మీద న్యాయస్థానాల జోక్యం కంటే ప్రజల అవగాహనే ఎక్కువ ముఖ్యమని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రజలే ఏ ప్రభుత్వాన్ని అయినా కొనసాగించడానికి, దించడానికి నిర్ణయించే అసలైన న్యాయ నిర్ణేతలు మిగతా11లో





విశాఖ డెయిరీ వైస్ ఛైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్‌ను డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో నక్కపల్లికి చెందిన డెయిరీ రైతులు, మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీతో పాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం. ( నక్కపల్లి - ప్రభాతవార్త )

# ఆగస్టు 15న ఫ్యామిలీ డాక్టర్ పథకం ఏమైనట్టో?

## సీఎం జగన్‌పై మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఫైర్



నర్సీపట్నం, ఆగస్టు16, ప్రభాతవార్త

ఆగస్టు 15 నుంచి అట్టహాసంగా ప్రారంభిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఫ్యామిలీ డాక్టర్ పథకం ఏమైనట్టో? నంటూ మాజీమంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎద్దేవా చేశారు. మంగళవారం స్థానిక విలేకరులకు ఇచ్చిన ఒక వీడియో సందేశంలో సిఎం జగన్‌తీరుపై ఆయన ఇలా మండిపడ్డారు. పథకం అమలుకు నిధులు లేకుండా ఎందుకు ప్రకటించినట్టని ఆయన ప్రశ్నించారు. ఈ పథకానికి 3500 మంది వైద్యులు కావాలని, వీరి నెలజీతాలకే రూ.కోట్లు ఖర్చువుతుందని ఆయనన్నారు. ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టేతప్పుడూ, ప్రకటించేటప్పుడూ మేధావులతో చర్చించాలని అయ్యన్న అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సైతం సీఎం అబద్దాలు చెప్పడం విచాకరమన్నారు. 6 లక్షలకు మించి ఉద్యోగాలు ఇచ్చినట్టు చెబుతున్నారు, వాలంటీర్లేనా? ఇంకా ఏమైనా ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఇంతవరకు ఏంచేశావు, భవిష్యత్‌లో ఏంచేయబోతున్నావో చెప్పాల్సిన సిఎం జగన్ ఆ వేదికపై అన్నీ అబద్దాలే చెప్పారని అయ్యన్న విమర్శించారు.

# సైకో కిల్లర్ అరెస్ట్

**తనతో మూడు వేయించుకొని నడిచిన అర్థాంగి వేరోకరితో అక్రమ సంభందం పెట్టుకొందనే అనుమానంతో తాళి కట్టిన భార్యకు విడాకులిచ్చాడు.. తనకు చేసిన ద్రోహాన్ని గర్తు చేసుకొంటూ తీవ్ర మానసికి ఒత్తిడికి లోనయ్యాడు పిల్లలు కూడా తనను దగ్గరకు రానివ్వకవడంతో ఒంటరిగా మిగిలిపోయాడు తన భార్యపై కక్ష తీరకపోవడంతో మొత్తం స్త్రీ జాతి మీదే పగ పెంచుకొని సైకోగా మారాడు. సెక్యూరిటీ తక్కువగా అపార్ట్మెంట్‌లలో మహిళలను టార్గెట్ చేసి వరస హత్యలకు పాల్పడ్డాడు విశాఖ పోలీసులను తలలు పట్టుకొనేలా చేసిన సైకో కిల్లర్‌ను ఎట్టకేలకు పెందుర్తి పోలీసుల అరెస్ట్ చేశారు**

విశాఖ క్రైం- ప్రభాతవార్త

విశాఖ నగరంలో వరుస హత్యలను చేస్తూ పోలీసులకు ఛాలెంజ్‌గా మారిన సైకో కిల్లర్ ను ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించన వివరాలను మంగళవారం సాయంత్రి సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ తెలియజేశారు. ఈ నెల 6న పెందుఇర్తి, చినముషిడివాడ, సప్తగిరినగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేసిన సుతారి అప్పారావు (72), అతని భార్య సుతారి లక్ష్మి (62)లు దారుణంగా హత్యకు గురయ్యారు. ఈ నెల 9న పెందుర్తి, బృందావన్ గార్డెన్స్‌లో నిర్మాణంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో పనిచేసే తోట నల్లమ్మ హత్యాయత్నానికి గురైంది. ఈ నెల 14న పెందుఇర్త సుజాత నగర్, నాగమల్లి లే అవుట్‌లో నిర్మాణంలో ఉన్న లాలం రెసిడెన్సీలో పనిచేస్తున్న వాచ్‌మెన్ భార్య అప్పికొండ లక్ష్మి దారుణంగా హత్యకు గురైంది. పెందుర్తిలో జరిగిన వరుస హత్యలు, హత్యాయత్నంను ఛేదించడానికి పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులు వరుస హత్యలు చేసిన సైకో కిల్లర్‌ను కనిపెట్టారు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం సగరం గ్రామానికి చెందిన చందక రాంబాబు అలియాస్ సందక రాంబాబును నేరస్తుడిగా గుర్తించారు. భార్యపై ఉన్న కక్షతో మహిళా ద్వేషిగా మారి సెక్యూరిటీ తక్కువ ఉన్న అపార్ట్‌మెంట్‌లో పనిచేసే మహిళల్ని హత్య చేస్తూ విశాఖ నగరాన్ని వణికించాడు. పోలీసులు స్మార్ట్‌గా దర్యాప్తు గావించి ఎట్టకేలకు సైకో నేరస్తుడి అరెస్ట్ చేసి అతని నుంచి హత్యలకు ఉపయోగి ంచిన ఇనుపరాడ్డును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలిం చారు. ఈ సమావేశంలో క్రైం డీజీపీ నాగన్న, శ్రావణ కుమార్, ఎడిసిపిలు ఆనందరెడ్డి, గం గాధరం, ఎసిపిలు, సిఐలు పాల్గొన్నారు. మిగతా11లో



# ఎన్ఎస్‌టిఎల్‌లో క్రికెట్ పోటీలు

గోపాలపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త



స్థానిక ఎన్ఎడి కొత్తరోడ్డు దరి నావికా సమర శాస్త్ర మరియు సాంకేతిక ప్రయో గశాల (ఎన్ఎస్‌టిఎల్)లో మంగళవారం ఆహ్వాన క్రికెట్ పోటీలను నిర్వహిం చారు. 75వ స్వాతంత్య్ర దినోత్సవ వా రోత్స వాల లో భాగంగా చేపట్టిన పో టీలను సంస్థ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీని వాసరావు ప్రారం భించారు. భారత్ డైన మిక్స్ లిమిటెడ్ (బిడిఎల్), గ్రేటర్ విశాఖ పట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) జట్లతో ఎన్ఎస్‌టిఎల్ జట్టు తలపడింది. సీనియర్ శాస్త్రవేత్తలు పివిఎస్ గణేష్‌కుమార్, బివిఎస్ఎస్ కృష్ణకుమార్, డాక్టర్ ఎ.శ్రీనివాస్‌కుమార్, డాక్టర్ మను కోరుల్లాలు క్రీడాకారులతో కలిసి పోటీలలో పాల్గొన్నారు. పోటీలను ఎస్.మధుకిరణ్, సిహెచ్ జయ రావులు నిర్వహించగా ఎన్ఎస్‌టిఎల్ సివిల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్‌వి ఎస్ఎన్.మూర్తి, వర్క్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజానగరంలో వైద్యశిబిరం



పాయకరావుపేట రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరామపురం ప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్రం పరిధిలోగల రాజానగరం గ్రామంలో వాతావరణ పరిస్థితుల కారణంగా జ్వరాల బారిన పడకుండా ముందు జాగ్రత్తచర్యగా మెడికల్‌క్యాంప్ నిర్వహించినట్లు వైద్యాధికారిణి పి.కావ్య తెలిపారు. శిబిరంలో 127 మంది పరీక్షలు చేయించుకోగా అవసరమైన వారికి మందులు అ ందజేశారు. కొందరు జలుబు దగ్గుతో కీళ్ళనొప్పులతో ఉండగా ఐదుగురు జ్వరాలతో ఉన్నవారికి రక్తనమూనాలు సేకరించారు. ఈ క్యాంపులో హెల్త్ సూపర్‌వైజర్ డిసూర్యనారాయణ, హెల్తువిజిటర్ ఎస్‌రాజ్యలక్ష్మి, కాంట్రాక్టుహెల్త్ అసిస్టెంట్ మలేరియా ఇంచార్జి నోడల ఆఫీసర్ పివిఎస్ ప్రసాద్ ఎంలోహెచ్‌పిలు ఆర్.ఢిల్లీశ్వరి, ఎన్‌దుర్గారాణి, సచివాలయం హెల్తుసెక్రటరీ గంపలజ్యోతి, గ్రామసర్పంచ్ వంకారమణ, పంచాయితీ సెక్రటరీ వైవి సత్యనారాయణ, ఆశా కార్యకర్తలు, గ్రామపెద్దలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.


# జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చిక్కాల

పాయకరావుపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మ న్ చిక్కాల రామారావు మంగళ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనకా పల్లి జిల్లా అచ్యుతాపురం ఏపీ ఎస్ఈజెడ్‌లోఏటీసీ టైర్సు ఏపీప్రైవేట్ లిమిటెడ్ ఫస్టుఫేజ్‌ను ప్రారంభించే దుకు ముఖ్యమంత్రి జగ న్మోహన్‌రెడ్డివిచ్చేసారు. ఈ నేపధ్యంలో సీఎం జగన్మో హన్‌రె డ్డిని చిక్కాల రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. చిక్కా లకు చిరుమందహాసంతో జగన్ కరచాలనం చేశారు.

# అంతర్జాతీయ యోగా క్రీడాకారిణి వెన్నెలశ్రీకి సత్కారం



చోడవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త

జూన్ 25, 26 తేదీల్లో ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ యోగా పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించింది. పందిరి వెన్నెలశ్రీని యోగ గురువు పుల్లేటి సతీష్‌ని రవి కాన్వెంట్ స్కూలు డైరెక్టర్ బంటు మురళీ ఏవో బంటు శేఖర్ ఘనంగా సత్కరించారు. రవి కాన్వెంట్ స్కూల్ డైరెక్టర్ బంటు మురళీ మాట్లాడుతూ ఈ విద్యార్థిని అంతర్జాతీయ యోగ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధం చినందుకు రవి కాన్వెంట్‌లో ఉచిత ఎడ్యుకేషన్ అందిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి సత్యం, తిరునాదం మాస్టర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆర్మీ అభ్యర్థులు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ హోమం

చోడవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా చోడవరం మండలం స్థానిక గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చోడవరం స్వయంభూ విఘ్నేశ్వర ఆలయంలో లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. విశాఖలో జ రిగే ఆర్మీ సెలక్షన్‌లో ఆర్మీ అగ్నిపథ్ ఉద్యోగార్తులు అందరూ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఈ హోమం నిర్వహించడం జరిగిందని ప్రతి ఏటా ఆర్మీ సెలక్షన్ ముందు గ్రామీణ యువత విజయం సాధించాలని ఇలా నిర్వహిస్తున్నామని గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ తెలియజేశారు.

# ఉత్సాహంగా భగవద్గీత పోటీలు



చోడవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15 రాత్రి చోడవరం బుక్కావారి వీధిలో భగవద్గీత శ్లోకాలు నేర్చుకునే విద్యార్థులకు రాంపల్లి రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్ చేతుల మీదుగా చేశారు. కార్యక్రమంలో ఆ ప్రాంత పెద్దలు విద్యార్థులను అభినందించారు. మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచిస్తూ విద్యార్థులను ఆశీర్వదించారు.

# రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ చేయించుకోవాలి

చోడవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త



మండలంలో అంకుపాలెం మరియు దుడ్డుపాలెం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారిణి ఇ.పావని పర్యటించారు. పంట నమోదు ప్రక్రియ ఎంత వరకు జరుగుతందో పరిశీలించారు. అంతే గాకుండా ఆమె మాట్లాడుతూ ఈ క్రాప్ తప్పనిసరిగా ప్రతి రైతు నమోదు చేయించుకోవాలన్నారు. దీనివలన పంట నష్టాలు ధాన్యం కొనుగోలు పంటల బీమా మరియు రైతు భరోసా వంటి పథకాలు సక్రమంగా అమలయ్యే ఆస్కారం వుంటుందన్నారు. రైతులకు సంబంధించిన అన్ని రాయితీ పథకాలకు కూడా ఈ క్రాప్ బుకింగ్‌ని మాత్రమే ప్రాతిపదికగా గుర్తించడం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ పథకం కింద అర్హత సాధించాలంటే ప్రతి రైతు సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. ఈ పనిని సీమప సీఎస్‌సీ కేంద్రాలో చేయించుకోవాలని లేనిచో అర్హులైన మరియు ఇప్పటికే నగదు జమ అవుతున్న రైతులకు కూడా నగదు బదిలీ ఆగిపోయే అవకాశం వుందని కనుక ఈనెల 31వ తేదీ లోపల రైతులంతా తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి బీ.కిరణ్, గ్రామ వ్యవసాయ సహాయకులు డీ.లోవలక్ష్మీ, ఎంపీఈవో తేజశ్రీ పాల్గొన్నారు.

# 17న స్కిల్ కనెక్ట్ డ్రైవ్

నర్సీపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా స్థానిక గాజువాక ఎంవీఆర్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో ముతూట్ ఫైనాన్స్ వరుణ్ బజాజ్ కంపెనీలలో ఈనెల 17న స్కిల్ కనెక్ట్ డ్రైవ్ నిర్వహించనున్నామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయికృష్ణ చైతన్య తెలిపారు. ఈ డ్రైవ్‌లో ఎస్ఎస్‌సీ నుంచి ఏదైనా డిగ్రీ, ఎంబీఏ చదివిన యువతీ యువకులు హాజరు కావాలని కోరారు. ఎంపికైన యువతకు గాజువాక, విశాఖ జిల్లా, అనకాపల్లి జిల్లా, అలాగే విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో జాబ్ చేసుకునే వకాశాలు వుంటాయన్నారు. మరిన్ని వివరాలకు 9014772885 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

# రేపు మండలంలో ఎమ్మెల్యే, ఎంపి పర్యటన

## గ్రామసచివాలయ, రైతుభరోసా కేంద్ర భవనాల ప్రారంభం

కొయ్యూరు, ఆగస్టు16, ప్రభాతవార్త



ఈనెల18న గురువారం మండలంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి, అరకు పార్లమెం టుసభ్యురాలు గొడ్డేటిమాధవి పర్యటించనున్నట్టు మండల వైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు, ఎంపిపి బడుగురమేష్ ఒకప్రక టనలో తెలిపారు. మండలంలోని డౌనూరు, నడింపాలెంలలోని గ్రామసచి వాలయ భవనాలను, అలాగే బంగారంపేటలోని రైతుభరోసాకేంద్ర భవనాన్ని ప్రారంభించనున్నట్టు వారు వివరించారు. వివిధ ప్రభుత్వశాఖల అధికారుల సమక్షంలో అట్టహాసంగా జరగనున్న ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని వైస్‌ఎంపిపిలు, జెడ్పీటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, పార్టీసీనియర్‌నేతలు, కార్యకర్తలు, వివిధ కోర్పోరేషన్ల డైరెక్టర్లు విధిగాపాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కాగా అదేరోజు మండలకేంద్రంలో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమ నిర్వహణకు కూడా సన్నాహాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది.

# చీడిపాలెంలో రోడ్డుకిరువైపులా జంగిల్‌క్లియరెన్సు



కొయ్యూరు, ఆగస్టు16, ప్రభాతవార్త

మండలంలోని చీడిపాలెంపంచాయితీపరిధి గ్రామాల్లో రోడ్డుకిరువైపుల సర్పంచ్ నత్తూరు సోమన్నదొర నేతృత్వంలో మంగళవారం జంగిల్‌క్లియరెన్సు కార్యక్రమం చేపట్టారు. పంచాయితీపరిధిలోని చీడిపాలెం, పోతదరం, ములకల పాడు, కాకరపాడు గ్రామాల్లో రోడ్డుకిరువైపులా తుప్పలు ఏపుగా పెరిగిపోవడంతో తరచూ రోడ్డుప్రమాదాలు జరగడంతోపాటు అపరిశుభ్రత ఏర్పడటంతో అనేక అనర్థాలు చోటుచేసుకుంటుండటంతో సర్పంచ్ సోమన్నదొర చొరవతీసుకుని ఈ జంగిల్‌క్లియరెన్సు కార్యక్రమం చేపట్టారు.

# ప్రారంభోత్సవాలే తప్పా..అంతకన్నా చేసేదేముందిలే..?

## అధికార ప్రజాప్రతినిధుల తీరుపై ఆదివాసీ జెఎసి ఎద్దేవా

కొయ్యూరు, ఆగస్టు16, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ద్వారా నిర్మితమైన కొన్నిప్రభుత్వభవనాలను, మంజూరుకాబడిన పెన్షన్లను ప్రారంభించడం తప్పా స్థానిక వైసిపిప్రజాప్రతినిధులు అంతకన్నా చేసేదేముందని? అదివాసీ జెఎసి రాష్ట్రవైస్‌చైర్మన్ మొట్టడం రాజుబాబు ఒకప్రకటనలో ఎద్దేవా చేశారు. ఈనెల 18న కొయ్యూరు మండలంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకుఎంపి గొడ్డేటిమాధవి పర్యటించను న్నారంటూ, ఆరోజు కొన్ని గ్రామసచివాలయభవనాలను, ఒక రైతుభరోసాకేంద్రభవనాన్ని ప్రారంభించ నున్నారంటూ మం డలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు, ఎంపిపి బడుగురమేష్ ప్రకటించడంపై ఆయనిలా స్పందించారు. షెడ్యూల్డు ఏరియాలో గిరిజనహక్కులు, చట్టాలు సక్రమంగా అమలుకావడంలేదనీ. అలాగే ఏజన్సీలోని ఎన్నో మారుమూల గ్రామాల్లో ఇప్పటికీ తాగునీరు,విద్యుత్, వైద్యసౌకర్యాలులేక గిరిజనులు ఎంతో అనాగరికతను అనుభవిస్తున్నారనీ ఆయన విచారం వ్యక్తంచేసారు. ప్రభుత్వభవనాలను, పథకాలను ప్రారంభిస్తున్న ఎంపి,ఎమ్మెల్యేలు ఎప్పుడైనా స్థానిక గిరిజన సమస్యలపై స్పందించారా? వాటి పరిష్కారానికి కృషిచేసారా? అని ఆయన ప్రశ్నించారు. ఏజన్సీలోని అధికారవైసిపి ప్రజాప్రతినిధులు పదవుల్లోనికి వచ్చిననాటి నుండి ఇప్పటివరకు చేసిన పనులు ఒక్క ప్రారంభోత్సవాలు చేయడం, మంత్రులకు పుష్పగుచ్ఛాలు ఇవ్వడం తప్పా మరొకటిలేదని విమర్శించారు.

# ప్రతీ గడపలో అపూర్వ ఆదరణ

## నాతయ్యపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం







గాజువాక, ఆగష్టు16, ప్రభాతవార్త.

గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి హాజరయ్యారు. గడపగడపకు వెళ్లి ఈ మూడేళ్ల పాలనలో ప్రజలకు ఎంత లబ్ది చేకూర్చారో వివరిస్తూ స్దానిక సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని మళ్లీ సీఎంగా జగన్మోహన్‌రెడ్డినే చూడాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు. వార్డు వైసీపీ అధ్యక్షులు, ఏపీ ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ వస్తే టీడీపీ నాయకులను హౌస్‌అరెస్టులు చేస్తారా : అనంతలక్ష్మి



గాజువాక, ఆగష్టు16, ప్రభాతవార్త

స్వాతంత్ర భారతదేశంలో కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి వస్తే టీడీపీ నాయకులను హౌస్ అరెస్టులు చేస్తారా అని విశాఖ పార్లమెంటరీ టీడీపీ మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ది అనంతలక్ష్మి ప్రశ్నించారు. మంగళవారం పలు కార్యక్రమాల్లో పాల్గొడానికి విశాఖ వచ్చిన సీఎంను టీడీపీ నాయకులు అడ్డుకుంటారేమోనని ముందస్తు అరెస్టులు చేసారని తమ ప్రభుత్వం పై నమ్మకం ఉంటే ఇటువంటి అరెస్టులుతో పనేలేదని ఆమె విమర్శించారు. ఆమె సాయింత్రం వరకూ ఓ మహిళ కానిస్టెబుల్ పర్యవేక్షణలో ఉండిపోయారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యతిరేకిస్తుంది

గాజువాక, ఆగష్టు16, ప్రభాతవార్త.



విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను రాష్ట్ర ప్రభుత్వం కూడా మొదటి నుండి వ్యతిరేకిస్తుందని ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్రైవేటీకరణ విషయం పై మంగళవారం నగరానికి వచ్చిన సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి చర్చించినట్లు తెలిపారు. ఉక్కు కార్మికులకు న్యాయం జరిగే వరకూ సీఎం అండగా ఉంటారని ఇప్పటికే పార్లమెంటులో కూడా ఈ విషయమై చర్యలు జరిగినట్లు ఆయన చెప్పారు

# కేంద్రమంత్రి మురీదరన్‌కు, ఎంపీ జీవీఎల్‌కు ఘనస్వాగతం




గాజువాక, ఆగష్టు16, ప్రభాతవార్త.

ఢిల్లీ నుండి విశాఖ వచ్చిన విదేశాంగ వ్యవహారాల కేంద్ర మంత్రి మురళీదరన్‌కి, దక్షిణాది రాష్ట్రాల విప్ రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహరావుకి మంగళవారం విమానాశ్రయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు, రాష్ట్ర నాయకులు విజయానందరెడ్డి, శశిదరన్‌పిల్లై, కట్టా పద్మ, పుష్పలత, నాగేశ్వరరావు, గీతాసింగ్, పేర్ల అప్పారావులు ఘనస్వాగతం పలికారు. శాలువా పూలమాలలతో సత్కరించారు.

# జిల్లాస్థాయి కబడ్డీ పోటీల గోడపత్రిక ఆవిష్కరణ

గాజువాక, ఆగష్టు16, ప్రభాతవార్త.



గాజువాక గంగవరంలో ఈనెల 27 నుండి 29వరకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ , త్రోబాల్, వాలీబాల్ పోటీలు కల్చర్ ఫౌండేషన్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఈ కార్యక్రమం గోడపత్రికను దక్షిణాది రాష్ట్రాల విప్, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహరావు చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్ల అప్పారావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని గెలుపొందిన వారికి అతిథులు చేతుల మీదుగా నగదు బహుమతి ట్రోఫీలను ప్రధానం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు, దిలీప్‌వర్మ, పుష్పలత, కట్టా పద్మ, గీతాసింగ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సెల్ఫ్ అటెండన్స్ యాప్‌ను తీవ్రంగా వ్యతికేకిస్తున్నాం

## హెచ్‌ఎంలకు సెల్‌ఫోన్ ఇచ్చి నెట్‌వర్క్ ఏర్పాటు తర్వాత అమలు చేయాలి

పాడేరు,ఆగస్టు 16,ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపాధ్యాయులకు సెల్ఫ్ అటెండన్స్ యాప్ మంగళవారం నుంచి అమలు లోకి తీసుకురావడాన్ని గిరిజన ఉద్యోగులు సంఘం,వివిద ఉపాధ్యా యుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అఖిలభారత ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి పేర్కొన్నారు.మంగళవారం ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా అత్యవసర సమావేశం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముఖిశేషాద్రి మాట్లాడుతూ అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా విద్యాశాఖఅధికారి డాక్టర్ రమేష్‌ఉపాధ్యాయుల సెల్ఫ్ అటెండన్స్ యాప్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వినతి పత్రం అందజేసినట్టు ఆయన తెలిపారు.ఈ యాప్ నిర్ణయాన్ని ఉపాధ్యాయ సంఘాలు,ఆదివాసీ ఉద్యోగుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ముఖిశేషాద్రి తెలిపారు.ప్రతీ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులకు మొబైల్ ఇచ్చి నెట్ వర్క్ ఏర్పాటు తర్వాతనే ఉపాధ్యాయుల సెల్ఫ్ అటెండన్స్‌ను అమలు చేయాలని అప్పటి వరకూ ఈ నిర్ణయాన్ని నిలుపుదలచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖిశేషాద్రి డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బి.సింహాచలం,ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.జగన్‌మోహన్‌రావు,పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కుడుముల కాంతారావు,కె.దేముళ్లనాయుడు,బిటిఎ జిల్లా అధ్యక్షులు వివి రమణ,పి.కిరణ్,ఎపిఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.శేషగిరి,గిడ్డి వరలక్ష్మి,టిడబ్ల్యుటియు జిల్లా అధ్యక్షులు కుర్తాడ రామారవు,ప్రధానకార్యదర్శి కె.నీలకంఠం,డిటిఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మినుములు ప్రసాదరావు,ఎయుపిఎంఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.అప్పలరాజు,ఎపిసిపిఎస్ఈఎ జిల్లా అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో జి.మాడుగుల కెజిబివి పాఠశాల గిరిజన విద్యార్థిని దీపిక మృతి

## ఆటోలో మృతదేహాన్ని తరలించిన తల్లిదండ్రులు

## ఆటోలో విద్యార్థిని మృతదేహాన్ని తరలించడంపై పలువురు ఖండన

పాడేరు,ఆగస్టు 16,ప్రభాతవార్త





జి.మాడుగుల మండల కేంద్రంలో ఉన్న కెజిబివి పాఠశాలలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న దుక్కెరి దీపిక అనారోగ్యం కారణంగా గతమూడు రోజుల కిందట పాడేరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి వైద్యం నిమిత్తం జాయిన్ అయింది.అయితే విద్యార్థిని దుక్కెరి దీపిక ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మంగళవారం తెల్లవారు జాములన నాలుగు గంటల సమయంలో విద్యార్థిని మృతి చెందింది. దీంతో విద్యార్థిని దీపిక తల్లిదండ్రులు, కుటుంబీకులు దీపిక మృతదేహం వద్ద కన్నీరు మున్నీరుగా విలపించారు.మృతిచెందిన విద్యార్థిని దీపిక స్వగ్రామమైన బొయితిలిలో అంత్యక్రియలు నిర్వహించడానికి మృతదేహాన్ని తరలించడానికి పాడేరు జిల్లా ఆస్పత్రిలో అంబులెన్స్ అందుబాటులో లేదు. జిల్లా ఆస్పత్రికి చెందిన సూపరింటెండెంట్ విద్యార్థిని దీపిక మృతదేహాన్ని తరలించడానికి ఒక ప్రైవేటు ఆటోను ఏర్పాటు చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో విద్యార్థిని మృతదేహాన్ని ఆటోలో బొయితిలి గ్రామానికి తరలించారు. కెజిబివి విద్యార్థి దీపిక మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించడానికి అంబులెన్స్ అందుబాటులో లేకపోవడమే కాకుండా విద్యార్థిని మృతదేహాన్ని ఒక ఆటోలో తరలించడం పట్ల పలువురు తీవ్రంగా ఖండించారు.గిరిజనవిద్యార్థుల విద్య కోసం వైద్యం కోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం కేటాయిస్తున్నా విద్యార్థిని మృతదేహాన్ని తరలించడానికి అంబులెన్స్ ఆస్పత్రి వర్గాలు ఏర్పాటు చేయకపోవడంతో పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు.

# పరవాడ మండల ఉత్తమ అధికార్లుగా ఎండిఓ, ఇఓఆర్‌డిలు

పరవాడ,అగష్టు16, ప్రభాతవార్త



సంక్షేమ, అభివృద్ధి పధకాలను మెరుగుగా అమలు చేస్తున్న మండల అధికారులకు జిల్లాలో ఉత్తమ అధికారులుగా అవార్డులు లభించాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పీడిక రాజన్న దొర నుండి ఎండిఓ హేమసుం దరరావు, ఇఓఆర్‌డి పద్మజలు ఉత్తమ అధికారులుగా అవార్డును అందుకున్నారు.ఈసందర్భంగా ఉత్తమ అధికారులుగా ఎంపికైన ఎండిఓ, ఇఓఆర్‌డిలను ఎంపిపి వెంకటపద్మలక్ష్మిశ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు అభినందించారు.

# ముఖ్యమంత్రిని కలిసిన శీరం

విశాఖపట్నం,ఆగస్టు16,ప్రభాతవార్త:



అచ్చుతాపురం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డిని ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఆధ్వర్యంలో నక్కపల్లి మండల వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి కలిశారు.పార్టీకోసం కష్టపడి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యమంత్రిని కలవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, ముఖ్యమంత్రితో మాట్లాడే, ధన్యత దక్కినందుకు ఎంతో సంతోషంగా ఉందని నర్సింహమూర్తి తెలిపారు.

# ముఖ్యమంత్రి దృష్టికి పలు సమస్యలు

నక్కపల్లి,ఆగస్టు16,ప్రభాతవార్త:



అచ్చుతాపురం పర్యటనకు వచి ్చన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఆ సందర ్భంలో ఎమ్మెల్యే బాబూరావు పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన నియోజకవర్గ అభివృద్ధి నేను చూసుకుంటానని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలసిన సందర్భంలో నియోజకవర్గ సమస్యలు విని హామీ ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సే డి.వి.సూర్యనారాయణరాజు ఉన్నారు.

# జీవీఎల్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన గౌతమ్‌నాయర్



అల్లిపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త

ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతోంది అని ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహం అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ నాయర్ మంగళవారం జీవీఎల్ సమక్షంలో బాజాపాలో చేరారు. అల్లిపురం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో జీవిఎల్ పార్టీ కండువా కప్పి గౌతమ్ నాయర్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా గౌతమ్ నాయర్ మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి మోడీ అభివృద్ధికి ప్రజల్లో కి తీసుకువెళ్ళేందుకు తన వంతు కృషి చేస్తాను అన్నారు. ఈకార్యక్రమంలో విశాఖ ఓబిసి అధ్యక్షుడు పి శ్రీనివాస్‌నాయుడు,ఉపాధ్యక్షురాలు సత్యవేణి, కల్చరల్ వింగ్ అధ్యక్షుడు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికిన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



అల్లిపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త

విశాఖపట్నం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంతో విశాఖ జిల్లాకు సంబంధించిన పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం విశాఖ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, త్వరలో చేపట్టబోయే పలు కార్యక్రమాలపై ఈ నేపథ్యంలో ప్రస్తావించారు.



ఉమ్మడి విశాఖ జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంగళవారం నగరానికి వచ్చిన సీఎం జగన్మోహన్‌రెడ్డిని విశాఖ ఎయిర్‌పోర్టులో ఉత్తరాంధ్ర జిల్లా వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం జగన్‌తో సుధాకర్ చర్చించారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)

## రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన జాన్‌వెస్లీ



అల్లిపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మంగళ వారం విశాఖపట్నం విచ్చేసిన నేపథ్యంలో సీఎంను ఏపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ మర్యాద పూర్వకంగా కలిసారు.



ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికిన మంత్రి విడదల రజని (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# గీతం వర్సిటీలో ఇన్సా వర్క్‌షాప్

## శాస్త్రవేత్తల ప్రసంగాలతో విద్యార్థులకు అవగాహన





రుషికొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త

బయోటెక్నాలజీ రంగంలో వేక్సిన్‌ల తయారీ ఆరోగ్య సంబంధ ఉత్పత్తుల పరిశోధనలపై విద్యార్థులకు అవగాహన కలిగించడానికి గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ బయోటెక్నాలజీ విభాగం ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమి (ఇన్సా) సంయుక్తంగా రెండు రోజులపాటు రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ జినామిక్స్ అండ్ ట్రాన్స్‌జెనిసిస్ అనే అంశంపై నిర్వహిస్తున్న జాతీయ స్థాయి వర్క్‌షాప్ మంగళవారం ప్రారంభం అయింది స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్ శరత్‌చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ప్రారంభం కార్యక్రమంలో సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ ఎమ్ బాలాకుమార్, టాటా ఇనిస్టిట్యూట్ ఫర్ జెనిటిక్స్ అండ్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ రాకేష్ మిశ్రా, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ సుబీర్ ఎస్ మజుందార్ హాజరయ్యారు సెంటర్ ఫర్ డిఎన్ఎ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ (హైదరాబాద్) నిపుణుడు డాక్టర్ సుభదీప్ ఛటర్జీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ కృష్ణవేణి మిశ్రా పాల్గొని ప్రసంగించారు. బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ బి వీరేంద్ర కుమార్ , వర్క్‌షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ జి వి శిరీష, సీనియర్ ప్రొఫెసర్స్ ఎమ్ అనిత, డాక్టర్ పి కిరణ్మయ్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని వివిధ కళాశాలకు చెందిన 150మంది విద్యార్థులు హాజరయ్యారు.



ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొన్న సూరే సతీష్‌కుమార్‌కి సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్టర్నల్ ఎఫైర్స్ వారు గుర్తించింది. (ప్రభాతవార్త-విశాఖపట్నం)






అదే ఆప్యాయత, చిరునవ్వుతో గాజువాక లోకల్ హీరో భీష్మాచార్య అని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని పలకరించిన సీఎం జగన్మోహన్‌రెడ్డి (ప్రభాతవార్త, విశాఖపట్నం)



ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికిన విశాఖ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ (ప్రభాతవార్త, విశాఖపట్నం)



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసిన వైసీపీ నాయకులు ఫరూకీ (ప్రభాతవార్త, విశాఖపట్నం)



## సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు



అల్లిపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం సెజ్‌లో ఏటిసి టైర్స్ నూతన యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా వికెపిసిఎ ఐఆర్ యుడిఏ ఛైర్‌పర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు కలిశారు. ఈ నేపథ్యంలో ఆమె సీఎం జగన్మోహన్‌రెడ్డికి పూల గుచ్ఛం అందజేశారు అనంతరం ఆమె విశాఖలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వివరించారు.

## 48వ వార్డు కొండవాలు ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు



అల్లిపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త


గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు జై భారత్ నగర్ సచివాలయం జై భారత్ నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు 48వ వార్డు ఇంచార్జి నీలి రవితో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాజకీయ నాయకులను చూసాము కేవలం రాజకీయాలు కోసం, స్వార్థం కోసం రాజకీయాలు చేస్తే ఈయన పూర్తిగా సంపూర్ణ మనసుతో ప్రజలకు మంచి చేయాలని దృఢ సంకల్పంతో ఆయనకు ఉన్న సమయాన్ని మొత్తం కూడా ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం వెచ్చిస్తున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్ కుమార్ రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, డైరెక్టర్లు ఆళ్ల శివగణేష్, కె పి రత్నాకర్, 48వ వార్డు నాయకులు షేక్ బాబ్జి, వసంతల అప్పారావు, బొడ్డేటి కిరణ్‌కుమార్, శైలేష్, కె చిన్నా, హరి పట్నాయక్, సునీల్, కోడూరి సుశీల, రమణమ్మ, సుజాత, పావని, నేపాల్ శ్రీను, సచివాలయ సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దుర్గా గణపతి ఆలయం 31వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న కె కె రాజు

అల్లిపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 25వ వార్డు సీతంపేట శ్రీ దుర్గాగణపతి ఆలయం 31వ వార్షికోత్సవం శుభసందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు ఆలయంకు వెళ్ళి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్, బోగపల్లి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కె కె రాజు



అల్లిపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త

విశాఖపట్నం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు కలిశారు. ఆచ్చుతాపురంలోని సెజ్‌లో ఏటిసి టైర్స్ నూతన యూనిట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన నేపథ్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసి పూలబోకేతో ఘనంగా సత్కరించారు. ఉత్తర నియోజకవర్గం అభివృద్ధి పనులు, గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంపై ప్రజల సానుకూల స్పందన గురించి ముఖ్యమంత్రికి వివరించారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అక్కరమాని



అల్లిపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త

విశాఖపట్నం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త వీఎంఆర్‌డీఏ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా విశాఖ తూర్పు నియోజకవర్గంలో పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గానికి కావలసిన అభివృద్ధి నిధులను విడుదల చేయాలని వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా కార్యనిర్వాహక రాజధాని అయినటువంటి విశాఖపట్నంలో పార్టీ బలపేతానికి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఇంచార్జి మంత్రి విడుదల రజనీ సేవలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. రానున్న రోజుల్లో విశాఖపట్నంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్ని స్థానాలను గెలిపించే బాధ్యత ముఖ్యమంత్రి తీసుకోవాలని మరీ ముఖ్యంగా విశాఖ తూర్పు నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె ముఖ్యమంత్రికి తెలియజేశారు.



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన స్టీల్‌ప్లాంట్ నాయకుడు మంత్రి రాజశేఖర్, చిత్రంలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైవి సుబ్బారెడ్డి తదితరులు (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## 'జగన్'ను మర్యాదపూర్వకంగా కలిసిన 'కొల్లి'



విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ నివాసానికి మంగళవారం వచ్చిన సీఎం జగన్మోహన్‌రెడ్డిని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పాన్ని అందించి రాఖీ బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అమ్మవారి దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సీఎంని కోరారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
మహారాణిపేట బ్రాంచి
డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530020
ఫోన్ : 0891-2706218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

డిమాండ్ నోటీసు

ఋణగ్రహీత/హామీదారులకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ ఛాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) క్రింద మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం జారీచేయబడిన నోటీసు.

ఋణగ్రహీత : మెస్సర్స్ ముద్ర ఎంటర్‌ప్రైజెస్ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీ కూటికుప్పల నాగేశ్వర రావు, తండ్రి. కె. శ్రీరాములు, డోర్ నెం.37-10-54/3, అయ్యప్ప నగర్, మురళీ నగర్, విశాఖపట్నం-530007. హామీదారులు : 1) శ్రీమతి కూటికుప్పల మాధవి, భర్త. కూటికుప్పల నాగేశ్వర రావు, ఇంటి నెం.37-10-54/3, అయ్యప్ప నగర్, మురళీ నగర్, విశాఖపట్నం-530007. 2) శ్రీ సింగూర రాజేంద్ర ప్రసాద్, తండ్రి. ఎస్. సూర్య నారాయణ, డి.నెం.5-19-26, ఎన్.జి.జి.ఓ'స్ కాలనీ, చంద్రపాలెం, మధురవాడ, విశాఖపట్నం-530041. వర్కింగ్ క్యాపిటల్ వి ఎంట్రీప్రీన్యూయర్ ఖాతా నెం. 75550400000036 & టెర్మ్ లోన్ ఖాతా నెం. 75550600002740.

విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచి, విశాఖపట్నం మీకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం - వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.22.07.2022 న మీకు తిరుగు రశీదులతో కూడిన డిమాండ్ నోటీసు మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు ఈ నోటీసును అంగీకరించలేనందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.20.07.2022 నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తము తేది.20.07.2022 నాటికి రూ.84,25,745.62 పై (అక్షరాల ఎనభై నాలుగు లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల నలభై ఐదు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) వడ్డీ + ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం, ద్వారకానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల కప్పరాడ గ్రామం యొక్క సర్వే నెం.13/6 ప్రకారం మురళీనగర్, అయ్యప్పనగర్ ఏరియా వద్ద గల 250 చ॥గ॥లు లేదా 209.03 చ॥మీ॥లులోని 1000 చ॥అ॥లు విస్తీర్ణం గల ప్లింత్ ఏరియాతో ఉన్న క్రింది అంతస్తు ఆర్.సి.సి. స్లాబ్ ఇంటితో ఉన్న విద్యుత్ సేవా కనెక్షన్ నెం.1111963818212476, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.69500/7056, డోర్ నెం.37-10-54/3 తో కలదు. హద్దులు : తూర్పు : శ్రీమతి వావిలపల్లి నీలవేణి గారికి చెందిన ఆస్తి, దక్షిణం : ఎస్.అయ్యప్ప ఇతరులకు అమ్మిన ఆస్తి, పడమర : నాగిరెడ్డి యొక్క ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు, ఉత్తరం : 20 అ॥ల వెడల్పు రోడ్డు. కొలతలు : తూర్పు నుండి పడమర : 45.0 లేదా 13.71 మీ॥లు, దక్షిణం నుండి ఉత్తరం : 50.0 లేదా 15.24 మీ॥లు.

తేది : 16.08.2022
ప్రదేశం : విశాఖపట్నం
సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

వార్త
రిపోర్టర్లు కావలెను
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ
రిపోర్టర్లు కావలెను
లంకెలపాలెం, అనంతగిరి ప్రాంతాలకు రిపోర్టర్లు కావలెను. అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 24-08-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.
'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్లు 9848306312

## కురందాసు కుటుంబాన్ని పరామర్శించిన అనిత

నక్కపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త



మాజీ జెడ్పీటీసీ కురందాసు నూక రాజు, మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ కురందాసు సింహాచలం, కృష్ణారావుల కుటుంబాలను టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత సోమవారం పరామర్శించారు. స్వర్గీయ మాజీ జెడ్పీటీసీ కురందాసు నారాయణ సతీమణి మరణించిన విషయం తెలుసుకున్న అనిత మండలంలోని జానకయ్య పేట వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మండల ఉపాధ్యక్షులు వైయిబోయిన రమణ అమలకంటి అబద్దం కోన అప్పలరాజు, మేరుగు నాగేశ్వరరావు, జానకి శ్రీను, గుర్రం రామకృష్ణ, ప్రకాష్, జనార్ధనరావు, బాబ్జీ, గోసల చినతాతారావులు పరామర్శించారు.

## నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో యూత్ క్లబ్ డెవలప్‌మెంట్ కేంపైన్

అరకులోయ, ఆగస్టు 16 ప్రభాతవార్త



భారత ప్రభుత్వం కేంద్ర యువజన, వ్యవహారాల క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్ర సంఘటన ఆదేశాల మేరకు నెహ్రూ యువకేంద్రం విశాఖపట్నం వారు యూత్ క్లబ్ డెవలప్‌మెంట్ కేంపైన్ అరకు వైటీసీ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువ అధికారి జి.మహేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం ద్వారా అందించే అనేక కార్యక్రమాలు గూర్చి తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత మాట్లాడుతూ ముఖ్యంగా యువత దేశాభివృద్ధిలో ముందుండాలన్నారు. ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్.రామకృష్ణ మాట్లాడుతూ యువతకు ప్రభుత్వం అనేక స్కిల్స్‌ను నేర్పిస్తుందని వాటిని వినియోగించుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముక లాంటి వారు కాబట్టి జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో జాతీయ యువ వాలంటీర్లు 60 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

## అల్లూరి పార్కులో సంరక్షకులకు వేతనం పంపిణీ

గొలుగొండ, ఆగస్టు 16 ప్రభాతవార్త



గొలుగొండ మండలం కృష్ణాదేవి పేట అల్లూరి పార్కులో పనిచేస్తున్న ముగ్గురు సంరక్షకులకు ఎట్టకేలకు మరోసారి నెల జీతం ఒక్కొక్కరికి ఐదు వేలు చొప్పున రూ.15వేలు నగదును మంగళవారం అందించారు. ఈ మేరకు విశాఖపట్నం గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ ఏవో సునీల్ ఆదేశాల మేరకు కొయ్యూరు మండలం ఏటిడ బ్యాఎస్ అకౌంటెంట్ ఎం.శ్రీనివాస రావు పార్కులో పనిచేస్తున్న ముగ్గురు సంరక్షకులకు నగదు అందించారు. జాతీయ అల్లూరి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీర భద్రరావు కృషి తోనే ఈ విధంగా సంరక్షకులకు జీతాలు అందుతున్నాయని సంరక్షకులు ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే పార్కులో గత మూడేళ్లుగా పనిచేస్తున్నామని జీతం తమకు ఇప్పించ వలసిందని సంరక్షకులు ఎత్తుల నాగమణి, ఆరుగుళ్ల యల్లమ్మ, లగుడు చినబాబులు కోరుతున్నారు. గిరిజన సంక్షేమ శాఖ, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర జూలై నెల అల్లూరి జయంతి రోజున ఇచ్చిన మాట ప్రకారం నెల నెల జీతాలు అందుతున్నప్పటికీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతున్నారు.

## రోడ్డు పక్కకు ఒరిగిన టిప్పర్

ముంచంగిపుట్టు, ఆగస్టు 16 ప్రభాతవార్త



మండలంలో గల మారుమూల బూసిపుట్టు నుంచి కుమడ వస్తున్న టిప్పర్ మంగళవారం అదుపుతప్పి సంతవీధి గ్రామం వద్ద రోడ్డు పక్కకు ఒరిగిపోయింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రహదారి మార్గం అంతా బురదమయంగా ఉండడంతో టిప్పర్ రహదారి పక్కకు ఒరిగిపోయి బురదలో కూరుకుపోయింది. డ్రైవర్ ఎంతో చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పినట్టు అయ్యింది. రహదారిపై టిప్పర్ ఉండిపోవడంతో మంగళవారం బూసిపుట్టు వారపు సంతకు వెళ్లే వ్యాపారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్థానికుల సహకారంతో ప్రొక్లెయిన్‌తో టిప్పర్‌ను బయటకు తీశారు. బూసిపుట్టు రహదారి పనులకు సంబంధించిన సామగ్రి తరలించి తిరిగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

## సీతమ్‌లో సమాజ సేవకులకు ఘన సన్మానం

మాధవధార, ఆగస్టు 16 ప్రభాతవార్త




సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో సత్య డిగ్రీ, పీజీ కళాశాల, సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలు సంయుక్తంగా విద్యావేత్తలు, సమాజ సేవకులు, మాజీ సైనికులకు ఘన సన్మానం చేశాయి. ఈ సన్మానాలలో భాగంగా విద్యారంగంలో ఎనలేని సేవ చేసినందుకు గాను డాక్టర్ ఆఫ్ సైన్స్‌లో పట్టభద్రురాలైన తొలి భారత మహిళ, ఆంధ్రాయూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ సి.శాంతమ్మని, కోవిడ్ - 19 సమయంలో సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నందుకు, కరోన మహమ్మారి ప్రబలిన సమయంలో 220 గిరిజన కుటుంబాలకు నివసించడానికి ఏర్పాట్లు చేసినందుకు ప్రత్యేక సామర్థ్యం కలిగిన బాలికలు, స్త్రీలకు టైలరింగ్ తరగతులు నిర్వహించినందుకు, పేద విద్యార్థులకు పుస్తకాలు మొదలైనవి పంచినందుకు సమాజ సేవలో చురుకుగా పాల్గొంటున్న మరుపల్లి గ్రామం రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ కుమారి మహంతి ఊహాగ్రేస్ ఏంజెల్‌ని, సైనికులుగా వివిధ క్లిష్ట పరిస్థితుల్లో సేవలు చేసి, కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులు అయిన విజయనగరం జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.ఈశ్వరరావుని, విజయనగరం జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ సెక్రటరీ బి.వెంకటరావుని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సి.శాంతమ్మ చేసిన ప్రసంగం శ్రోతలను ఉత్తేజితులను చేసినది. ఈ కార్యక్రమంలో సత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, సీతమ్ ప్రిన్సిపల్ డా.డి.వి.రామ్మూర్తి, సత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి. సాయి దేవమణి, ఉభయ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సేవల్లో కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్

భీమునిపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త



కలిగొట్ల స్నిగ్ధశ్రీ జయంతి సందర్భముగా కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలిగొట్ల శ్రీరామ్ ఇంటివద్ద కుటుంబసభ్యులచే జ్యోతి ప్రజ్వలన, కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది. అనంతరం 50 మంది పేద విద్యార్థినులకు దుస్తుల పంపిణీ, 10వ తరగతిలో 10/10 గ్రేడ్ తెచ్చుకున్న విద్యార్థులకు నగదు ప్రోత్సాహం, వాలీ బాల్ క్రీడాకారులకు నెట్, జెర్సీలు, వికలాంగులు, పేద వృద్దులకు నెల సరిపడా కిరాణా, 40 మంది పేద మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ కంప్లీషన్ సర్టిఫికెట్స్, పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సామూహిక విందు భోజనం నిర్వహించ బడినది. ఈ సందర్భముగా ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ మాట్లాడుతూ స్నిగ్ధశ్రీ జయంతి వేడుకలు అందరిమధ్య జరిపించడం చాలా ఆనందంగా ఉందని, ఫౌండేషన్ తరపున ఇంకా చాలా సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.ఎస్.ఎన్.మూర్తి, కె.విభానోజీరావు, కె.శ్రీనివాసరావు, కె.చంద్రశేఖరరావు, పి.సుందర్ కుమార్, డి.మురళీ కుమార్, కుటుంబ సభ్యులు, ఫౌండషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 222 బస్సు డ్రైవర్‌పై ప్రయాణీకుల ఆగ్రహం

భీమునిపట్నం, ఆగస్టు 16, ప్రభాత వార్త



తగరపువలసలో 222 బస్సుల డ్రైవర్‌లు బస్సులు కోసం నిరీక్షణ చేస్తున్న ప్రయాణీకుల కోసం ఆపకుండా బజార్ దగ్గర డ్రైవర్లలకు కావలసిన పండ్లు తదితర వాటి కోసం ఆపుతున్నారనీ పలువురు ప్రయాణీకులు ఆవేదన చెందుతున్నారు. మంగళవారం విశాఖ వెళ్ళడానికి బస్సు కోసం కొందరు ప్రయాణీకులు ఎదురు చూస్తున్నారు. అయితే ఒక 222 ఆర్ బస్సు వచ్చింది. ప్రయాణీకులు ఎక్కుదామనే లోపు వారిని తొందర పెట్టి తగరపువలస మార్కెట్ దగ్గర పదినిమిషాలు సేపు జామ కాయలు కొనడానికి ఆపివేయడంపై ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ దగ్గర అంతసేపు బస్సు ఆపడంతో వెనుక వచ్చిన వాహనాలు అక్కడే నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించింది. అసలు ట్రాఫిక్ పోలీసులు ఏమి చేస్తున్నారో తెలియడం లేదనీ ప్రయాణీకులు అంటున్నారు.

## కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం

నక్కపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త



మండలంలోని చినదొడ్డిగల్లు బిసిసి నందు సోమవారం విశాఖ డెయిరీ తుని యూనిట్ మేనేజర్ శ్రీను, చినదొడ్డిగల్లు బిసిసి సూపర్‌వైజర్ కిరణ్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, సిబ్బంది వేతన కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ హాజరయ్యారు. ఇటీవల తుని యూనిట్‌కు సంబంధించిన ఉద్యోగులు, ఇతర సిబ్బంది బదిలీపై వెళ్లారు. ఈమేరకు బదిలీపై వెళ్లిన ఉద్యోగులతో పాటు, బదిలీపై ఇక్కడకు వచ్చిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలన్నారు. పాల ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేయాలన్నారు. ముందుగా న్యాయం పూడి గ్రామంలో పాల సేకరణ సెంటర్ నందు జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, న్యాయంపూడి సర్పంచ్ వరహాలబాబు, సూపర్ వైజర్లు, వేతన కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అవయవదానం - ప్రాణదానంపై అవగాహన



పీఎం పాలెం, ఆగస్టు 15 ప్రభాతవార్త

మరణం తర్వాత కూడా జీవించే అవకాశం కేవలం అవయవదానం ద్వారానే మాత్రమే సాధ్యపడుతుందని ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా గొప్పదనం ఏదైనా ఉందంటే అది అవయవదానం మాత్రమేనని తోటి వారి ప్రాణాల్ని నిలబెట్టడం ఒక గొప్ప మహా దానమని అందువల్లనే వైద్యుని సాక్షాత్తూ భగవంతునితో పోలుస్తారన్నారు. ఆధునిక వైద్యం అభివృద్ధి వలన అవయవాలను మార్చి ప్రాణాలు నిలబెట్టగల సామర్థ్యము వైద్యులకు ఉందని కానీ దీని మీద ఎన్నో అపోహలు, అనుమానాలు మూఢనమ్మకాలు, మతపరమైన విశ్వాసాలు, వలన మనిషి చనిపోయాక శరీరంలో అవయవాలు మట్టిలో కలిసి పోవడం లేదా ఛితిలో కాలి బూడిద అవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం వేలాది మంది అవయవాల మార్పిడి ప్రయత్నించి అవి లభించక పోవడం వలన మరణిస్తున్నారని గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, వయసు పైబడిన కొద్దీ మిగిలిన శరీరం ఆరోగ్యంగా ఉన్నప్పటికీ వీటి సామర్థ్యం క్షీణిస్తుందని కేవలం వయసురీత్యానే కాక ఒక్కొక్కసారి కొన్ని వ్యాధుల వలన ఇతర సమస్యల కారణంగా అవయవాలు పాడు అవుతాయన్నారు. ఇలా పూర్తిగా క్షీణించిన అవయవాలను మార్చడం ద్వారా ఆ వ్యక్తి యొక్క జీవితకాలం పెంచవచ్చని అయితే వీటిలో బ్రతికి ఉన్నప్పుడు దానం చేసే కొన్ని అవయవాలు అయితే చనిపోయాక దానం చేసే కొన్ని అవయవాలు ఉన్నాయన్నారు. అవయవాలను దానమునకు సమ్మతించే వారు అందుకు తగిన హామీ ఇస్తూ హాస్పిటల్ లేదా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జీవన్దాన్ సంస్థల్లో పేరు నమోదు చేసుకోవాలని హామీ ఇచ్చిన విషయాన్ని తప్పనిసరిగా కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు.

## ఉత్తమ బాలికలకు గోల్డెన్ గర్ల్ అవార్డు

మాడుగుల ఆగస్టు 16 ప్రభాతవార్త

బాలికలను ప్రోత్సహించే ఉద్దేశంతో గోల్డెన్ గర్ల్ అవార్డు ప్రవేశ పెట్టినట్టు డా.పి.స్వాతి చెప్పారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం తురువోలు గ్రామానికి చెందిన ఆమె పుట్టా మల్లిఖార్జునరావు కుమార్తె. పోస్ట్ డాక్టరేట్ పూర్తి చేసిన ఆమె ప్రతీ బాలిక తనలాగే ఉన్నత స్థాయికి చేరాలని భావించి ప్రతి ఏడాది పది, ఏడు తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన అమ్మాయిలకు వెయ్యి, అయిదు వందల రూపాయలు చొప్పున అవార్డు అందించాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. తురువోలు హైస్కూల్లో పదో తరగతి చదువుకుని ఉత్తమ మార్కులు సాధించిన డి.చాందినీకి వెయ్యి రూపాయలు, ఏడవ తరగతిలో మొత్తం మార్కులు పొందిన తంగేటి మౌనికకు 500 రూపాయలు అవార్డు అందచేసినట్టు తెలిపారు. ప్రతి అమ్మాయి ఉత్తమ మార్కులు పొందాలన్న ఉద్దేశంతో ఈ అవార్డులు అందించినట్టు చెప్పారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు డా.స్వాతిని అభినందించారు.

## ఆర్మీ అభ్యర్థులు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ హెూమం

మాడుగుల, ఆగస్టు 16 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా చోడవరం మండలం స్థానిక గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈరోజు చోడ వరం స్వయంభు విఘ్నేశ్వర ఆలయంలో లక్ష్మీగణపతి హెూమం నిర్వహించడం జరిగింది. విశాఖ పట్నంలో జరిగే ఆర్మీ సెలక్షన్లో ఆర్మీ అగ్నిపథ్ ఉద్యోగార్థులు అందరూ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఈ హెూమం నిర్వహించడం జరిగిందని ప్రతి ఏటా ఆర్మీ సెలక్షన్ ముందు గ్రామీణ యువత విజయం సాధించాలని గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ తెలియజేశారు.

## ప్రేమ సమాజంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



చోడవరం ఆగస్టు 16 ప్రభాతవార్త

చోడవరం అంబేద్కర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రేమ సమాజంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. జిల్లా విశ్రాంత జడ్జి ట్రస్ట్ అధ్యక్షుడు నడిపూడి సన్యాసిరావు సహకారంతో ఈ పుస్తకాలు పంపిణీ చేస్తూ విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి పేరు తెచ్చుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వేచలపు ప్రకాష్, జె అప్పారావు, కె వెంకటేశ్వరరావు, జినాగేశ్వరరావు, పి.అప్పారావు, గోపి, ప్రేమసమాజం ప్రసాదరాజు పాల్గొన్నారు.

## వైద్యాధికారులను వరించిన ఉత్తమ విశిష్ట సేవా పురస్కారం

చింతపల్లి (నర్సీపట్నము) ఆగస్టు 16 ప్రభాతవార్త



అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరులో జరిగిన రంపచోడవరం మండలం, వాడపల్లి వైద్యాధికారి ఎం.ఆనంద్ సత్య తేజ్‌కు రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేతులు మీదుగా విశిష్ట సేవా పురస్కారం అవార్డును అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలని ముందుగా ఆ మహనీయులకు వందనం సమర్పించారు. ప్రజలకు వైద్య సేవ చేయడం గొప్ప వరమన్నారు. రోగులకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న వారిని ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, జిల్లా ఎస్పి సతీష్ కుమార్, కలక్టర్ సుమిత్ కుమార్ రంపచోడవరము ఇన్‌చార్జ్ ఏడిహెచ్ఎమ్‌డిహెూ అనూష తీట్లకు ఆమె చెసిన సేవలకు గుర్తింపుగా ప్రశంసప్రతము మంత్రి చేతులు మీదుగా అందు కొన్నారు. ఈకార్యక్రమములో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సాగు చేస్తున్న ప్రతీ పంటను ఈ క్రాపులో నమోదు కావాలి

మాడుగుల, ఆగస్టు 16 ప్రభాతవార్త



పొతిన పూడి అగ్రహారం, గోటివాడ అగ్రహారం గ్రామాల్లో జరుగుతున్న ఈక్రాప్ నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ఈ ఖరీఫ్ పంట కాలంలో సాగు కాబడుతున్న అన్ని రకాల పంటల వివరాలను తప్పనిసరిగా ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలని ఇరు గ్రామాల రైతులకు ఆర్ అండ్ బి సిబ్బంది ఈ క్రాప్ వలన కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు, ఆర్‌బికె. సిబ్బంది. టి.గౌరినాయుడు, ఎ.శ్రీనివాసరావు, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## పాలకులా - అధికారులా ఎవరిది నిర్లక్ష్యం గిరి ప్రజల ఆవేదన

### 75 ఏళ్ల స్వతంత్ర దేశంలో మాస్టారు లేని బడులెన్నో..?

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 16 ప్రభాతవార్త



జీకే వీధి మండలంలో చిన్న అగ్రహారం గ్రామంలో ప్లకార్డులతో గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు చిన్న అగ్రహారం గ్రామస్తులంతా ఏకమై మా గ్రామానికి వాలంటీర్ లేడని ఉపాధ్యాయుడు లేడని అనే ప్లకార్డులతో ఉపాధ్యాయుని, వాలంటరీని నియమించాలని నిరసిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో మా గ్రామానికి కనీసం ఇప్పటికి కూడా ఉపాధ్యాయుడు నియమించకపోవడం చాలా బాధాకరమైన అంశమని, ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థ కూడా మా గ్రామంలో కానరాక పోవడం చాలా దౌర్భాగ్యమని, చదువుకునే హక్కు, అభివృద్ధి చెందే హక్కు రాజ్యాంగం మాకు ఇచ్చినప్పటికీ మా గ్రామం ఇప్పటి వరకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు నోచుకోలేదని వారి ఘోషను ప్లకార్డులు రూపంతో తెలియ జేస్తున్నామని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మా గ్రామానికి ఉపాధ్యాయుని నియమించి, వాలంటీర్‌ని నియమించి పిల్లల భవిష్యత్తుకు, గ్రామ అభివృద్ధికి సహాయపడాలని కోరుకుంటున్నారు.

## వంచులలో పలు కార్యాలయాలు ప్రారంభం

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 16 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం వంచుల గ్రామ పంచాయితీలో సుమారు 90 లక్షల ప్రభుత్వ నిధులతో పూర్తి నిర్మాణాలతో సిద్ధమైన మూడు కార్యాలయాలు సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్‌లను పాడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కోసం అన్ని వేళలా పనిచేస్తుందని, ప్రజలకు అవసరమయ్యే అన్ని నిర్మాణాలు చేపట్టడానికి ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉందని, గత ప్రభుత్వాల హయాంలో ప్రతి రెండు వేల మంది ప్రజలకు ఒకగ్రామ సచివాలయం అనే ప్రస్తావన కూడా రాలేదని వైసీపీ ప్రభుత్వం కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారని తెలిపారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండడానికే గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశామని భవిష్యత్తులో మరింత అభివృద్ధికి ప్రజలందరూ కృషి చేయాలని, రాబోయే ఎన్నికలలో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రజలందరూ మమేకమై గెలిపించాలని కోరారు. అనంతరం గడప గడప కార్యక్రమానికి దేవరాపల్లి పంచాయితీ కొట్నాపల్లి గ్రామానికి సందర్శించి అన్ని ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని గడపగడపకు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడు శివ రత్నం, మండల పరిషత్ అధికారి ఇమ్మానుయేల్, వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, ఏడి మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, స్థానిక సర్పంచ్ కాసులమ్మ మండల సర్పంచ్లు, వైస్ సర్పంచులు, వైస్ ఎంపీపీలు, అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎదుగుదల చూసి ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు

### వైసిపి సర్పంచ్‌లు, నాయకులు

పాడేరు, ఆగస్టు16, ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు, సీనియర్లకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ప్రాధాన్యత ఇవ్వడం లేదనే ఆరోపణలు అవాస్తవం. ఏ ఎమ్మెల్యే ఇవ్వలేని గౌరవం, మర్యాద, చనువుతో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పార్టీ శ్రేణులకు ఇస్తున్నారని వైసిపి నాయకులు సర్పంచులు సీదరి రాంబాబు, గబ్బడ చిట్టిబాబు, వంతాల రాంబాబు, ఎంపీటీసీ నరసింహ మూర్తి, మాజీ సర్పంచులు కన్నా పాత్రుడు, సూరిబాబు, బొంజుబాబు, కొట్టగుల్లి నాగేంద్ర, కొట్టగుల్లి కొండాజి, అల్లాడ నగేష్ పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాడేరు నియోజకవర్గంలో పార్టీ వైసీపీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు నిత్యం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నేరుగా వచ్చి కలిసి వెళ్తున్నారన్నారు. ఎమ్మెల్యే ఎదుగుదలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టాల్లో ఉన్న సమయంలో విషయం తెలుసుకొని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నేరుగా వారి వద్దకు వెళ్లి వారితో మమేకమై కష్టాల్లో ఉన్న వారికి భరోసా కల్పిస్తున్నారని వారు అన్నారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి రోజురోజుకు వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేక కొంతమంది పని కట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తు న్నామని వారు అన్నారు. జీఓ నెం.97 రద్దుకు పాటుపడిన నాయకురాలు. అదే విధంగా పాడేరులో మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు కృషి, అల్లూరి జిల్లా ఏర్పాటుకు కృషి చేసిన ఘనత ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దేనన్నారు. వైసిపి నాయకులు సర్పంచులు సీదరి రాంబాబు, గబ్బడ చిట్టిబాబు, వంతాల రాంబాబు, ఎంపీటీసీ నరసింహమూర్తి, మాజీ సర్పంచులు కన్నా పాత్రుడు, సూరిబాబు, బొంజుబాబు. కొట్టగుల్లి నాగేంద్ర, కొట్టగుల్లి కొండాజి, అల్లాడ నగేష్ వారు స్పష్టం చేశారు. పార్టీకి ద్రోహం చేసిన, వ్యతిరేఖంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన చర్య తీసుకోవలని పార్టీ పెద్దలకు కోరనున్నామని వారు పేర్కొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏబీవీపీ కమిటీ ఎన్నిక



పాడేరు, ఆగస్టు16, ప్రభాతవార్త

మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో అల్లూరి సీతా రామరాజు జిల్లా జి.మాడుగుల మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్రీయ కళామంచ్ కన్వీనర్ అధ్వర్యంలో నూతన కళాశాల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రీయ కళామంచ్ కన్వీనర్ గమ్మెలి కళ్యాణ్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949లో ఢిల్లీ యూనివర్సిటీ లో కేవలం 5 మందితో మొదలయ్యి నేడు సంవత్సరానికి 50 లక్షల సభ్యత్వంతో ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిచిన ఏకైక విద్యార్థి సంస్థ అని అన్నారు. కళాశాల ఎబివిపి అధ్యక్షుడుగా నాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కళాశాల కమిటిలో సూర్య, మహేష్, అశ్విని, నితిన్, రుక్మిణీ, దుర్గ, శైలజ, విఘ్నేశ్వరీలు కమిటి సభ్యులుగా ఎన్నికవడం జరిగింది. ఏబీవీపీ జిల్లా నాయకులు కిముడు నారాయణ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు పరిశ్రమలకు సీఎం శంకుస్థాపన

యలమంచిలి, ఆగస్టు 16 ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురంలో పలు పరిశ్రమలను శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యలమంచిలి ఎంపీపీ గోవింద్. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గోవింద్‌ను అభినందించారు. యలమంచిలి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు జడ్పిటిసి సంధ్యా రాము యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు దొర తదితరులు ముఖ్యమంత్రిని కలిశారు.

## ఎమ్మెల్యేను కలిసిన జీకే వీధి విలేకర్లు

గూడెంకొత్తవీధి, (నర్సీపట్నం) ఆగస్టు 16 (ప్రభాతవార్త)



జీకే వీధి మండలంలో పనులలో పలు భవనాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని జీకే వీధి విలేకర్ల సంఘం ప్రత్యేకంగా కలిసి తమ సమస్యల గురించి విన్నవించుకోవడం జరిగింది. తమ సమస్యల పట్ల దృష్టి సారించాలని వివరించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సానుకూలంగా స్పందించారు.

## దారకొండలో ప్రారంభమైన అక్షర భారత్

గూడెంకొత్తవీధి ఆగస్టు 16 (ప్రభాతవార్త)



మండలంలో దారకొండ పంచాయతీ దారకొండ సచివాలయంలో అభి హెల్ప్ లైన్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అక్షర భారత్ అక్షర వెలుగు విద్యా ప్రాజెక్ట్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయితీ సర్పంచ్ నడిగొట్ల రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్య నేర్చుకోవాలి అలాగే విజ్ఞానవంతులవాలి చదువు రాని వారికి చదువు నేర్పించవలసినటువంటి బాధ్యత మీదని ఈ అవకాశం ఇచ్చినందుకు చాలా గౌరవించవలసినటువంటి బాధ్యత తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ శేఖర్, జీకే వీధి వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు పిల్ల బుజ్జి, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ గొర్లె గణేశ్వరరాజు, అలాగే టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు కుంకిపాటి కొత్తన్నపడాల్, జి.నాగేశ్వరరావు, దారకొండ వైస్ సర్పంచ్, అలాగే దారకొండ, దుప్పుల వాడ, గుమ్మిరేవుల విలేజ్ కోఆర్డినేటర్స్ సతీష్, చంద్రరావు, అచ్చయ్య, అర్జున్, నాగేష్, శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలందిస్తూ ఉత్తమంగా నిలవండి : ఎమ్మెల్యే

పాడేరు, ఆగస్టు16, (ప్రభాతవార్త)



ప్రభుత్వం అందించే ప్రజా సంక్షేమ పథకాలను, సేవలను ప్రజలకు చేరవేర్చడం లో ప్రభుత్వ ఉద్యోగులంతా వారధులుగా నిలవాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రభుత్వ సేవలను ప్రతి గిరిజనుడికి అందించాలని ప్రభుత్వ ఉద్యోగులంతా చిత్తశుద్ధితో పని చేసి ఉత్తమ సేవలందించినప్పుడే మన గిరిజనులకు ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఆమె అభిప్రాయపడ్డారు. అఖిల భారత ఆదివాసీ ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి, బి.సింహాచలం, సంఘం ప్రతినిధులు పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, సీపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.నరసింగరావును మంగళవారం తలారిసింగిలో ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా నరసింగరావులకు పూల బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ ఎన్నికల్లో విజయం సాధించిన అఖిల భారత ఆదివాసీ ఉద్యోగుల సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా నాయకులను ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా ఎమ్మెల్యే, నరసింగరావు సంయుక్తంగా సన్మానిస్తూ అభినందనలు తెలిపారు. శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నాటి కల నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అందరి సహకారంతో అల్లూరి సీతారామరాజు పేరిట ఏర్పడిందన్నారు. అంతేకాకుండా ఈ జిల్లాకు మీరే తొలి ఉద్యోగ సంఘ నాయకులు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. అఖిల భారత ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, వర్కింగ్ ప్రెసిడెంట్ లకే వెంకటరమణ దొర, కోశాధికారి వంతాల రామారావు, జిల్లా మహిళా కార్యదర్శి గిడ్డి వరలక్ష్మి, పాడేరు ప్రధాన కార్యదర్శి పిట్ట పులి ఆదినారాయణ పడాల్, పీతా బోస్,అర్జున్,ఎన్. బొంజుబాబు పాల్గొన్నారు.

## పాఠశాల సమస్యలను పరిష్కరించండి : ఐటీడీఏ పీవో

పాడేరు, ఆగస్టు16, (ప్రభాతవార్త)



ఆశ్రమ పాఠశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐటీడీఏ పీఓ ఆర్. గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని దిగు మోదపుట్టు ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి ఆశ్రమ పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ లేదని విద్యార్థులు దృష్టికి తీసుకొచ్చారు. వాటర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రధానోపాధ్యాయుడు, ఏటీడబ్ల్యూఓలను ఆదేశించారు. అనంతరం తుంపాడ, చింతలవీధి గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. తుంపాడ వీఆర్ఓ సక్రమంగా విధులకు హాజరు కాలేదని పరిశీలించి కారణం లేదని క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓకు సూచించారు. విలేజ్ సర్వేయర్ డిప్యుటేషన్ రద్దు చేయాలని సబ్ కలెక్టర్కు ఆదేశించారు. తుంపాడ 13 మంది హాజరు పట్టికలో సంతకాలు చేయకుండా విధులకు పంచాయితీ కార్యదర్శి ఎస్.ముత్యాలరావు హాజరు కాలేదని తగిన చర్యలు తీసుకోవాలని ఎం.పి.డి.ఓని ఆదేశించారు.

## గిరిజన సమస్యలపై ప్రత్యేక దృష్టి : ఐటీడీఏ పీఓ ఆర్. గోపాల కృష్ణ

పాడేరు, ఆగస్టు16, (ప్రభాతవార్త)



మారుమూల గిరిజన గ్రామాలు సమస్యలను పరిష్కరించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆర్. గోపాల కృష్ణ ఆదేశించారు. మంగళవారం అన్ని శాఖల అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదబయలు మండలం కొండ్రం గిన్నెలకోట ఇంజరి, గ్రామ గిరిజనుల వ్యక్తిగత సమస్యలు, సామాజిక సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అందరికీ జాబ్ కార్డులు, రైస్ కార్డులు మంజూరు చేయాలని ఆదేశించారు. 84మందికి బ్యాంక్ ఖాతాలు లేవని అందరికీ బ్యాంక్ ఖాతాలు తెరవాలని చెప్పారు. గిన్నెలకోటలో 150రోజులు ఇంజరిలో 150రోజులు ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి ఆధార్ కార్డ్స్ మంజూరు చేయాలని చెప్పారు. 58కుటుంబాలకు ఇళ్ల మంజూరు చేయాలని, హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్ల మంజూరు చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారికి సూచించారు. ఇంజరి కొండ్రం గ్రామాల మధ్య కల్వర్టు నిర్మించాలని పీఆర్ ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇంజరిలో పాఠశాల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేశామన్నారు. కొండ్రం గ్రామానికి సామాజిక భవనం, పాఠశాల మంజూరు చేశామన్నారు. అదేవిధంగా గ్రామీణ నీటిసరఫరా విభాగం అధికారులతో సమీక్షించారు. మంజూరు చేసిన తాగు నీటి పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిని ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వి.అభిషేక్, పి.ఆర్. ఈఈ కె.లావణ్య కుమార్ 11మండలాల అధికారులు పాల్గొన్నారు.

## నూతన సీఈవోను కలిసిన మినిస్టీరియల్ ఉద్యోగులు

నక్కపల్లి, ఆగస్టు 16 (ప్రభాతవార్త)



విశాఖపట్నం జిల్లా పరిషత్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఈఓను పంచాయతీ రాజ్ మినిస్ట్రీరియల్ సంఘ జిల్లా నాయకులు దెందుకూరి సీతారామరాజుతోపాటు పలువురు మర్యాదపూర్వకంగా విశాఖలోని తన చాంబర్లో కలిశారు. ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ధర్మశ్రీ

చోడవరం ఆగస్టు 16 (ప్రభాతవార్త)



అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్ఈజెడ్లో నూతనంగా ఏర్పాటు అయిన ఏటీసీ టైర్స్ కంపెనీ ఫస్ట్ ఫేజ్ ప్రారంభోత్సవానికి మంగళవారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వ విప్, అనకాపల్లి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రగతి సాధించేందుకు అందిస్తున్న సహకారం మరువలేనిదని చెబుతూ ధన్యవాదాలు తెలిపారు. అలాగే చోడవరం ప్రాంతంలో కూడా ఇలాంటి పారిశ్రామిక ప్రగతి సాధించే దిశగా తగు సహకారం అందించాలని ముఖ్యమంత్రిని కోరారు.

## 17న మెగా జాబ్ ఫెయిర్

నక్కపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా అడ్డురోడ్డు నందు గల ఎస్వీఎస్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 17న మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి చాముండేశ్వరరావు తెలిపారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న యువతీయువకులు పాల్గొనాలని తెలిపారు.

## సీఎంకు వినాయకచవితి ఆహ్వాన పత్రిక

విశాఖపట్నం, ఆగస్టు 16 ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ కుమారుడు, కోడలిని ఆశీర్వదించడానికి విశాఖపట్నం విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రెడ్డిని ఆగష్టు 31న వినాయకచవితి పురస్కరించుకొని ఉభయ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మొత్తంమీద అత్యంత భారీ (102 అడుగులు) గణ నాధుని నిలుపుతున్నామని ముఖ్య మంత్రికి ఆహ్వానం పత్రిక అందజేయడమైనదని 27వ వార్డు వైఎస్సార్సీపీ అధ్యక్షులు సర్వేశ్వర రెడ్డి తెలిపారు.

## సైకో కిల్లర్ అరెస్ట్

7పేజీ తరువాయి...

### స్త్రీ ద్వేషిగా మారి వరుస హత్యలు చేసిన సైకో రాంబాబు

అనకాపల్లి జిల్లా, కోటవురట్ల మండలం, సగరం గ్రామానికి చెందిన చందక రాంబాబు అలియాస్ సందక రాంబాబుకు తల్లిదండ్రులు చనిపోయారు. అతనికి అన్నదమ్ములు గానీ అక్కచెల్లెళ్లు గానీ లేరు. రాంబాబు 18 ఏళ్ళు ఉండేటప్పుడు రాజమండ్రిలో పెళ్లి చేసుకొన్నాడు. తర్వాత బంధువుల ఇంట్లో ఉంటూ ఆటో నడుపుకొంటూ మసన్ పనులు చేసుకొంటూ జీవించాడు. అతనికి 27 ఏళ్ళ కుమార్తె , 26 ఏళ్ళ కుమారుడు ఉన్నారు. 2006లో హైదరాబాద్కు కుటుంబంతో వెళ్లి రియల్ ఎస్టేట్ ఏజెంట్గాను ఆటో డ్రైవర్గాను పనిచేసికొంటూ అక్కడే జీవించాడు. 2013లో తిరిగి తానొక్కడే విశాఖపట్నం వచ్చి విమాన్నగర్లో ఏడీకి దిగి సిరి షెటర్స్ రియల్ ఎస్టేట్ కంపెనీలో చేరాడు. 2015లో తిరిగి శ్రీలేఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో చేరి అప్పుడప్పుడు హైదరాబాద్లోని కుటుంబ సభ్యులను చూడడానికి వెళ్తూ వస్తుండేవాడు. ఇదిలా ఉండగా 2016లో ఒక సారి హైదరాబాద్ వెళ్లగా ఇంటి ఓనర్తో తన భార్య అక్రమ సంభందం పెట్టుకున్నట్టు గుర్తించి 2018 మేలో భార్యకు విడాకులిచ్చాడు. తర్వాత పిల్లలకు కూడా దూరమయ్యాడు. తర్వాత 2021 పెందుర్తి, ప్రశాంతి నగర్, మిల్క్ సెంటర్ దగ్గర ఓ ఇంటిని అద్దెకు తీసుకొని ఒంటరిగా ఉంటూ పనిపాటు లేకపోవడంతో ఇల్లు ఖాళీ చేసి బస్ స్టాపర్స్ను షెల్టర్గా చేసుకొని ఫంక్షన్ హాల్స్, టెంపుల్స్లలో ఆకలి దప్పికలు తీర్చుకొంటూ వచ్చాడు. తన భార్య మీద కోపం, కక్ష పెరుగుతూ వచ్చి సమాజంలో ఉన్న మిగిలిన మహిళలపై ద్వేషం పెంచుకున్నాడు. తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై మహిళల్ని హత్య చేయాలనే ఉద్దేశానికి వచ్చాడు. ఈ నేపథ్యంలో సెక్యూరిటీ తక్కువ ఉన్న అపార్ట్మెంట్స్లలో పనిచేసే మహిళల్ని టార్గెట్ చేసి స్క్రాప్ దుకాణం నుండి ఇనుప రాడ్డును తెచ్చుకొని పెందుర్తిలో వృద్ధ దంపతులను ఆ తర్వాత ఒక మహిళను హత్య చేశాడు. మరొక చోట ఒక మహిళాపై హత్యకు ప్రయత్నించగా ఆమె గాయాలతో బయటపడింది. హత్యలు చేసిన తర్వాత తాను చంపింది మహిళల్నో కాదో అని నిర్ధారించుకోవడానికి ప్రయివేటు పార్టులను పరిశీలించేవాడు.

### క్షుద్ర పూజలు ఆపై దేవుడు వస్తున్నాడంటూ పిచ్చి పిచ్చిగా కేకలు..

సైకో కిల్లర్ రాంబాబు పరిస్థితి కొద్దినెలల బాగోలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. గతవారం నుంచి రాంబాబు మానసిక పరిస్థితి బాగాలేదని, తను అద్దెకు ఉన్న ఇంట్లో క్షుద్ర పూజలు చేసేవాడనీ, దేవుడు వస్తున్నాడంటూ పిచ్చి పిచ్చిగా కేకలు వేసేవాడని స్థానికులు పోలీసులకు తెలిపారు. దీంతో అతనిని ఇంటికి తాళం వేసి పంపించేశారని చెప్పారు. రిమాండ్ లో ఉన్న సైకో కిల్లర్ రాంబాబును మారోసారి కస్టడీకి తీసుకొని విచారణ చేస్తామని పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ మీడియాకు తెలిపారు.

### ప్రత్యేక పోలీస్ బృందాల స్మార్ట్ దర్యాప్తు...

సైకో కిల్లర్ని కనిపెట్టడానికి రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు సిసిటివి ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు, క్లూస్ టీమ్ అందించిన వివరాలతో పాటుగా పలు కోణాల్లో దర్యాప్తు గావించారు. అలాగే హతులు, నేరస్తులు, జైలు నుండి విడుదలైన వారి వివరాల ఆధారంగా అత్యంత స్మార్ట్గా కేసును దర్యాప్తు గావించి సైకో కిల్లర్ను సర్వేష్ చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని సీపీ శ్రీకాంత్ అభినందించారు.

### అధ్యాయన యాత్రా? విహారయాత్రా?

## 'గ్రేటర్'లో పైసా వసూల్!

7వ పేజీ తరువాయి

వెచ్చించనుంది. జీవీఎంసీ వ్యయం చేయనున్న నిధులు మాటేలా వున్నా... పాపం ఖర్చులు నిమిత్తం... వసూలు పర్వానికి తెరలేపినట్టు తెలుస్తోంది. జీవీఎంసీ పరిధిలోని అన్ని జోన్లకు టార్గెట్స్ ఇచ్చినట్టు తెలుస్తోంది. మూడు 'పెద' తలకాయలు మాత్రం జోనల్ వారీగా ఇంజనీర్లకు, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి టార్గెట్స్ ఫిక్స్ చేసి.. వారి నుంచి ముక్కు పిండి మరీ వసూలు చేసినట్టు విశ్వసనీయ సమాచారం. ఒక్క ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ) నుంచి దాదాపు రూ.రెండు లక్షలు, టౌన్ప్లానింగ్ నుంచి ఒక్కొక్క ఏసీపీ నుంచి రూ.నాలుగు నుంచి ఐదు లక్షల చొప్పున వసూలు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జీవీఎంసీలో ఈ వసూళ్ళ పర్వం హాట్ టాపిక్గా మారినట్టు తెలుస్తోంది.

### యాత్రకు 43 మంది భర్తలూ.. సయ్యాట!

పేరుకు మాత్రమే ఆధ్యాయన యాత్ర... వెళ్లేది మాత్రం విహారానికేనట. ఎందుకంటే.. ఆధ్యాయన యాత్రకైతే 'గ్రేటర్' సభ్యులు మాత్రమే వెళ్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ... జీవీఎంసీ సొమ్ములతో... 'గ్రేటర్' మహిళా కార్పొరేటర్లతో పాటు వారి భర్తలూ కూడా వెళ్లినట్టు ప్రచారం జరుగుతోంది. ఢిల్లీ, చండీఘర్, సిమ్లా, మనాలి, ఆగ్రా మునిసిపల్ కార్పొరేషన్లలో పర్యటించేందుకు 84 మంది కార్పొరేటర్లు, 43 మంది మహిళా కార్పొరేటర్ల భర్తలు, బంధువులతో పాటు మరో 13 మంది అధికారులు, సిబ్బంది కలిపి మొత్తం 140 మంది ఈ యాత్రకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా, ఈ అధ్యాయన యాత్రను మాత్రం సీపీఎంతో పాటు జనసేనకు చెందిన కార్పొరేటర్లు బహిష్కరించారు. తమకు యాత్రకు కేటాయించిన సొమ్ములను వార్డుకు కేటాయిస్తే... ఆయా వార్డుల్లో అభివృద్ధి పనులు చేసుకుంటామని యాత్రకు వెళ్ళని కార్పొరేటర్లు వివరిస్తున్నారు.

## సంక్షేమ పథకాలను ఉచితాలతో పోల్చరాదు

7వ పేజీ తరువాయి

అని ఆయన వివరించారు. చట్టాలు రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నాయా? లేవా? అన్నది మాత్రం కోర్టులు చూడాల్సి వుంటోందని విజయసాయిరెడ్డి చెప్పారు. ఇదిలా వుండగా రాష్ట్రాలు అప్పులు మితిమీరి చేస్తున్నాయన్న వాదనను ఆయన కొట్టిపారేశారు. రాష్ట్రాలు కొన్ని నిబంధనలకు లోబడి మాత్రమే అప్పులు తేగలవని చెప్పారు. ఫిజికల్ రెస్పాన్స్ బిలిటీ అంటే బడ్జెట్ మేనేజ్మెంట్ యాక్ట్ను అనుసరించి మాత్రమే రాష్ట్రాలు అప్పులు చేయగలవని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఒక దేశంగా ఉన్న శ్రీలంకతో రాష్ట్రాలను పోల్చడం చాలా తప్పుడు విధానమని విజయసాయిరెడ్డి వివరించారు. ఇక కేంద్రం కూడా అప్పులు చేస్తోందని ఆయన చెబుతూ, స్థూల జాతీయ ఆదాయంలో ఏకంగా అరవై శాతం పైగా అప్పులు చేసిన కేంద్రం విషయం కూడా ఇక్కడ చర్చించాల్సిన అంశమేనని ఆయన పేర్కొన్నారు.

## బీమా జ్యూయలర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

అల్లిపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త



రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చు అని సమాజానికి సేవ చేసిన ప్రతి ఫలం లభిస్తుంది అని బీమా జ్యువెలర్స్ సంస్థ బ్రాంచ్ మేనేజర్ ఐవిపి కృష్ణ భాస్కర్ పిఆర్ఓ వి.హరిహరన్ చెప్పారు అన్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆశీలమెట్ట వద్ద ఉన్న బీమా జ్యూయలర్స్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐవిపి కృష్ణ భాస్కర్, వి హరిహరన మాట్లాడుతూ రక్తదాన ఆవశ్యకత వివరించారు. సమాజంలో రక్తం కొరత ఎక్కువగా ఉంది అన్నారు. కరోనా లాక్ డౌన్ తర్వాత రక్తం కొరత మరింత పెరిగింది. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ శిబిరంలో 30 మంది సిబ్బంది రక్తదానం చేయగా లైఫ్ స్టేల్ బ్లడ్ బ్యాంక్ సహాయ సహకారాలు అందించింది.

## కృష్ణా కాలేజ్ అధ్యాపకులు డా.చాడా శాస్త్రికి ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక



అల్లిపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త

డాక్టర్ వివిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో భౌతిక శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ చాడా శాస్త్రి ని జిల్లాస్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజని నుండి ప్రశంసాపత్రంను పొందారు. డాక్టర్ చాడా శాస్త్రి సుధీర్ఘకాలం నుంచి విద్యారంగానికి సేవలందిస్తూ ఉన్నారు. 1990లో జూనియర్ లెక్చరర్గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి సదరు 12 సంవత్సరాలు వివిధ ప్రదేశాలలో పని చేసారు. 2004 నుంచి డిగ్రీ కళాశాల లెక్చరర్ గా సుమారు 18 సంవత్సరాలు పని చేస్తున్నారు. అనేక మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ వారి అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న నిత్యకృషివలుడు డా.శాస్త్రి ప్రస్తుతం కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్గా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్గా ఫిజిక్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా వివిధ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ పి లత, కళాశాల స్టాఫ్క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి,డాక్టర్ పి ఉమామహేశ్వరరావు, ఇతర అధ్యాపకులు అభినందించారు.

## ఈజ్ ఆఫ్ డూయింగ్లో దేశ వ్యాప్తంగా ఏపీ టాప్

7వ పేజీ తరువాయి

పరిశ్రమలి న్న ప్రోత్సహిస్తున్నామని, గతంలో లేని ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ ను క్లియర్ చేశామన్నారు. లక్ష ఎంఎస్ఎంఈలుంటే 10 లక్షల ఉద్యోగాలుండేవని వివరించారు. ఏటీసీ టైర్ల కంపెనీ కూడా మరో 81 కోట్ల రూపాయలతో రెండో దశ పనులు చేపట్టిందన్నారు. ఎగుమతుల్ని కూడా ప్రోత్సహించేందుకు చూస్తున్నామని, ఇప్పటివరకూ ఆరు పోర్టులుంటే ఈ మూడేళ్ళలో మరో మూడింటిని ఏర్పాటుచేయిస్తున్నామన్నారు. 9 ఫిషింగ్ హార్బర్ల ద్వారా 19. 3 బిలియన్ డార్ల, ఎగుమతుల్ని సాధించగలిగామన్నారు. తీరంలో ప్రతి 50 కి.మీ దూరంలో పోర్టు గాని, హార్బర్ గానీ ఉండేలా చూస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఏపీలో విశాఖ-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు, చెన్నై-బెంగుళూరు కారిడార్లకు మనవద్దే అనుసంధానం ఉందని వివరించారు. పరిశ్రమలన్నీ ఏపీవైపే చూస్తున్నాయని, గతంలో ఎవరికీ తెలియని, ఎవరూ ముందుకురాని, ఎవర్నీ ప్రోత్సహించని విధంగా ఉండేదని, ఇప్పుడు కడప జిల్లా బద్వేలులో సెంచరీ ప్లైవుడ్ కంపెనీ ప్రారంభం కానుందని, శ్రీ సిమెంట్, ఆదిత్యా బిర్లా వంటి వారు గతంలో ముఖ్యమంత్రుల్లో కలవలేదని, ఇప్పుడు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సీఎంతో కలిసి చర్చించారని గుర్తు చేశారు. వారు తమ ప్రతిపాదనల్ని సీఎం దృష్టికి తీసుకువచ్చారన్నారు. విశాఖలో వచ్చే నెలల్లో ఆదానీ డేటా సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తామన్నారు. రాష్ట్రం పారి శ్రామికీకరణ దిశగా అడుగులు వేయాలంటే ప్రభుత్వానికి, కలెక్టర్లు, మంత్రులకు అన్ని వర్గాలూ సహకరించాలని కోరారు. గడచిన మూడేళ్ళలో రూ.1463 కోట్ల మొతా న్ని ఎంఎస్ఎంఈలకు ఇచ్చామన్నారు. ఎగుమతుల విషయంలోనూ ప్రగతిసాధించామని, మూడు పోర్టులు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభిస్తే ఏపీ నుంచే 10శాతం ఎగుమతులు తీసుకొచ్చే విధంగా అడుగులు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని జగన్ పేర్కొన్నారు. పారిశ్రామిక వేత్తలకు తాము కూడా అండగా ఉంటామన్నారు. చిన్న చిన్న సమస్యలుంటే తక్షణమే పరిష్కరించుకోవాలన్నారు. 15 నెలల్లోనే ఏటీసీ టైర్ల కంపెనీ ఉత్పత్తిని ప్రారంభించడం అభినందనీయమని జగన్ కొనియాడారు. కంపెనీ ప్రతినిధులు కూడా తాము సాధించిన విజయాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. రెండో దశ పనులు ఆగస్టు నాటికి పూర్తి అవుతాయని కంపెనీ ప్రతినిధులు వివరించారు. కార్య క్రమంలో డిప్యూటీ సీఎంలు బూడి ముత్యాలనాయుడు, రాజన్న దొర, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్, ఎంపీలు సత్యవతి, ఎంవివి సత్యనారాయణ, యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## లాసన్స్ బే పార్కు కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టండి

7వపేజీ తరువాయి

వ్యక్తంచేశారు. సంబంధిత అధికారులపైనా మండిపడ్డారు. తక్షణమే బాధ్యుడైన కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని, ఆయనకు బిల్లులేవీ చెల్లించొద్దని అమృత్ జేడీ విజయ భారతి, జోనల్ కమిషనర్ శివకుమార్‌ను ఆదేశించారు. గత ఐదు సంవత్సరాల నుంచి పార్కులపై దృష్టి సారించనందున సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తంచేశారు. నగరంలో ఉన్న ప్రతి పార్కులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తూ ఎప్పటికప్పుడు అధికారులు పార్కులను సందర్శించాలని ఆదేశించారు.

## అందరి కోసం.. అందరి వికాసం

### కేంద్ర విదేశీ వ్యవహారాలు, పార్లమెంట్ వ్యవహారాల సహాయ మంత్రి వి.మురళీధరన్

ప్రభాతవార్త, విశాఖపట్నం



విద్యా, నైపుణ్యాభివృద్ధితో నేటి యువత భవిష్యత్‌లో భారత దేశాన్ని అగ్రరాజ్యంగా నిలిపేందుకు కృషి చేయాలని కేంద్ర విదేశీ వ్యవహారాలు, పార్లమెంట్ వ్యవహారాల సహాయమంత్రి వి. మురళీధరన్ అన్నారు. మంగళవారం స్థానిక పోర్టు కళావాణి స్టేడియంలో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ముఖాముఖీ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళీధరన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత 8 సంవత్సరాలుగా అనేక పథకాలను ప్రతి పేదవానికి చేరేలా కృషి చేస్తున్నదని తెలిపారు. యువతకు శిక్షణ నిచ్చి నైపుణ్యాభివృద్ధి, వనరులు మంచి వాతావరణం కల్పించేందుకు అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. ఈపథకాల ద్వారా యువత వ్యాపార వేత్తలుగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఇతర దేశాలతో ఉన్న సహృద స్నేహ సంబంధాల వల్ల కోవిడ్ సమయంలో ఉక్రెయిన్ యుద్ధ సమయంలో వేలాది మంది విద్యార్థుళు ఇతర దేశంలో ఇబ్బందులు పడుతున్న సమయంలో వారిని స్వదేశానికి తీసుకువచ్చామన్నారు. కొన్ని సమయాల్లో భార తదేశానికి సంబంధించిన మత్స్యకారులు శ్రీలంక తదితర దేశాల్లో జలమార్గం ద్వారా ప్రవేశించినప్పుడు అదే విధంగా ఇతర దేశాల జైళ్ళలో ఉన్న అనేక మంది భారతీయలను స్వదేశానికి తీసుకురావడం జరిగిందన్నారు. భారత దేశం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యను ప్రపంచానికి పరిచయం చేయడం జరిగిందన్నారు. ప్రపంచ వాణిజ్య రంగంలో సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చేపట్టి రాబోయే 25 సంవత్సరాల్లో ప్రపంచంలో భారతదేశం అగ్రగామి దేశంగా నిలపాలని అందుకు యువత నడుంబిగించాలని కోరారు. కోవిడ్ సమయంలో ఎవరు తిండిలేక చనిపోకూడదని ఉద్దేశ్యంతో ప్రతినెల రెండు సార్లు ఒక్కొక్కరికా 5 కేజీల బియ్యం వంతున కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిందన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ సురక్షిత మంచినీటిని అందించే ఉద్దేశ్యంతో జలజీవన మిషన్ ప్రారంభించామని తెలిపారు. మహిళల పాత్ర దేశాభివృద్ధిలో అగ్రభాగంలో ఉన్నదని, ప్రతి తల్లి, చెల్లికి సమాన అవకాశాలు ఇవ్వాలని అప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని, భూసార పరిరక్షణ కోసం రికార్డులను రైతులకు అందించామన్నారు. ఏడాదిలో మూడు పర్యాయాలు రూ.2000వేలు నేరుగా రైతుల ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. వీధి వ్యాపారాలు చేసుకునే వారికి పెట్టుబడిగా పది వేల రూపాయలు రెండు సారి 20వేల రూపాయలు, మూడవ సారి 50వేల రూపాయలు మంజూరు చేశామన్నారు. రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు పూర్తిచేసుకున్న సందర్భంగా అనేక విజయాలు కేంద్ర ప్రభుత్వం సాధించిందని, ఇంకా సాధించాల్సింది ఏంతో ఉందన్నారు. ప్రతి పేద వానికి సేవ చేయడం ప్రధానమంత్రి భాద్యత అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. గతంలో గ్రామీణ ప్రాంత ఇళ్ళలో 30శాతం మరుగుదొడ్లు ఉండేవని, నేడు 98 శాతం ప్రజలు నిర్మించుకున్నారన్నారు. ఎమ్మెల్సీ పీవీ మాధవ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి విద్యుత్, గ్యాస్, మంచినీరు అందించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదన్నారు. బహిరంగ మలవిసర్జన వద్దు ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలనే ఉద్దేశ్యంతో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అంతకు ముందు కేంద్రప్రభుత్వ పథకాలైన పిఎం అవాస్‌యోజన, పిఎం కిసాన్ సమన్నిది, పిఎం ఉజ్వల యోజన, పోషణ్ అభియాన్, మాతృవందన యోజన, స్వచ్ఛభారత్ మిషన్, జలజీవన్ మిషన్, పిఎం స్వానిధి, ఒన నేషన్- వన్‌రేష్ కార్డు, పిఎం గరీబ్‌కళ్యాణ్ అన్నా యోజనా, ఆయూష్‌మాన్ భారత్ ప్రధాన్‌మంత్రి, జన్‌ఆరోగ్య యోజన తదితర పథకాల లబ్ధిదారులతో ముఖాముఖిగా కేంద్రమంత్రి సంభాషించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తాము పథకాల కారణంగా ఏవిధంగా లబ్ధి పొందిందీ మంత్రికి వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ బెందాళం లక్ష్మీపతి, వైద్య ఆరోగ్య శాఖాధికారి కె.విజయలక్ష్మి, ఎస్‌టి కమిషన్ మెంబరు లిల్లీ వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఓఎల్‌ఈడీ ప్యానెల్‌తో సోనీ బ్రావియా

అల్లిపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త

సోనీ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్‌నేటివ్ ప్రొసెసర్ ఎక్స్ఆర్ ద్వారా ఆధారితమైన కొత్త ఓఎల్‌ఈడీ ప్యానలుతో బ్రావియా ఎక్స్ఆర్ మాస్టర్‌ఏ కే శ్రేణి ఏ 95కే ఓఎల్‌ఈడీ ని ప్రకటించింది. అవార్డు గెలుచుకున్న ఈ ఓఎల్‌ఈడీ టీవీ కొత్త మెరుగైన సాంకేతికతను పరిచయం చేసింది ఇది ఉత్తమమైన అత్యంత లీనమయ్యే వీక్షణ అనుభవాలను అందించడంలో సహాయపడుతుంది. సృష్టికర్త యొక్క నిజమైన ఉద్దేశ్యాన్ని వ్తావికంగా అందిస్తుంది. మానవ మెదడులాగా ఆలోచించే తెలివైన కాంగ్ నెటివ్ ప్రొసెసర్ ఎక్స్ ఆర్ డ్రిల్ చేసి కదిలించివేసే ఇంకా చుట్టూ ఉన్న ప్రపంచంలాగే ఇంకా చుట్టూ ఉన్న ప్రపంచంలాగానే అనిపించే అనుభవంలో పూర్తిగా నిమగ్నుల్ని చేస్తుంది. ఈ శ్రేణిలో అత్యుత్తమ అల్ట్రారియలిస్టిక్ పిక్చర్ క్వాలిటీతోపాటు, వాస్తవికమైన కాంట్రాస్ట్‌తో నిండి ఉంది సోని ఇండియా నుంచి వచ్చిన కాంగ్‌నెటివ్ ప్రొసెసర్ ఎక్స్ ఆర్ కొత్త ఇంట్లో వినోదాన్ని అనుకూలీకరించే మెరుగుపరిచే కొత్త ఫీచర్‌లను కలిగి ఉందని సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

## నైపుణ్యాలతో యువతను సుసంపన్నం చేయాలి

### పాఠశాల స్థాయి నుంచి స్కిల్ డెవలప్‌మెంట్ భాగం కావాలి : ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

ఏయూ, ఆగస్టు 16, ప్రభాతవార్త



నైపుణ్యాలతో యువతను సుసంపన్నం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ రసాయన శాస్త్ర విభాగం సమావేశ మందిరంలో ఏయూ, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఎన్‌సిఇఆర్‌టి సంయుక్తంగా నేషనల్ కరికులం ఫ్రేమ్‌వర్క్ అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి నైపుణ్యాలు, క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేటి సమాజం మార్కులు కొలమానంగా మరిపోయిందని అభ్యసనంలో ఆనందం పొందే విధానం ఉండాలన్నారు. సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య టి వి కట్టిమని మాట్లాడుతూ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని విద్యార్థికి ఉపయుక్తంగా ఉండాలన్నారు. సమాజం కేంద్రంగా చేసుకునే విద్యను అందించాలన్నారు. ఆర్ఐఇ, ఎన్‌సిఇఆర్ టి మైసూరు ప్రిన్సిపాల్ ఆచార్య వై.శ్రీకాంత్, మాట్లాడుతూ విద్యలో నాణ్యతపెంపొందించం ఎంతో ప్రధానమన్నారు. గ్లోబల్ సిటిజన్స్‌గా నేటి తరాన్ని తయారు చేయాలని దీనికి అవసరమైన నైపుణ్యాలు, సామర్ధ్యాలు వారిలో పెంపొందించడం అవసరమన్నారు. వొకేషనల్ ఎడ్యుకేషన్ ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. పాఠశాల స్థాయి నుంచి మల్టీ డిసిప్లీనరీ విధానం అమలులోకి వచ్చిందన్నారు. విద్యాభారతి నేషనల్ ప్రెసిడెంట్ డి రామక్రిష్ణారావు మాట్లాడుతూ 2030నాటికి అందరికీ నాణ్యమైన విద్య అందించడం దీని లక్ష్యమన్నారు. దేశంలో 1.5కోట్ల మంది అధ్యాపకులకు నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. దేశ వ్యాప్తంగా 40కోట్ల మంది విద్యార్థులు ఉన్నారన్నారు.భారత్ ను గ్లోబల్ సూపర్ పవర్‌గా నిలిపే విద్య నేటి తరానికి అందించడం అవసరమన్నారు. ఈకార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, మాజీ వీసీలు ఆచార్య పి జార్జి విక్టర్ జి నాగేశ్వరరావు, ఆర్ సుదర్శన రావు, కె రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## 21న చిల్డ్రన్ థియేటర్‌లో కూచిపూడి నృత్య ప్రదర్శన

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

స్థానిక సిరిపురం చిల్డ్రన్ అరేనా (థియేటర్) నందు కూచిపూడి నాట్య సమర్పణ వారి ఆధ్వర్యంలో 21వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు పచవ శ్రీనివాసులు, రత్నకుమారి కుమార్తె కుమారి పచవ శ్రీవర్ష కూచిపూడి నృత్య ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. శ్రీవర్ష ఆమె గురువు కళారత్న బాల కొండలరావు సమక్షంలో కూచిపూడి నాట్యానికి సంబంధించిన అనేక రకాల నృత్య భంగిమలు ప్రదర్శిస్తారు. ఆమె కూచినృత్య ప్రదర్శనను గణేష స్తుతి, సరస్వతి స్తుతి లక్ష్మీ స్తుతి పరావళ్తి శ్రోతాలతో ఆరంభించి ఒక్కొక్క నాట్య విన్యాసాన్ని నృత్యకారిణి ప్రదర్శిస్తారు.

17-08Pg7exHNWMJQE:Layout 1 8/17/22 12:22 AM Page 1



### లక్ష్యసాధనలో వైఫల్యాన్ని ఒప్పుకోకుండా

# కొత్తవి చెబితే విశ్వసనీయత ఏముంటుంది?

- గతంలో ఇచ్చిన ఏ వాగ్దానాన్ని ప్రధాని మోడీ నెరవేర్చలేదు: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా నిర్దేశిం చుకున్న లక్ష్యాలను సాధించడానికి కావాల్సిన చిత్తశుద్ధి ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేదని మంత్రి కె.తారకరామారావు ఎద్దేవా చేశారు. ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ 2047 సంవత్సరం నాటికి సాధించాల్సిన కొత్త లక్ష్యాలపై మాట్లాడారన్నారు. అవి వినడానికి ఎంతో బాగున్నాయన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేసిన వాగ్దా నాల్లో ఏ ఒక్కటి నెరవేరలేదన్న సంగతిని మోడీ ఇప్పటికైనా గుర్తించాలని కెసిఆర్ ట్విట్టర్లో సూచించారు. 2022 నాటికి దేశ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని, 2014లో చేసిన వాగ్దానం ఏమైందన్నారు. 2022 నాటికి ప్రతి ఇంటికి సురక్షిత తాగు నీరు, కరెంటు, టాయిలెట్ కల్పిస్తామని 2014లో ఇచ్చిన హామీ మరిచిపోయారన్నారు. 2022 మన దేశ ఆర్థిక వ్యవస్థను ఐదు ట్రిలియన్ డార్లర్లుగా 2018లో హామి ఇచ్చా రన్నారు. 2022 నాటికి ప్రతి ఒక్క భారతీయుడికి ఇల్లు కట్టిస్తామని అది కూడా 2018లో హామి ఇచ్చి మరిచిపోయారన్నారు. వీటిలో ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా ప్రధాని నెరవేర్చలేదన్నారు. లక్ష్యసాధనలో ఎదురైన వైఫల్యాన్ని ఒప్పుకోకుండా కొత్త వాటి గురించి చెపితే విశ్వసీయత ఏముంటుందన్నారు.

# మరణించిన రైతు కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి

### జాతీయ రైతు సంఘం కార్యకర్త విమల్‌కుమార్ కుటుంబానికి రూ.10 లక్షల సాయం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతుల పట్ల తన అభిమానం, ప్రేమను మరోసారి చాటుకున్నారు. మరణించిన రైతు కుటుంబానికి అండగా నిలిచారు. నేనున్నానంటూ సాయం అందించారు. వివిధ రాష్ట్రాల నుండి ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి అనంతరం హైదరాబాద్ వచ్చిన జాతీయ రైతు సంఘం కార్యకర్త విమల్ కుమార్ గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి విమల్‌కుమార్ మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ నేపథ్యంలో జాతీయ రైతు సమాఖ్య కర్నాటక రాష్ట్ర అధ్యక్షులు శాంతకుమార్ అధ్యక్షతన మైసూరులో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ రైతు బంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ఆకుటుంబానికి సాయం చేసేలా చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని రైతాంగానికి ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ లాంటి పథకాలు రైతులకు ఉపయోగపడుతున్నాయని, వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాయని తెలిపారు. తెలంగాణ పథకాల గురించి తెలుసుకున్న కర్నాటక రైతాంగం తమ రాష్ట్రంలో కూడా ఇటువంటి పథకాలు కావాలని అమలు చేస్తే బావుంటుందని అభిప్రాయం



వ్యక్తం చేశారు. తదనంతరం 10 లక్షల రూపాయలను విమల్ కుమార్ కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దక్షిణ భారత రైతు సంఘాల అధ్యక్షులు కోటపాటి నరసింహనాయుడు, తెలంగాణ రైతు బంధు సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరావు, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్‌ఎంసిలో ఘనంగా కవి సమ్మేళనం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలు భావి తరాల వారికి స్ఫూర్తి నిస్తాయని అదనపు కమిషనర్ శృతి ఓజా అన్నారు. స్వాతంత్ర్యం సాధించుకుని 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని అదనపు కమిషనర్ శృతి ఓజా ప్రారంభించారు. జాతిపిత మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో కవులు, కళాకారులు, రచయితలు ప్రజలను చైతన్యం కల్పించడంలో వారి పాత్ర అమోఘం అన్నారు. జానపద కళారూపాలు ప్రదర్శన, కవి సమ్మేళనం స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల్లో మరింత శోభనిస్తున్నాయనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా దేశభక్తి ఉప్పొంగేలా, మువ్వెన్నల జెండా గొప్పతనం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కవితా రూపంలో తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో కవులు తమ కవితల ద్వారా ఆకట్టుకునేలా తమ సాహిత్యం ద్వారా సందేశాన్ని అందించారు. ఈ కవి సమ్మేళనంలో వెంకటేశ్వర్లు, డా.రాఖేష్ భవాన్ని, నరేందర్, పద్మకుమారి, అంతియాబ్‌ఐజాస్, నహీద్, సవిత సోని, షకీల్, షానవాజ్, ధర్మేందర్, ఖైతరాబాద్ ఎస్ఈ రత్నాకర్, గాజుల రామారం డిసి ప్రశాంతి, నవీద్ జాఫర్, వాలి హరియాన, ఉమాదేవి, రమణమ్మ, లక్ష్మణాచార్యులు పాల్గొన్నారు. కవి సమ్మేళనం అనంతనం పాల్గొన్న కవులకు ఈఎన్‌సి జియాఉద్దిన్, సిసిపి దేవేందర్‌రెడ్డి, సిపిఆర్ఓ మహ్మద్ ముర్తుజా, పిఆర్ఓ పద్మ కవులను సత్కరించారు.

# కనీస మద్దతు ధరలపై 22న కేంద్ర కమిటీ తొలి భేటీ

- పంటల సరళి, పెట్టుబడుల ప్రస్తావన
- తెలంగాణ నుండి ఎవరికీ కల్పించని ప్రాతినిధ్యం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సాగవుతున్న వివిధ వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఈ నెల 22వ తేదీన తొలిసారిగా భేటీ కానుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతు సంఘాల నేతలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవడ సాయ ఆర్థిక వేత్తలు ఈ కమిటీలో ఉన్నారు. మొత్తంగా వివిధ రాష్ట్రాల నుండి 29 మంది ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. తొలిసారిగా భేటీ అవుతున్న ఈ కమిటీ తొలుత పరిచయ కార్యక్రమం అనంతరం వివిధ రాష్ట్రాల్లో పంటల సరళి, సాగు నిమిత్తం అయ్యే పెట్టుబడి వ్యయం వంటి అంశాలపై చర్చించనుంది. అంతేకాకుండా కనీస మద్దతు ధరలతోపాటు, జీరో బడ్జెట్ వ్యవసాయం, పంటల మార్పిడి వంటి అంశాలు గూర్చి ప్రస్తావనకు రానుంది. ఇప్పటికే కనీస మద్దతు ధర విషయమై మూడు విధి విధానాలను రూపొందించింది. వ్యవస్థను మరింత ప్రభావవంతంగా, పారదర్శకంగా చేయడం ద్వారా కనీస మద్దతు ధరను అందుబాటులో ఉంచడానికి సూచనలు చేయనుంది. కమిషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్ అండ్ ప్రైసెస్‌కు మరింత స్వయం ప్రతిపత్తి కల్పించేందుకు సూచనలు చేయనుంది. అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసే అంశాలపై కూడా ఈ కమిటీ సలహాలు ఇవ్వనుండి. అలాగే ప్రకృతి వ్యవసాయం, పంటల మార్పిడికి కూడా సలహాలు, సూచనలను కేంద్రానికి ఈ కమిటీ సిఫార్సులను చేయనుంది. కాగా ఈ కమిటీ ఛైర్మన్‌గా కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ వ్యవహరిస్తారు. సభ్యులుగా నీతి ఆయోగ్‌కు చెందిన రమేశ్, ఆర్థిక వేత్త సిఎస్‌సి శేఖర్, రైతు భరత్ భుషణ్ త్యాగి, ఎస్‌కెఎంకు చెందిన ముగ్గురు సభ్యులు ఉన్నారు. అలాగే మరికొంత మంది నిపుణులు కమిటీలో భాగస్వామ్యంగా కలిగి ఉన్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులుగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, సిక్కిం, ఒడిశా నుండి అడిషనల్ చీఫ్ సెక్రటరీలు ఈ కమిటీలో ఉన్నారు. అయితే ఈ కమిటీలో తెలంగాణకు మాత్రం స్థానం కల్పించ లేదు.

### పంద్రాగస్టు రోజున
## టి24 టిక్కెట్లకు విశేష ఆదరణ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పంద్రాగస్టు రోజున రాయితీ కల్పించిన టి24 టిక్కెట్టును జంట నగరాల ప్రయాణికులు భారీగా వినియోగించుకున్నారు. రూ.120 ఉన్న టి24 టిక్కెట్టు ధరను ఆగస్టు 15న రూ.75కు తగ్గించడంతో భాగ్యనగరంలో అత్యధికంగా వినియోగించుకోవడం కొసమెరుపు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండి విసి సజ్జనార్ మాట్లాడుతూ టి24 టిక్కెట్టు ధరను 15న తగ్గించడంతో హైదరాబాద్ రీజియన్లో 17,204, సికింద్రాబాద్ రీజియన్లో 15,829 మంది ప్రయాణికులు ఎక్కువ మొత్తంలో వినియోగించుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. టి24 టిక్కెట్టు ద్వారా రోజు ఆసాంతం సిటీలో ఎక్కడి నుంచి ఎక్కడికయినా ప్రయాణించే సౌలభ్యం ఉందనీ, ఈ టిక్కెట్టును కొనుగోలు చేసి సిటీ బస్సుల్లో తిరగడం ద్వారా ప్రయాణికుల ఖర్చు ఆదా అవుతుందని చెప్పారు. కాగా, జెబిఎస్‌ను సంస్థ వైస్ ఛైర్మన్, ఎండి విసి సజ్జనార్ మంగళవారం సందర్శించారు. జెబిఎస్‌లో సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశం మనకు ఏమి ఇచ్చింది అనే ఆలోచన చేయకుండా మనం దేశానికి ఎంత మేర సేవ చేయగలుగుతామనే భావనతో వ్యవహరిస్తే స్ఫూర్తివంతంగా ఉంటుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో రేవంత్‌పై చర్చ

### క్షమాపణలు చెప్పడం..
### పార్టీ వీడొద్దంటూ విడియో

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై నేతలు తీవ్రస్థాయిలో చర్చించుకుంటున్నారు. ఎప్పుడు ఫైర్‌గా ఉండే రేవంత్‌రెడ్డి ఇప్పుడు వీడియోలలో మాట్లాడుతున్న తీరును గమనించిన నేతలు రేవంత్ మెత్తపడ్డారు అంటూ వ్యాఖ్యానించుకుంటున్నారు. ఆగ్రహం, దూకుడుగా వ్యవహరించే రేవంత్‌రెడ్డి ఇటీవల కాలంలో ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి క్షమాపణలు చెప్పడం పార్టీలో మొదట చర్చనీయాశంగా మారిం ది. ఆ తరువాత పార్టీలో ఎవరు పోయినా పర్వాలేదు, ఏమీ కాదూ అంటూ వ్యాఖ్యలు చేసి తాజాగా ఎవరు వెళ్లవద్దంటూ వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ నేత లు ఎవరూ ప్రలోభాలు, ఒత్తిళ్లకు లోను కావద్దని అంటూ వ్యాఖ్యలు చేసి, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అంటున్నారు. క్యాడర్, లీడర్లలో నమ్మ కా న్ని కలిగించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దాదాపు నేతలు బుజ్జ గిం చే ప్రయత్నం రేవంత్ చేస్తుండడంచూసి నేతలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

### ఆధునిక భారత నిర్మాణంలో వాజ్‌పాయ్ పాత్ర అమోఘం: గవర్నర్ హరిచందన్

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునీక భారత నిర్మాణంలో భారత రత్న ,దివంగత మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పాయ్ నిర్వహించిన పాత్ర ఆమోఘమని ఏపీ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. వాజ్‌పాయ్ వర్ధంతి సందర్భంగా రాజ్‌భవన్ ఆవరణలోని ఆయన చిత్రపటానికి ఏపీ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత దేశాన్ని వాజపాయ్ ఎంతగానో అభివృద్ధి చేసారన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయిలో రహదారుల నిర్మాణానికి వాజ్‌పాయ్ అత్యంత గుర్తింపును పొందారన్నారు. దేశంలోని నాలుగు మెట్రోపాలిటిన్ నగరాలు, ప్రధాన నగరాలను కలుపుతూ స్వర్ణచతుర్భుజి జాతీయ రహదారు ఏరా ్పటు చేసి, వాటిని గ్రామీణ ప్రాంత రహదారులు ఏర్పాటు చేసి. వాటిని గ్రామీణ రహదారులతో సైతం అనుసంధానం చేసారన్నారు. జనతా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా అమెరికా, రష్యాలతో స్నేహాన్ని కలిగి ఉండటం ఆయన రాజనీతిజ్ఞతకు నిదర్శనమని కొనియాడారు. ఓడిషాలో 1972 నుంచి వాజ్‌పాయ్ మృతి చెందే వరకు పార్టీ అధ్యక్షుడిగా, మంత్రిగా, వివిధ హోదాల్లో ఆయన నాయకత్వంలో పని చేసే భాగ్యం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాశ్, ఉప కార్యదర్శి సన్యాసిరావులు పాల్గొన్నారు.



### తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వసామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 108.08 | 2,14,419 | 1,76,492 |
| నారాయణపూర్ | 37.64 | 33.08 | 1,88,249 | 1,69,080 |
| ఉజ్జయిని | 117.24 | 117.24 | 42,000 | 65,156 |
| జూరాల | 9.66 | 8.22 | 3,04,082 | 2,98,943 |
| తుంగభద్ర | 105.86 | 104.22 | 84,608 | 79,032 |
| శ్రీశైలం | 215.81 | 212.44 | 4,36,820 | 4,47,961 |
| నాగార్జునసాగర్ | 312.05 | 302.32 | 3,75,316 | 3,38,586 |
| పులిచింతల | 45.77 | 36.77 | 2,88,834 | 2,84,466 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 98.89 | 30,479 | 29,014 |
| సింగూరు | 29.91 | 28.56 | 2,824 | 590 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 2,430 | 2,430 |
| శ్రీరామసాగర్ | 90.31 | 80.66 | 44,871 | 38,865 |
| మధ్యమానేరు | 27.50 | 20.39 | 1,368 | 153 |
| దిగువ మానేరు | 24.07 | 20.23 | 5,605 | 8,337 |
| కడెం | 7.60 | 5.79 | 7,748 | 5,550 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 16.21 | 40,874 | 24,359 |

# లలితా వారి డైమండ్ జ్యుయెలరీ ఎగ్జిబిషన్

**హైదరాబాద్-ప్రభాతవార్త:** వజ్రాలు గనుల నుంచి చాలా దూరం ప్రయాణించి విక్రయానికి వస్తాయి. వాటిలో అద్భుతమైన, అందమైన వజ్రాలను మీరు సులభంగా ఎంచుకోవడం కోసం లలితా జ్యుయెలరీ ప్రత్యేకమైన డైమండ్ జ్యువెల్లరి ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తోంది. దీని ద్వారా అరుదైన, అద్భుతమైన, అందమైన వజ్రాభరణాలను అతి తక్కువ ధరకు అందిస్తోంది. ఇది సరైన, గొప్ప అవకాశం. మహోన్నతమైన ఈ గొప్ప మరియు మెరిసే డైమండ్ జ్యుయెలరీ ఎగ్జిబిషన్ లలితా జ్యువెల్లరి, సోమాజిగూడ షోరూంలో మొదలైంది. ఈనెల (ఆగస్టు) 11 నుంచి 22వ తేదీ వరకు జరుగనుంది. ప్రపంచవ్యాప్తంగా సేకరించిన అరుదైన, అందమైన నగలు ఈ ప్రదర్శనలో నెలకొన్నాయి. విశేషం ఏంటంటే, వ జ్రాభరణాలు క్యారెట్‌కు మార్కెట్ కంటే అతి తక్కువ ధరకు ఇక్కడ లభిస్తాయి. అంతేకాకుండా వీ.ఏ ఛార్జీలలోనూ ప్రత్యేక తగ్గింపు కలదు. ఇక్కడ అతి చిన్న ఉంగరం నుంచి అతిపెద్ద నెక్లెస్ వరకు ఉన్నాయి. అలాగే, కమ్మలు బ్రేస్‌లెట్, గాజులు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. కళ్లను మిరమిట్లుగొలిపే ఈ





విస్తృతశ్రేణి నగల ప్రదర్శన హైదరా బాద్‌కే అతిపెద్ద మకుటంగా నిలుస్తోంది. ఈ వ జ్రాభరణాలకు అంతర్జాతీయ స్థాయి నాణ్యత సర్టిఫికెట్ కలదు. నాణ్యతలో లలితా జ్యుయెలరీ ఎక్కడా రాజీ పడలేదు. వజ్రాభరణాలు కొనేటప్పుడు కలర్ (రంగు) చాలా కీలకమైన అంశ్శం. లలితా జ్యువెల్లరి ఈ-ఎఫ్ కలర్ గ్రేడ్ వజ్రాలను మాత్రమే విక్రయిస్తుంది. అలాగే అన్నింటికీ వీవీఎస్ క్లారిటీ కలదు. అందువల్ల నాణ్యత 100 శాతం నిర్ధారణ అవుతుంది. (జీ-హెచ్ అనే నాణ్యత తక్కువైన కలర్ గ్రేడ్‌ను విక్రయించడం లేదు) అలాగే సులభమై బైబ్యాక్ పాలసీని లలితా జ్యువెల్లరి తమ ప్రియమైన వినియోగదారులకు కల్పిస్తోంది. వజ్రాభరణాలుగా మార్చుకునేందుకు 100 శాతం కలదు. బంగారంగా, నగదుగా అయితే 85 శాతం బైబ్యాక్ కలదు. అదనపు వివరాలకు 6-3-883, ఎస్‌బీఆర్ సౌక్, రాజీవ్ గాంధీ విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ, హైదరాబాద్ అనే చిరునామాలో లేదా ఫోన్ : 9133323016 నెంబరులో సంప్రదించవచ్చు.

# విమానాశ్రయంలో కన్నుల పండువగా జాతీయ గీతాలాపన

**శంషాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంత ర్జాతీయ విమానాశ్రయంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం జరిగింది. సిఐఎస్‌ఎఫ్ సిబ్బందితో పాటు రక్షా సిబ్బంది విమాన ప్రయా ణికులు మరియు విద్యార్థులు సామూహిక జాతీయ గీతాలాపన కార్య క్రమంలో పాల్గొన్నారు. మంగళవారం ఉదయం 11:30 గంటలకు జరిగిన కార్యక్రమంలో ఎయిర్‌పోర్టు సీఈవో ప్రదీప్ పనికర్ పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎయిర్‌పోర్టులోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. శంషాబాద్ పట్టణంలోని ఎస్ఆర్ డిజే స్కూల్ పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు అధ్యాపకులు జాతీయ గీతాలాపన చేశారు. అధికారులు విద్యార్థులు కలిసి స్వాతంత్ర సమరయోధుల పేర్లతో నినాదాలు చేశారు.



# ఉల్లాసంగా కొనసాగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బాపుపేట్ ప్రభుత్వ అభ్యుదయ ప్రాథమికోన్నత పాఠశాల 1979-80 సంవత్సరం 7వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం బాపుపేట్‌లో జరిగింది. ఆద్యంతం ఉల్లాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు అయిన నాలువల గంగారావు, పెరుక జలపతిరావు, తోట భూమయ్య, మూలస్తం చంద్రయ్య, దొమ్మాటి లక్ష్మీనారాయణ, దేవిశెట్టి రాజమౌళి, అటెండర్ అహమ్మద్ హుస్సేన్‌లను ఘనంగా సన్మానించారు. కోవిడ్ ఫ్రంట్ వర్కర్‌గా సేవలందించిన సిరిసిల్ల ఏఎస్ఐ వి.శ్రీనివాసాచారి, కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ వీరగోని శ్రీనివాస్, ఆర్ఎంపి దూల మల్లేశంలను సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అలాగే, పూర్వ విద్యార్థులు పాఠశాల రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సమాచార, పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ దేవిశెట్టి శ్రీనివాస్, లండన్‌లో స్థిరపడిన మురికి సురేష్, కొండ శ్రీనివాస్, ఎం.జ్ఞానేశ్వర్, జుట్టు రమేశ్, ఎం.దామోదర్, వి.శ్రీనివాస్, డి.మల్లేశం, నాగయ్య, ఓ.మల్లేశం, జి.అశోక్ రావు, ఆర్.శ్రీనివాస్, స్వర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్‌ఎఆర్‌ఎఫ్‌బిఆర్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం

- ఈ కేంద్రం ఏర్పాటుకు ప్రధాని ప్రత్యేక చొరవ
- జీనోమ్‌వ్యాలీలో ఐసిఎంఆర్‌ను సందర్శించిన కేంద్ర పర్యాటక మంత్రి కిషన్‌రెడ్డి



తుర్కపల్లి సమీపంలో జీనోలమ్‌వ్యాలీలో ఐసిఎంఆర్ సెంటర్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:** నగర సమీపంలో నేషనల్ ఎనిమల్ రిసోర్స్ ఫెసిలిటీ ఫర్ బయో మెడికల్ రీసెర్స్ సెంటర్ (ఐసిఎంఆర్-ఎన్ఎఆర్ఎఫ్‌బిఆర్) ఏర్పాటు అభినందనీయమని, హర్షించదగ్గ విషయమని, దీని ఏర్పాటుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 18నవంబరు 2015లోనే రిసెర్చ్ కేంద్రం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని 346కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టేందుకు మంత్రి మండలిలో ఆమోదం తెలిపారని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి సమీపంలో ఉన్న జీనమ్‌వాలీలోని ఆ ఐసిఎంఆర్ కేంద్రాన్ని కేంద్ర మంత్రి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దీని ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం వంద ఎకరాల స్థలాన్ని కేటాయించిందని అన్నారు.

ఐసిఎంఆర్-నేషనల్ యూనిమల్ రిసోర్స్ ఫెసిలిటి ఫర్ బయో మెడికల్ రీసర్చ్ నిర్మించటంపై జాతీయ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం సైతం హర్షం వ్యక్తం చేసిందని మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సుమారు 4లక్షల చ.అ.స్థలంలో నిర్మించబడ్డ పరిశోధన కేంద్రంలో, చిన్న జంతువులు (ఎలుకలు, చిట్టెఎలుకలు, గినియా పంది, కుందేలు) , పెద్ద జంతువులపై (కోతి, గొర్రెలు, మేక, కుక్క, పంది, గుర్రం) బయోమెడికల్ పరిశోధన కార్యకలాపాలు కొనసాగుతాయని అన్నారు. దీంతో పాటుగా వివిధ జాతుల ప్రయోగాత్మక జంతువుల కోసం అత్యాధునిక మౌలిక సదుపాయాలతో ప్రత్యేక భవనాలు నిర్మించబడినట్లు తెలిపారు. అంతే కాకుండ ఈ ఇన్స్టూట్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఇటిపి), మురుగునీరు నీటిశుద్ధి కర్మాగారాన్ని (ఎస్‌టిపి) కూడ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఇక్కడ ఎన్ఎఆర్ఎఫ్‌బిఆర్ క్యాంపస్‌లో ఉత్పన్నమయ్యే ద్రవవ్యర్థాలు ఈ సదుపాయాలతో ఇక్కడే శుద్ధి చేయబడుతుందన్నారు. రీసైకిల్ చేసిన నీటిని గార్డెనింగ్ ప్రయోజనాల కోసం, శీతలీకరణ యంత్రంలో ఉపయోగిస్తారని అన్నారు. ఈ ఇన్స్టూట్ త్వరలో 3మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని దాని ద్వారా సాదారణ కార్యకలాపాల కోసం వినియోగించే విద్యుత్ రీసర్చ్ సెంటర్‌లో సౌర విద్యుత్ ద్వారా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను వినియోగించనుందని అన్నారు. దేశంలో మానవులు, జంతువులకు వచ్చే ప్రమాదకర వైరస్ వ్యాధుల బారి నుంచి ఆరోగ్యంను రక్షించుకోవటానికి అనేక రకాల పరిశోధనలు చేసుకోవటానికి ఈ బయోమెడికల్ రీసర్చ్ సెంటర్ ప్రపంచ స్థాయిలో ఉపయోగపడుతుందని ఆయన వెల్లడించారు. కోవిడ్ వంటి ప్రమాదకర వైరస్ వ్యాధులను కూడ ఈ రిసర్చ్ సెంటర్‌లో పరిశోధనలు చేయటానికి అనువుగా ఉంటుందన్నారు. ఆ తరువాత కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, ఎస్.మల్లారెడ్డి, బుద్ది శ్రీనివాస్, జిల్లా నాయకులు వి.హృదయ్‌కుమార్, మండల కమిటీ అధ్యక్షులు కైర యాదగిరి, ప్రధాన కార్యదర్శి కె.నర్సింగ్‌రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25

బుధవారం 17 ఆగస్టు 2022

## మూసీనదిని తలపిస్తున్న కాంప్లెక్స్ ఆవరణం

**అంటువ్యాధులకు ఆజ్యంపోస్తున్నా చర్యలు శూన్యం - పట్టించుకోని ఆర్టీసీ యాజమాన్యం**



**(ప్రభాతవార్త-పాలకొండ) :** పాలకొండ నడిబొడ్డులో నిత్య ప్రయాణికులతో కళకళలాడుతున్న కాంప్లెక్స్ ఆవరణం ప్రస్తుతం మూసీ నదిని తలపిస్తోంది. బస్సులు వచ్చే ఇన్‌గేట్ నుండి అవుట్ గేట్ వరకు కాంప్లెక్స్ పరిసరమంతా మురికినీరు, వర్షపునీటితో నిండి ప్రయాణికులకు, స్థానికులకు పలు అవస్థలకు గురిచేస్తోంది. వర్షాకాల సీజన్ కావడంతో వైరల్ జ్వరాలు, అంటువ్యాధులకు ఆజ్యంపోస్తున్నా అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం కడు శోచనీయం. ఈ కాంప్లెక్స్ చుట్టూ ఒకవైపు రెండు కాలనీలు, మరో వైపు వ్యాపార సముదాయాలు వున్నాయి. కాలనీలో జనావాసాలు వినియో గిస్తున్న వాడుక నీరంతా కాలువ రూపంలో కాంప్లెక్స్‌లోకి చేరి మూసినదిని మరిపిస్తోంది. ఇక్కడ కాలువ ప్రవహించేందుకు వీలు లేకపోవడంతో కాంప్లెక్స్ పరిసర ప్రాంతమంతా మురికి నీరు నిండి పందులు, కుక్కల నిలయంగా మారింది. ఈ ప్రాంతంలో చెత్తాచెదారం కూడా పారబోయడంతో కాలువలో నీరు నిలిచిపోయిందని, దీంతో ఈ ప్రాంతమంతా మురికి మయంగా మారి కాలనీవాసులు జ్వరాల బారిన పడుతున్నారని పలువురు కాలనీ వాసులు విమర్శిస్తున్నారు. ఈస్థలం ఆర్టీసీ యాజమాన్యానిది కావడంతో నగరపంచాయతీ ఎటువంటి చర్యలకు పూనుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఈ ప్రాంతాన్ని పాలకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత పరిశీలించారు. సచివాలయ సిబ్బందికి ఈ పరిసరా లపై అడిగినా ప్రయోజనం లేకపోయింది. కమిషనర్, ఆర్‌డిఒలు వచ్చి పరిశీలిం చడం తప్ప ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం విచారకరమని స్థానికులు పెదవి విరుస్తున్నారు.

## నివగాంకే పరిమితమైన కలెక్టర్ పర్యటన



**కొత్తూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త**

వరద ప్రాంతాల్లో పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ఒక్క నివగాం గ్రామానికే పరిమితమయ్యారు. వంశధార వరదలకు భారీ ఎత్తున నష్టానికి గురి కాగా తమ సమస్యలు ఆయనకు చెప్పుకోవాలని ఎదురుచూసిన బాధిత రైతాంగానికి నిరాశే ఎదురైంది. నివగాం కుమ్మరవీధికి ఆనుకుని ఉన్న కరకట్ట వరదలకు కొట్టుకుపోయిందని ఏ మాత్రం వరద ఎక్కువైనా తమ పరిస్థితి చాలా ప్రమాదం జరిగి ఉండేదని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. అక్కడ పరిస్థితిని ఆయన పరిశీలించిన అనంతరం కోతకు గురైన కరకట్ట ప్రదేశంలో స్టోన్ డంపింగ్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పంట పొలాల్లో వరద నీరు ఉండడం వల్ల పంట నష్టాలు అంచనా వేయలేమన్నారు. ఏ మేరకు నష్టం జరిగిందో ప్రతిపాదనలు రూపొందించాలని వ్యవసాయ, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జల దిగ్భంధంలో ఉన్న పెనుగోటివాడ వెళ్లి పరిస్థితి పరిశీలించి నివేదిక పంపాలని టెక్కలి ఆర్‌డిఓ హనుమంతు జయరాంకు ఆదేశించారు.

## జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**- నిర్మాణాలు వేగవంతం చేయాలి - మన్యం కలెక్టర్ నిశాంత్‌కుమార్**



**సీతంపేట,ప్రభాతవార్త ఆగస్టు 16 :**

గిరిజన ప్రాంతంలో జ్వరాల తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం సీతంపేట ఏజెన్సీలో పర్యటించిన కలెక్టర్ స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో వైద్య, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఈ ఎపడమిక్ సీజన్‌లో ఏజెన్సీలోని ప్రతీ గిరిజన గ్రామం పై దృష్టిసారించాలన్నారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపదజ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉప వైద్యశాఖాధికారి శ్రీనివాస్‌ను ఆదేశించారు.తాగునీటి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నీరు కలుషితం కాకుండా చూడాలని,సమయానుసారంగా మంచినీటి బావుల్లో క్లోరినేషన్ వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వేడి ఆహార పదార్ధాలు తీసుకునేలా గిరిజనులను చైతన్యపరచాలన్నారు.దోమల నివారణకు దోమతెరల వినియోగం, మలేరియా, డెంగ్యు వంటి జ్వరాలు ఉన్న గ్రామాల్లో మలాదిజన్ స్ప్రెయింగ్ చేయాలన్నారు.వర్షం సమయంలో ఆసుపత్రికి చేరుటకు సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల నుండి గర్భిణీలను ముందస్తుగా పిహెచ్‌సిలకు తరలించాలన్నారు.గర్భిణీలకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్,కాల్షియం మాత్రలు,టిటి ఇంజక్షన్‌లు సకాలంలో వేయాలన్నారు.సంపూర్ణ పోషణ కిట్లను అందజేయాలని ఆదేశించారు.

## ఉత్తమ విద్యార్ధులకు పూర్వవిద్యార్ధులు ప్రోత్సాహం



**కవిటి, ఆగష్టు16 ప్రభాతవార్త :**

పదవతరగతిలో ఉత్తమ పలితాలు సాదించిన ఉత్తమవిధ్యార్ధులకు అదే పాఠశాలలో చదివిన పూర్వవిధ్యార్ధులు ఆర్ధిక ప్రోత్సహం బహుమతులుగా అందించారు. ఈమేరకు మంగళవారం కవిటి ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 1979-80సంవత్సరంలో పదవతరగతి చదివిన విధ్యార్ధులు 2021-22సంవత్సరం పదవతరగతిలో ప్రధమ,ద్వితీయ,తృతీయ స్ధానాలు కైవసం చేసుకున్న సిందిరి శ్రావణి (కపాస్కుద్ధి)తెలుకుల అన్నపూర్ణ(కవిటికొత్తూరు)నీలాపు లావణ్య(సీమూరు)లకు ఐదు, మూడు, రెండు వేలరూపాయిల చొప్పున ఆర్ధిక ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఈ సందర్బముగా పలువురు పూర్వవిధ్యార్ధులు మాట్లాడుతూ కవిటిఉన్నతపాఠశాలలో చదివిన విధ్యార్ధులు క్రమశిక్షణతో చదివి మరిన్ని ఉత్తమ పలితాలు సాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విధ్యాకమిటీ ఛైర్మన్ మెగులిపురి క్రిష్ణారావు,పదవీవిరమణ చెందిన ఉపాధ్యాయులు పండి బలరాంమూర్తి,పండి క్రిష్ణారావు,ఇన్‌చార్జి హెచ్ఎం మల్లేశ్వరరావు,పెద్దలు బల్లెడ క్రిష్ణారావు, పూర్వ విధ్యార్ధులు కీలు చంద్రశేఖర్,రామక్రిష్ణ,పాండవ రామారావు,పూడి రామారావు,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పులకల శ్రీరాములుతోపాటు పలువురు 79-80 పూర్వ విధ్యార్ధులు పాల్గొన్నారు.

## సభాపతి ఊర్లోనే ఆర్‌బీకే మునిగిపోయింది



**ఆమదాలవలస, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

నాగావళి నది ఉధృతి పెరగడంతో నది ఒడ్డున కట్టిన రైతు భరోసా కేంద్రం కూలిపోయిందని ఆమదాలవలస జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రామ్మోహన్ అన్నారు. కలివరం గ్రామంలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ గత ఏడాది నాగావళి నది ఒడ్డున కట్టిన ఆరోగ్య కేంద్రం పునాదులు, గోడలు కూలిపోయిందని, అయినా ఈ నాయకులకు ఏమీ పట్టనట్టు దాని పక్కనే రైతుభరోసా కేంద్రం నిర్మించారని అన్నారు. దాదాపు 35లక్షల రూపాయల ప్రజాధనం వృధా అయ్యిందని మండిపడ్డారు. ఇప్పుడు రైతు భరోసా కేంద్రం కూడా కోతకు గురైందని, ఇక్కడ కట్టడానికి ఎలా పర్మిషన్ ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. దీనికి కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే (స్పీకర్), తహశీల్దార్, అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే నది ఒడ్డున కరకట్టతో పాటు రాయి వేయాలని సూచించారు. లేదంటే ఎప్పటికైనా ప్రమాదం జరగవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. కరకట్ట కట్టేవరకు పోరాడుతామని కలివరం ప్రజలకు మాటిచ్చారు. ఈ పర్యటనలో ఆమదాలవలస జనసేన నాయకులు రాజశేఖర్, బాల మురళి, పైడి ధనుంజయ్, గౌతం, స్థానికులు, జనసైనికులు పాల్గొన్నారు.

## కాకరాపల్లి పవర్ ప్లాంట్ జీఓ 1108 ఎత్తివేయాలి

- పుష్కరం దాటిన థర్మల్ పోరు
- నెరవేరని సిఎం జగన్ హామీ
- దీక్షకు జనసేన మద్ధతు



**సంతబొమ్మాళి, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి మండలంలో నెలకొల్పిన కాకరాపల్లి ఈస్ట్‌కోస్ట్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి ఇచ్చిన 1108 జీఓను తక్షణం ఎత్తి వేయాలని పవర్‌ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, టెక్కలి నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ కణితి కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్రలో పవర్‌ప్లాంట్‌ని వ్యతిరేకిస్తూ 12 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో మంగళవారం పోరాట కమిటీ నాయకులు 1108 రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ దీక్ష శిబిరంలో పోరాట నాయకులకు జనసేన నేత కిరణ్‌కుమార్ మద్ధతు పలికారు. పవర్‌ప్లాంట్‌ను వ్యతిరేకిస్తూ 12 ఏళ్లుగా దీక్షలు చేస్తున్నప్పటికీ పవర్‌ప్లాంట్ మూత పడినా జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు 1108 జీఓ రద్దు చేయలేదని అన్నారు. అలాగే ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఇప్పటి వరకు ప్రభుత్వం ఎత్తి వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోరాటంలో ముగ్గురు ఉద్యమకారులు మరణించగా, పవర్‌ప్లాంట్ నిర్మాణంతో స్వదేశీ మత్స్యకారులైన కంద్ర కులస్తులు జీవనోపాధి కోల్పోయారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనసేన ఇన్‌ఆచజ్జ కణితి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ 1108 జీఓ రద్దు చేయాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే జీఓ రద్దు చేస్తామని, కేసులు ఎత్తివేస్తామని, తంపర నేలలపై మత్స్యకారులకు హక్కులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ రైతు సంఘం అధ్యక్షులు వెంకటరావు, పవర్‌ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు మండల గన్ను, సిమ్మ సోమేష్, కోత ఇందిర, అనంత్ ఉమాపతి, మామిడి కోదండరావు, జనసేన నాయకులు చెన్నారెడ్డి, సింహాచలం, చందు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



**కంచిలి, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమని ఎంపిపి పైల దేవదాసురెడ్డి అన్నారు. మంగళవారం కంచిలి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాఠశాలల అభివృద్ధికి ఎన్నో నిధులు సమకూరుస్తున్నారని అన్నారు. నాడు నేడు ఫేజ్ 2 పథకం ద్వారా కెబి నౌగాం పంచాయతీ సవరగోవిందపురం ఎంపిపి పాఠశాలకు 12 లక్షలు, కొల్లూరు పంచాయతీ ఎస్‌పల్లి ఎంపిపి స్కూల్‌కు 12లక్షలు, సిర్తలి ఎంపిపి స్కూల్‌కు 12లక్షలు, అలాగే కంచిలి పంచాయతీలో గల ఎంపియుపి పాఠశాలకు 52లక్షలు, గొల్ల కంచిలి ఎంపిపి స్కూల్‌కు 12లక్షలు, జలంత్రకోట పంచాయతీ జె.మాణిక్యపురం ఎంపిపి స్కూల్‌కు 12లక్షలు, ఉప్పరపేట ఎంపిపి స్కూల్‌కు 12లక్షలు మంజూరైనట్లు చెప్పారు. ఈ నిధులు మంజూరుకు పిరియా విజయసాయిరాజ్ కృషి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, ఇప్పిలి కృష్ణారావు, దుర్గాశి ధర్మారావు, మండల విద్యాశాఖాధికారి సప్పటి శివరాంప్రసాద్, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా పని చేసిన వారికి గుర్తింపు



**కోటబొమ్మాళి, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

బాధ్యతాయుతంగా పని చేసిన అధికారులకు గుర్తింపు వస్తుందని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విధి నిర్వహణలో విశిష్ట సేవలకుగాను ఎంపిడిఓ ఫణీంద్రకుమార్ ఆగస్టు 15న శ్రీకాకుళంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యన్నారాయణ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఓకు బోకేను అందజేసి సాలువతో సన్మానించారు. వీరిలో జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, యలమంచిలి ఎంపిటిసి గోవిందరావు, సీనియర్ నాయకులు నేతింటి సింహాచలం, కన్నేవలస మాజీ సర్పంచ్ కాళ్ల గణపతిరావు, తదితరులు ఉన్నారు. అలాగే ఆఫీసు సిబ్బంది సూపరింటెండెంట్ ఎస్.రాజేశ్వరమ్మ, ఇఓపిఆర్‌డి తులా రాజారావు, సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు, టైపిస్టు, ఆఫీసు సబార్డినేట్ ప్రశాంత్, సోంబాబు, తదితరులు ఘనంగా సన్మానించారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని మాజీ ఎంసి చైర్‌పర్సన్ చాట్ల సుజాత చెప్పారు. స్థానిక స్వర్ణ భారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎత్తు, బరువు, రక్తపరీక్షలు, ఆరోగ్య స్థితిపై పరీక్షలు నిర్వహించారు. అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో 132 మందికి పరీక్షలు నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి సూచనల మేరకు హెల్త్ సెక్రటరీ ఎస్.దేవకి, ఆశ కార్యకర్తలు శైలజా, లక్ష్మి, ఉపాధ్యాయురాలు మంజూష ఈ పరీక్షలు నిర్వహించారు.

## కిడిమి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం



**సారవకోట, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

సారవకోట మండలం కిడిమి సచివాలయం పరిధిలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్, యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్యలు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకులు రొక్కం శ్రీనివాసరావు పారశెల్లి తేజేశ్వరరావు, ఎన్.తులసీరావు, ఎన్.రామరాజు, జి.రామారావు, కోరుకొండ శంకర్‌బాబు, ఎడ్ల అసిరయ్య, రావాడ శ్రీనివాసరావు, కిడిమి పంచాయతీ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## భూసమగ్ర సర్వే వేగవంతం చేయండి



**సంతకవిటి, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

మండలంలో భూసమగ్ర సర్వే వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ ఆదేశించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో భూసమగ్ర సర్వేపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో 26 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించాల్సిన సర్వేను జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. ఇప్పటి వరకు 3986 ఎకరాలల్లో నిర్వహించాల్సి ఉండగా కేవలం 986 ఎకరాల్లో నిర్వహించడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సంతకవిటి సచివాలయాన్ని సందర్శించి సచివాలయ పనితీరుపై సమీక్షించారు. పలు సూచనలు చేశారు.సచివాలయ సిబ్బంది ప్రజలకు అన్ని విధాలా అందుబాటులో ఉండాలని సూచించారు.

## ముంపు గ్రామాలను పర్యటించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**కొత్తూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

ఇటీవల ఒడిశాలో రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు వంశధార నదిలో వరద ప్రవాహం గురించి అందరికీ తెల్సిన విషయమే. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం ముంపు గ్రామాలను పర్యటించారు. ఇందులో భాగంగా జల దిగ్భంధంలో ఉన్న పెనుగోటివాడ గ్రామాన్ని ఆమె పర్యటించారు. కరకట్టలు లేకపోవడం వల్ల వరద వచ్చిన ప్రతిసారి తీవ్ర నష్టం జరుగుతుందని తక్షణమే వాటి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పెనుగోటి వాడ గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అలాగే ఎత్తిపోతల పథకం ప్రారంభించాలని కూడా గ్రామస్తులు కోరారు. దీంతో పాటు మాతల నుంచి ఆమె కాలిబాటన నడిచి వెళ్లారు. నివగాం గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను ఆమె పరిశీలించారు. నీట మునిగిన భూముల వివరాలను ఏ ఒక్క రైతు నష్టపోకుండా నివేదికలు సిద్ధం చేసి కలెక్టర్‌కు పంపించాలని రెవెన్యూ, వ్యవసాయ అధికారులను ఆమె ఆదేశించారు. ఆమెవెంట మండల వైకాపా కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, మెట్టూరు బిట్ వన్ వైకాపా నేత బూర్లె శ్రీనివాసరావు, కొత్తూరు 2 ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనందనావు, జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాధరావు, ఎల్.తిరుపతిరావు, గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్‌పెదకోట సాధుబాబు, కలమట రమేష్, కొత్తూరు తహశీల్దార్ పి.బాల, డిప్యూటీ తహశీల్దార్ బాలకృష్ణ, వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ జయంతి



**పలాస, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

ఉద్యమాలకు ఉత్తరాంధ్రలో ఉదయించే సూర్యుడు, బడుగు బలహీన, హరిజన, గిరిజన కుటుంబాలకు ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు పలాస మండలం కిష్టుపురం, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో, వజ్రపుకొత్తూరు రెయ్యపాడు, మందస, హరిపురంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వజ్జ బాబూరావు మాట్లాడుతూ మిడిమిడి జ్ఞానం కలిగిన కొంత మంది లచ్చన్న గూర్చి అవాకులు, చవాకులు మాట్లాడుతారని లచ్చన్న ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని, జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉన్న మహానీయుడు అని పేర్కొన్నారు. వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గాలికృష్ణారావు, బడ్డ నాగరాజు, గురిటీ సూర్యనారాయణ, మోహనరావు, సప్ప నవీన్,కొవ్వూరు సురేష్, గొల్ల చంద్రరావు, అంబటి కృష్ణమూర్తి, మల్లా శ్రీనివాస్, బూర్లే రాజు, రంగుడు హరిశంకర్, డొక్కరి శంకర్, జాన అప్పారావు, జోగ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



**నరసన్నపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

నరసన్నపేట మండలం చోడవరం ప్రాథమిక పాఠశాలలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయిని రాజాపు దమయంతి మాట్లాడుతూ ఆజాద్‌కి అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 75 ఏళ్లలో భారతదేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందిందని, మన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని, మీరు కూడా క్రమశిక్షణతో మెలిగి ఆదర్శవంతంగా నిలబడాలని సూచించారు. ఈ వేడుకలలో గ్రామ సర్పంచ్ అడపా వెంకటరత్నం, ఎంపిటిసి శ్రీరాములు సహోపాధ్యాయుడు వి.అప్పారావు, గ్రామస్తులు అడపా రవి, ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సచివాలయ సిబ్బంది, కిరణ్మయి, రవి పాల్గొన్నారు. అనంతరం ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ఇచ్చి విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

## ఉత్తమ వాలంటీర్‌గా దేవి



**రాజాం, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

రాజాం నగర పంచాయతీ పరిధిలో గల కొత్తవలస వార్డు వాలంటీర్‌గా పని చేస్తున్న బగ్గ దేవి ఉత్తమ వాలంటీర్ పురస్కారానికి ఎంపికయ్యారు. రాజాం మండల కేంద్రంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో దేవి ఈ సత్కారానికి ఎంపికయ్యారు. విశిష్ట సేవలందించిన వార్డు వాలంటీర్ పురస్కారానికి బగ్గ దేవికి స్థానం లభించుట తమకెంతో గర్వకారణమని కొత్తవలస వార్డు సచివాలయ కార్యదర్శి చీడి శ్రీనివాసరావు అన్నారు. దేవిని అభినందిస్తూ గ్రామ సచివాలయంలోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు ఉద్యోగులు కోట రాంబాబు, సోరి రోహిణి, పి.వెంకటలక్ష్మి, పి.మల్లీశ్వరి,వై.రాజేశ్వరి, పాల్గొన్నారు.


## అండర్-17 క్రీడల్లో పెదకాపువీధి జెడ్పీవిద్యార్థుల ప్రతిభ



**పాలకొండ, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన అండర్-17 క్రీడల్లో స్థానిక పెదకాపువీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యా ర్థులు తమ ప్రతిభను చాటి విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, వ్యాయామ ఉపాధ్యాయుడు పుష్పనాధంకు పాఠశాల హెచ్ఎం, తోటి ఉపాధ్యాయులు అభినందించారు. కలెక్టర్ డిఎస్‌డిఒ ఆధ్వర్యంలో పార్వతీపురంలో నిర్వహించిన తైక్వాండో, వాలీబాల్, కబడ్డీ, ఆర్చరీ, వందమీటర్ల పరుగు పందెం పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు కబడ్డీలో ద్వితీయస్థానం సాధించారు. వందమీటర్ల పరుగుపందెంలో 9వ తరగతి విద్యార్థిని పి.లావణ్య రెండోస్థానం కైవసం చేసుకుంది. వీరికి కలెక్టర్ నిశాంత్‌కుమార్ చేతులమీదుగా మెమోంటోలను అందజేశారు. పాఠశాల హెచ్ఎం జె.రవి, ఉపాధ్యాయులు బి.మల్లేశ్వరరావు, ఎ.రాంబాబు, చిన్నారావు, కె.నారాయణరావు, వి.వేణు, సిహెచ్.రమణమూర్తి, కె.తిరుపతిరావు, లోకేష్ పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా పరిహారం పంపిణీ



**ఇచ్ఛాపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ 17వ వార్డుకు చెందిన తడక జ్యోతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె సోదరి టెంక ప్రభకు వైఎస్సార్ బీమా తక్షణ పరిహారాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అందజేశారు. 10వేల రూపాయల మొత్తాన్ని ఇన్‌చార్జ్ కమిషనర్ హరిమోహన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా మేనేజర్ జానకిరామారావు, కౌన్సిలర్ టెంక లక్ష్మి, టెంక లోకేష్, సచివాలయం కార్యదర్శి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# లైగర్..మన తెలుగు సినిమా దేశానికి చూపిస్తున్నాం: విజయ్ దేవరకొండ



పాన్ ఇండియా స్టార్ విజయ్ దేవరకొండ, సౌత్ బ్రేకింగ్ డైరెక్టర్ పూరిజగన్నాధ్ క్రేజీ కాంబి నేషన్‌లో పాన్‌ఇండియా మూవీ గా రాబోతున్న చిత్రం లైగర్... ఆగస్టు 25న విడుదల కాబోతోంది. . మైక్ టైసన్ ఇందులోకీలకపాత్రలో నటిస్తు న్నారు.. పూరి కనెక్ట్స్, ధర్మప్రొ డక్షన్స్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి.. పూరి జగన్నా ధ్, చార్మికౌర్, కరణ్ జోహార్ ప్రతిష్టాత్మ కంగా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తు న్నారు.. ఈనేపథ్యం లో హైదరాబాద్‌లో లైగర్ యూనిట్ మీడియాతో మాట్లా డింది.. విజయ్ దేవర కొండ, అనన్యపాండే, ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ యాక్టర్ అవ్వాలనుకున్నపుడు పెద్ద కలలు ఉం డేవి. పెళ్లి చూపులతో ప్రయాణం చిన్నగా మొదలైంది.. అయితే ఆ చిత్రానికి ప్రేక్షకులకుచాలాపెద్ద విజయాన్ని అందిం చారు.. అప్పటి నుంచి ప్రేమనుపంచు తూనే ఉన్నారు. హైదరాబాద్ నుంచి వెళ్లి ఇండియా మొత్తానికి ఒక కథచెప్పాలని కలగన్నాం.. అది లైగర్‌తో చేస్తున్నామ న్నారు.. ఇండియాలోఎక్కడకి వెళ్లినా పెద్ద ఎత్తున ప్రేమ లభించిందన్నారు. కానీ ఎపుడూ మర్చిపోలేని ప్రేమ ఇక్కడి నుంచే మొదలైందన్నారు.. పెళ్లిచూపులు అర్జున్‌రెడ్డి సమయంలో ఇక్కడ కాలేజీల్లో తిరుగుతుంటూ మన పిల్లలు ఇచ్చినప్రేమన మర్చిపోలేనని అన్నారు.. ఈచిత్రంపై తాము చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నామన్నారు.. ఇండియా షేక్ అవుతోందన్నారు. ఆగస్టు25న మీ అందరికీ నచ్చే సినిమా మీరంతా పూర్తిగా ఎంజాయ్ చేసే సినిమా ఇస్తామన్నారు..అనన్యపాండే మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా మాకు గొప్ప ప్రేమ లభించిందన్నారు. హైదరాబాద్‌లో తెలుగు ప్రేక్ష కులు పంచిన ప్రేమను మర్చిపోలేనని అన్నారు . లైగర్ తన తొలితెలుగుచిత్రమని, మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నానని అన్నారు. సౌత్ సినిఆలుఅంటే ఇష్టమని, పూరి, చార్మిగారు లైగర్‌కథ చెప్పినపుడు చాలా ఎక్స యిటింగ్‌గా అనిపించిందన్నారు. లైగర్ లాంటి లార్జర్ దెన్ లైఫ్ సినిమాతో సౌత్‌లోకి రావటం ఆనందంగా ఉందన్నారు. ఆన్‌స్క్రీకన్‌లో చూసినపుడు విజయ్ చాలా సైలంట్ అనుకున్నానని, కానీ ఆయనతోపనిచేసిన తర్వాత తెలిసింది విజయ్ నేను అనుకున్నంత సైలెంట్ కాదు . నాకు చిరకాలమిత్రుడయ్యారన్నారు.

# కమిట్‌మెంట్ ప్రీరిలీజ్ వేడుక

టాలీవుడ్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తూ నాలుగు కథలతో వస్తున్నఇంట్రెస్టింగ్ మూవీ కమిట్‌మెంట్.. రచన మీడియా వర్క్స సమర్పణలో ఎఫ్3 ప్రొడక్షన్స్, ఫుట్ లూస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ తేజస్వి మడివాడ, అన్వేషిజైన్, సీమర్ సింగ్, తనిష్కరాజన్, అమిత్ తివారి, సూర్య శ్రీనివాస్, అభయ్ సింహారెడ్డి నటీనటులుగా లక్ష్మీకాంత్ చెన్న దర్శకత్వంలోబల్ దేవ్ సింగ్, నీలిమలు సంయుక్తంగా ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రం ఈనెల 19న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగాయూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర నిర్మా నీలిమ.టి మాట్లా డుతూ, ఇది తన తొలిచిత్రమన్నారు. సొసైటీకి మంచి సినిమా చూపిం చాలని ఒక మహిళగా ఈ సినిమాను తీశామన్నారు. ఈసినిమాపోస్టర్స్ చూసి క్లిప్పింగ్స్ చూసోత అదరూ బోల్డ్ కంటెంట్ ఉంటుందని అనుకోవద్దని, ఇందులో కొంత బోల్డ్ సీన్స్ ఉన్నా అవి ఎందుకు వచ్చాయి అనేది సినిమా చూస్తే అర్ధమవు తుందన్నారు.. ప్రస్తుతం ఆడవాళ్లు వర్క్‌లోకానీ ఇలా ఇందులోనైనా కానీ ప్రస్తుత సొసైటీలో ఆడవాళ్లు ఎలాంటి ప్రాబ్లమ్స్ ఎదుర్కొం టున్నారు... అనేది ఈసినిమాలో చూపించటం జరిగిందన్నారు. వాటిని ఓవర్‌కమ్ ఎలా చేసుకోవాలనేది చూపిం చటం జరిగిందన్నారు. సినిమాచూసిన ప్రతి ఒక్క లేడీకి కచ్చితంగా నచ్చుతుందన్నారు.. అలాగే ఈనెల 19న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈసినిమాను తెలుగు ప్రేక్షకులుఅందరూ మెచ్చుకుని ఆశీస్సు లు అందజేస్తారని భావిస్తున్నామన్నారు. నటుడు అమిత్ తివారి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూ సర్స్ దారాకేస్, నటుడు కెవ్వు కార్తీక్, హీరోయిన్ తనిష్కరాజన్, నటుడుయావర్ అహ మ్మద్, నటుడు సూర్య శ్రీనివాస్ మాట్లాడారు.



# కొత్త కాన్సెప్ట్‌తో 'భారత్ కీ నారీ'

దేశ సరిహద్దుల్లో సైనికులు తమ ప్రాణాలకు తెగించి ఒక బాధ్యతతో పోరాడతారు. ఆలాగే వారి సతీమణులు కూడ అంతే బాధ్యతతోకుటుంబాలను చూసుకుని రక్షణగా నిలుస్తారు.. మరి అలాంటి తరుణంలో భార్యలుఎలాంటి ప్రాబ్లమ్స్ ఫేస్ చేశారు. అదే సరికొత్త కాన్సెప్ట్‌తోతెరకెక్కుతున్నచిత్రం భారత్‌కీ నారీ.. ఎండి నజీర్ ఉద్దీన్ హీరోగా సీతా మహాలక్ష్మి హీరోయిన్‌గా అఖిల్ గంధం సమర్పణలో డిఎస్‌ఆర్‌ప్రొడోన్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై యంగ్ టాలెంటెడ్ దర్శకుడు



డిఎస్ రాథోడ్ దర్శకత్వంలో ఎండి సమీర్ ఉద్దీన్ అహ్మద్ తెలుగు హిందీ భాషల్లో భారత్‌కీ నారా చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఆగస్టు 15 ఆజాదికా అమృత్ మహోత్సవ్ 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత్ కీ నారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు..ఈసందర్భంగా తాజాగా మోషన్ పోస్టర్‌ను విడుదలచేశారు.. ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమలోప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు.. కార్యక్రమంలో కల్నల్ రామారావు చిత్రం ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు.. కార్యక్రమంలో హీరో ఎండి నజీర్ ఉద్దేన్,హీరోయిన్ సీతా మహాలక్ష్మి, దర్శకుడు డిఎస్ రాథోడ్, కాన్సెప్ట్ రైటర్ సుభద్ర రెడ్డి, డిఒపి జగన్మోహన్, రచయితలు మహేందర్, మారి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. దర్శకుడు రాథోడ్ మాట్లాడుతూ, ప్రేమ, దేశభక్తి వంటి కాన్సెప్ట్‌తో మిళితమైన ఈచిత్రాన్ని దేశ సైనికుల సతీమణులకు , మరియు తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నామన్నారు. సెంటిమెంట్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రాబోతోంది.. యాభై శాతం చిత్రీకరణ పూర్తయిందని, ఈ నెలాఖరుకు షూటింగ్ పూర్తిచేసి సెప్టెంబర్ చివరి వారంలో సినిమాను రిలీజ్ చేస్తామన్నారు.

న్యూ ఫొటోషూట్ ఎస్తేర్ అనిల్



# ఓటిటిలో రాబోతున్న 'హైవే'



ప్రముఖ ఓటిటి ఆహా ఇపుడు మరో సరికొత్త చిత్రం హైవేతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయ బోతోంది.. యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించారు.. ఆగస్టు 19న ఈచిత్రం ఆహాలో డైరెక్టు రిలీజ్‌కాబోతోంది.. ఈ మూవీని కెవి గుహన్ తెరకెక్కిం చారు.. ఈచిత్రం ట్రైలర్‌ను మంగళ వారంహీరోనాగశౌర్య విడుదలచేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ట్రైలర్ చూస్తుంటే ఒక ఆవారా, ఒక రాక్షసన్ చిత్రంచూసినట్టు ఉందన్నారు. హైవే సినిమా పేరు వినగానే పాజిటివ్ అన్పించిం దన్నారు. నిర్మాత వెంకట్ గారికి థాంక్స్ అని అన్నారు.. ఆనం ద్ దేవరకొండ మాట్లాడుతూ, కొత్త చిత్రాలను చేయాలని అనుకునే ఇండ్రస్టీలోకి వచ్చాన న్నారు.. జయా పయాలతో నిమిత్తం లేకుండా విభిన్న జానర్‌లను ప్రయత్నించాలని అను కున్నానని తెలిపారు. అలాంటి సమ యంలో కెవి గుహన్‌గారు వెరైటీ కథతో వచ్చారనానరు..ఇది ప్రయో గాత్మక చిత్రమన్నారు.. మానసతోపని చేయటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రాన్ని అందరూ చూడాలని కోరారు. కార్యక్రమంలో కెవి గుహన్, నిర్మాత శరత్ మరార్, ఆహా మార్కెటింగ్ హెడ్‌కార్తీక, హీరోయిన్‌మానస తదితరులు మాట్లాడారు.

**సస్పెన్స్ థ్రిల్లర్ శుక్ర చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడిగా సుకు పూర్వాజ్ పేరు తెచ్చుకున్నారు.. ఆయన తన ద్వితీయ ప్రయత్నంగా రూపొందించిన సినిమా 'మాటరాని మౌనమిది'.. రుద్ర పిక్చర్స,పిసిర్ గ్రూప్ బ్యానర్స్ నిర్మించాయి.. మహేష్ దత్త , శ్రీహరి ఉదయగిరి, సోనీ శ్రీవాస్తవ హీరోహీరోయిన్లుగానటించారు.లవ్ స్టోరీ, థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈచిత్రం ఈనెల19న విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా దర్శకుడు సుకు పూర్వాజ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

నా తొలిసినిమా శుక్రషూటింగ్‌లోఉండగానే ఈసినిమా మేకింగ్, రషెస్ చూసి ఈ ప్రాజెక్టు నిర్మించేందుకు నిర్మాతలు ముందుకొచ్చారు..శుక్ర విడుదలయ్యాక వచ్చిన స్పందన చూసి మాట రాని మౌనమిది సినిమాను సెట్స్‌మీదకు తీసుకెళ్లాం.. మనం సాధారణంగా సినిమాకు వెళ్తు దానిలోఫిక్షన్ , థ్రిల్లర్, హారర్ ఇలా ఏదో ఒక ఎలిమెంట్ ఉంటుంది.. ఈచిత్రంలో అలాంటి అంశాలను కలిపి మల్టీ జానర్ మూవీగా చేశాం.. ఇందులోరెడు హాంటెడ్ లవ్ స్టోరీస్ ఉంటాయి.. నవ్వించే ఫన్ ఎలిమెంట్స్ ఉంటాయి.. ఇప్పటికే కొన్ని ప్రివ్యూ షోస్ వేశాం.. చూసిన వాళ్లంతా చాలా బాగుందన్నారు. మాకు సినిమామీద మంచి నమ్మకం ఉంది.. ముందు ఈకథను మూకీ ఫార్మాట్‌లో చేద్దామని అనుకున్నాం.



## మల్టీజానర్ మూవీగా ఆకట్టుకుంటుంది

అప్పట్లో పుష్పక విమానం సినిమా వచ్చి చాలా కాలమైంది.. ఇపుడు చేస్తే కొత్తగా ఉంటుందని అనుకున్నాం.. నిర్మాతలు ఈ కథలోనిపాత్రలు, మాట్లాడితే బాగుం టుందని అన్నారు. అలా ఆ కథనే మార్చిచేశాం.. రెండు మేజర్‌క్యారెక్టర్స్‌కు సంభాషణలు ఉండవు.. అనుకోని పరిస్థితి ఎదురైతే వాళ్లు ఎలా ఆ సందర్భాన్ని ఎలా ఇతరులకు కన్వేచేస్తారు. అదేది ఇందులో ఆసక్తిక రంగా ఉంటుంది.. మహిళ అటే మనకు భరతమాత దగ్గర నుంచి అందరూ దేవతలు గుర్తొస్తారు. వాళ్లంటే మనకోఎమోషన్ ఉంటుంది. ఈసినిమాలో హీరోయిన్ క్యారెక్టర్ కూడ అంతే భావోద్వేగంగా సాగుతుంది.. ఆమె పాత్ర 1986 నాటి కాలం.. ప్రస్తుత కాలంలో ఉంటుంది.. ఫ్లాష్‌బ్యాక్‌లో మాటలు రావు, ప్రెజెంట్‌లోవస్తాయి. కథలో ఐదారు మలుపులు ఉంటాయి. ఇవన్నీ ఒక శాస్త్రీయ అంశంతో ముడిపడి ఉంటాయి. నాయిక పాత్రలోసోనీ శ్రీవాస్తవ మెప్పిస్తుంది. ఈసినిమాకు నేపథ్య సంగీతం ఆకర్షణ.. చందు అనే ఫిల్మ్‌జర్నలిస్టును ఈ సినిమా లో ఒక కీ రోల్‌కు తీసుకు న్నాం.. అని పాత్ర నవ్వించేలా ఉంటుంది.. మాన సినిమాల్లో లవ్ స్టోరీస్‌ఎక్కువ.. వాటిలో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఎక్కడో ఒక దగ్గర ఉంటాయి. కాబట్టి నాకు థ్రిల్లర్ మూవీస్ చేయటం అంటే ఇష్టం.. త్వరలో మాఫియా , యాక్షన్ బేస్డ్ ఫిల్మ్ చేయాలనుకుం టున్నాను.. ఇలాంటి సినిమా లకు మంచి బడ్జెట్ దొరకాలి.. పేరున్న ఆర్టిస్టులు కుదరాలి.. అపుడు అవి బాగుంటాయి.. రెండు మూడు బ్యానర్సతో నా నెక్ట్స్‌ఫిల్మ్‌కు చర్చలు జరుగుతున్నాయి.. త్వరలో ఆ వివరాలు చెబుతా.

# రవితేజ , శ్రీలీల 'ధమాకా'

మాస్ మహారాజా రవితేజ, త్రినాధరావు నక్కిన యాక్షన్‌ఎంటర్‌టైనర్ ధమాకా విడుదలకు సిద్ధమ వుతోంది.. ఈసినిమా షూటింగ్ పార్ట్‌కూడ చివరి దశలోఉంది. ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత టివి విశ్వ ప్రసాద్ భారీ స్థాయిలోనిర్మిస్తు న్నారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై తెరకెక్కు తున్నఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహా రిస్తున్నారు.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈసినిమా నుంచి ఫస్ట్‌సిం గిల్ జింతాక్ లిరికల్ వీడియో ఆగస్టు 18., మధ్యాహ్నం విడుదల చేయ నున్నట్టు యూనిట్ తెలిపింది.. మాస్ నెంబర్‌గా రాబోతున్న ఈ పాట పోస్టర్ లో రవితేజ సాంప్రదాయ దుస్తుల్లో శ్రీలీల ను ఎత్తుకున్నట్టు కన్పించటం అలరిస్తోంది. పోస్టర్‌లో వారి ఎక్స్ప్ర పెషన్స్ చూస్తుంటే జింతాక్ మాస్ డ్యాన్స్ నెంబర్‌గాఆకట్టుకోవటం ఖాయంగా తెలుస్తోంది.. ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.



# శ్రీఅభిషేక్ పిక్చర్స్ 'ప్రేమ విమానం'

శ్రీఅభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత అభిషేక్ నామా నిర్మాణంలో సంతోష్ కట దర్శ కత్వంలో సంగీత్‌శోభన్ కథానాయకుడిగా నూతన చిత్రం ప్రేమ విమానం.. మంగళవారం లాంఛ నంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి ఏషియన్‌గ్రూప్స్ భరత్‌నారంగ్‌క్లాప్



ఇవ్వగా, సునీల్ నారంగ్ స్క్రిప్టును అందించారు.. గీతా ఆర్ట్స్ బాబీ కెమెరా స్విచ్చాన్‌చేశారు. న్యూ ఏజ్ లవ్‌స్టోరీగా ఈచిత్రం తెరకెక్కబోతోంది.. ఈచిత్రంలో సాన్వే మేఘన హీరోయిన్‌గా నటిస్తోంది.. కల్పలత, సు ప్రీత్, శైలజ ప్రియ ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు.. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.

# అభిమానులకు షాకిచ్చిన బ్యూటీ



తాజాగా బాలీవుడ్ నటి బిపాసా బసు బేబిబంప్ లుక్‌తో అంతర్జాలంలో వైరల్‌గా మారింది.. త్వరలో మామ్ కాబోతున్న ఈ బ్యూటీ నెలలు నిండిన నేపథ్యంలో హబ్బీ కరణ్ సింగ్‌గ్రోవర్‌తో ఓ ఫొటో సెషన్‌లో పాల్గొంది.. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవు తోంది..బాలీవుడ్ సెలబ్రిటీతో పాటు అభిమానులను ఆ ఫొటో ఆకట్టుకుం టోంది.. ఇద్దరి జీవితం లోకి మూడో వ్యక్తి రాబోతున్నారు. సంతోషం..అంటూ సెలబ్రిటీలు కామెంట్లు పెడుతున్నారు.

# 'కొత్తకొత్తగా' రిలీజ్ డేట్



ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అజయ్, వీర్తి వమాని, హీరోహీరోయిన్లుగా హనుమాన్ వాసంశెట్టి దర్శకత్వంలోమురళీధర్‌రెడ్డి ముక్కర నిర్మిస్తున్న యూత్‌పుత్ ఎంటర్‌టైనర్ కొత్తకొత్తగా... ఆనంద్ ('సీనియర్ హీరో'),తుసలి, కాశీ విశ్వనాథ్, కళ్యాణి నటరాజన్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన ఈచిత్రానినిన బిజి గోవిందరాజు సమర్పిస్తున్నారు. ఈచిత్రాన్ని సెప్టెంబర్ 9న విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు తెలిపారు. న్యూఏజ్ లవ్‌స్టోరీగా రూపొందిన ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ , పాటలకు మంచి స్పందన వస్తోంది.. ఈచిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.

విజయనగరం వార్త
బుధవారం, 17 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

## పెద్దపులి దాడిలో రెండు ఆవులు మృతి



**బొండపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మండలంలోని వెదురువాడ గ్రామ పంచాయతీ మధుర కొత్త పనసలపాడు గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున సుమారు ఐదు గంటల సమయంలో పెద్ద పులి ఆవులపై దాడి చేసిన సంఘటనలో రెండు ఆవులు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. దీంతో గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. కొత్తపనసలపాడు గ్రామానికి చెందిన చంపి చిన్నయ్యకు చెందిన ఆవుదూడను, వాడబోయిన సన్యాసి ఆవు పులి దాడిలో చనిపోయినట్లు గ్రామస్తులు గుర్తించారు. ఈ మేరకు గ్రామస్తులు రెవెన్యూ, వెటర్నరీ, అటవీశాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వగా హుటాహుటీన తహాశీల్దార్ శ్రీనివాస మిశ్రా, ఎంపిడిఒ ఎ.వేదవతి, ఎస్.ఐ ఆర్.రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పార్ధసారథి ఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. ఆవు, దూడలను పెద్దపులి చంపిందని, వెదురువాడ పరిసర ప్రాంతాలలో సందర్శిస్తుందని అటవీశాఖ అధికారులు నిర్ధారించారు. ఇదిలా ఉండగా ఘటనా స్థలాన్ని పరిశీలించిన తహాశీల్దార్ శ్రీనివాసమిశ్రా, ఎంపిడిఒ ఎ.వేదవతి కొత్తపనసలపాడు గ్రామ ప్రజలకు అప్రమత్తం చేయడంతో పాటు ధైర్యం చెప్పారు.

## ఏడు గొలుసు దొంగతనం కేసుల్లో నిందితుడి అరెస్టు

### – జిల్లా ఎస్పీ ఎం.దీపిక



**విజయనగరం (ప్రభాత వార్త) :** జిల్లాలో చైన్‌స్నాచింగ్ నేరాలకు పాల్పడే నేరస్థుడిని ఈనెల 15న విజయనగరం 2వ పట్టణ పోలీసులు అరెస్టు చేసి, బంగారు ఆభరణాలు, ఒక మోటారు సైకిల్‌ను రికవరీ చేసినట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ ఎం.దీపిక వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విజయనగరం పట్టణం పద్మావతినగర్ 6వ లైన్ వద్ద 2వ పట్టణ ఎస్ఐ లక్ష్మీప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఈనెల 15న వాహన తనిఖీలు చేపడుతుండగా ఒక వ్యక్తి పల్సర్ మోటారు సైకిల్‌పై వస్తూ, వాహణ తనిఖీలు చేపడుతున్న పోలీసులను చూపి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసు సిబ్బంది అప్రమత్తమై అతడిని అదుపులోకి తీసుకొన్నారు. పట్టుబడిన వ్యక్తిని పోలీసులు విచారణ చేయగా తనది తూర్పుగోదావరి జిల్లా తుని డ్రైవర్స్ కాలనీ అని, తన పేరు అనుసూరి శివ (25) అనితెలిపారు. ఇప్పటికే తాను విశాఖపట్నం రూరల్, విశాఖపట్నం సిటీ, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పలు గొలుసు దొంగతనాలకు పాల్పడినట్లు, తనపై పలు కేసులు ఉన్నాయని అంగీకరించారన్నారు. ఒక కేసులో జైలులో శిక్ష అనుభవించే సమయంలో రాంబాబు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడిందని, జైలు నుండి విడుదలైన తరువాత ఇద్దరూ కలిసి చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడాలనే ఉద్దేశ్యంతో ఏప్రిల్‌లో విశాఖపట్నం సిటీలో ఒక పల్సర్ బైకును దొంగిలించినట్లు అంగీకరించారన్నారు. ఆ మోటారు సైకిల్‌పై జూన్–2022లో విజయనగరం వచ్చి అయ్యకోనేరు గట్టు దగ్గర నడుచుకుంటూ వెళుతున్న మహిళ మెడలోని రెండు తులాల పుస్తుల తాడునను తెంపుకొని పోయామన్నారు. అదేవిధంగా భోగాపురం, విజయనగరం, కొత్తవలస, డెంకాడ, జామి పోలీసు స్టేషన్ పరిధిలో ఏడు దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. అరెస్టు కాబడి నిందితుడి వద్ద నుండి 116.665 గ్రాముల బంగారు ఆభరణాలు, పల్సర్ బైకును స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేసి చోరీ సొత్తు రికవరీ చేయుటలో విజయనగరం 2వ పట్టణ సిఐ సి.హెచ్.లక్ష్మణరావు, ఎఎస్ఐ వై.పైడితల్లి, హెడ్‌కానిస్టేబుల్ టి.వి.ఆర్.కె.ప్రసాద్, కానిస్టేబుళ్ల ఎం.వాసు, ఆర్.నారాయణరావు, ఆర్.శ్రీనివాసరావులను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలను, ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. మరో నిందితుడు రాంబాబు గురించి గాలిస్తున్నామని, అతడిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. ఈ మీడియా సమావేశంలో విజయనగరం ఇన్‌ఛార్జి డిఎస్పీ టి.త్రినాథ్, 2వ పట్టణ సిఐ సి.హెచ్.లక్ష్మణరావు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే సీఎం ఆశయం



**శృంగవరపుకోట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మంగళశారం మండలంలోని ఎస్.కోట మేజర్ పంచాయతీ సీతంపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంపైనే సిఎం జగన్ పూర్తి స్థాయిలో దృష్టి సారించారన్నారు. జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలలో దాదాపు 95 శాతం పైగా నెరవేర్చారన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యంపై సిఎం జగన్ ఎక్కువ దృష్టి సారిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో ఎమ్మెల్యే నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు పర్యటనలో ఎమ్మెల్యే కడుబండికు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, వైసిపి నాయకులు షేక్ రెహ్మాన్, బుగత వెంకటేశ్వరరావు, జగదీష్, ఎం.కుమార్ పాల్గొన్నారు.

## దొంగనోట్ల కేసులో వ్యక్తికి మూడేళ్ల జైలు



**సాలూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో 2015 సంవత్సరంలో దొంగనోట్ల కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని, ఇప్పుడు విచారణ నిమిత్తం మూడేళ్ళ జైలు శిక్ష పడిందని పోలీసులు తెలిపారు. మంగళవారం ఉదయం పోలీస్టేషన్‌లో విలేకర్లకు వివరాలు చెబుతూ పట్టణంలో వంద రూపాయల నోట్లు చలామణి చేస్తున్న ఎస్.కోటకు చెందిన కడవల వెంకటేశ్వరావును పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. బొబ్బిలి అసిస్టెంట్ సెషన్‌కోర్టు జడ్జి వాసుదేవ్ కేసు తాలూకా వివరాలు పరిశీలించి అతను తప్పుచేశాడని నిర్ధారించి వెంకటేశ్వరరావుకు మూడు ఏళ్ళు కఠిన కారాగార శిక్ష విధించారన్నారు. తప్పు చేస్తే శిక్ష పడుతుందని ఈ కేసులో రుజువైందని చట్టపరమైన నేరాలు చేసిన వారు ఎవరో తప్పించుకోలేని ఈ సందర్భంగా సి.ఐ హెచ్చరించారు. పట్టణ ఎస్.ఐ నారాయణరావు పాల్గొన్నారు.

## ఘనంగా వాసిరెడ్డి జయంతి వేడుకలు



**బొబ్బిలి, ఆగస్టు 16 ప్రభాతవార్త :** దివంగత మంత్రి వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక వాసిరెడ్డి కూడలిలో ఉన్న విగ్రహానికి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కొప్పలవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి అనురాధ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలో పలువురు పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో శంబంగి సోదరులు శంబంగి వేణుగోపాలనాయడు, వాసిరెడ్డి పార్ధసారథి, వాసిరెడ్డి పవన్‌కుమార్, కర్రి సత్యనారాయణ, రెడ్డి దామోదరరావు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఇ-క్రాప్ నమోదు చేయించుకోవాలి



**గరివిడి, ఆగస్టు 16 ప్రభాతవార్త :** ప్రతి రైతు తన పంటను ఇక్రాప్‌లో నమోదు చేసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. ఈ క్రాప్ నమోదు చేయించుకోనందువలన రైతులు ఎంతో నష్టపోతారని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టానికి గురైనా పంట ఉత్పత్తులు విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈక్రాప్ నమోదు అవసరమని చెప్పారు. చీపురుపల్లి మండలంలో మంత్రి బొత్స సత్యనారాయణ మంగలవారం పర్యటించారు. కరకాంలో 40 లక్షల ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.23 లక్షల వ్యయంతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం భవనాన్ని మంత్రి ప్రారంభించారు. పి.కె.పాలవలస పంచాయతీ బైరెడ్డిపేటలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని మంత్రి ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఎం.పి బెల్లాన చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి తదితరులతో కలిసి మంత్రి కరకాంలో గ్రామ సభ నిర్వహించి గ్రామంలో సచివాలయం ద్వారా అందుతున్న సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. దాదాపు రెండు గంటల పాటు నిర్వహించిన గ్రామసభలో సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందిస్తున్న సేవలు, అర్హులకు సంక్షేమపథకాలు అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, గ్రామ సర్పంచ్ జమ్ము సావిత్రి, చీపురుపల్లి ఆర్డీఒ అప్పారావు, జిల్లా పరిషత్ సిఇఒ అశోక్‌కుమార్, పంచాయతీరాజ్ ఇఇ కె.జి.జె నాయుడు, డి.పి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**పార్వతీపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలను, గౌరవాన్ని పెంపొందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనది అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పార్వతీపురం పురపాలక సంఘం, కొత్తబెలగాం, 9వ సచివాలయం, 18వ వార్డు నాయుడు వీధి కాలనీ వద్ద నుంచి మంగళవారం ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మూడో రోజున నిర్వహించారు. ఎమ్మెల్యే తమ వార్డు విచ్చేసిన శుభసందర్భంగా ఆయన్ని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, సీనియర్ నాయకులు ఆదినారాయణ దంపతులు ఇరువురు పూలమాల వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులతో కలిసి నేరుగా ప్రతీ ఇంటికి వెళ్ళి వారికి జగన్ వైసిపి ప్రభుత్వం చేసిన సహాయాన్ని మరోకసారి తెలియజేస్తూ అర్హత ఉండి ఇకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందటం లేదా అన్న విషయం తెలుసుకుని మరీ అలాంటి వారు ఎక్కడైనా ఉంటే వారి వివరాలు నమోదు చేయించి వారికి రానున్న కాలంలో పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు కొన్ని కొన్ని సమస్యలకు సత్వరం పరిష్కరించేందుకు సైతం అత్యవసర చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పెద్ద ఎత్తున పార్టీ ప్రజాప్రతినిధులు మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ అద్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఆర్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, మున్సిపల అధికారులు, మున్సిపాలిటీ పరిధిలోగల వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ఎ.ఎం.సి డైరెక్టర్లు, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భూసేకరణపై రైతులతో చర్చించిన ఆర్డీఒ



**మెంటాడ, ఆగస్టు 16 ప్రభాతవార్త :** విశాఖపట్నం రాయపూర్ జాతీయ రహదారిపై సంబందించి ఆర్డీఒ సూర్యకళ మంగళవారం మెంటాడలో రైతులతో చర్చించారు. రహదారి ఇంటర్చేంజ్‌కు సంబందించిన భూమికి ఇప్పటికే అవార్డ్‌పాస్ చేయడం జరిగిందని, నేషనల్ హైవే యాక్ట్ ప్రకారం నష్ట పరిహారాన్ని అందుకోవడానికి రైతులు ముందుకు రావాలని కోరారు. ప్యాకేజి 2 పనులకు సంబందించిన ఈ పనులకు పెగ్ మార్కింగ్ చేసి హద్దు రాళ్ళను ఫిక్స్ చేయాలని ఎన్.హెచ్. అధికారులకు ఆర్డీఒ సూచించారు. ఆలైన్మెంట్‌లో ఆరు కుటుంబాల వారు గృహాల కోల్పోతున్నందున వారికి అదే గ్రామంలో, దగ్గరగా ఉన్న ప్రాంతలో రైతులు విజ్ఞప్తి మేరకు ఒక్కొక్కరికి మూడు సెంట్ల స్థలాన్ని గృహం కోసం గుర్తించాలని సర్వే అధికారులకు ఆదేశించారు. రహదారి పనులు వేగంగా పూర్తి చేయాల్సి ఉన్నందున రైతులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మెంటాడ తహాశీల్దార్ ఆదిబాబు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా కిట్ వితరణ



**నెల్లిమర్ల, ఆగస్టు 16 ప్రభాతవార్త :** నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు క్రీడా పరికరాలను (స్పోర్ట్స్ కిట్)ను వితరణగా అందజేశారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ కిట్‌ను ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు పేరిట పాఠశాల విద్యార్దులకు వితరణగా అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ పరికరాలను సద్వినియోగం చేసుకుని విద్యార్దులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి పాఠశాలకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని వాసు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, నల్లి శివ, బుగత శ్రీనివాసరావు, పాఠశాల తల్లిదండ్రుల కమిటి చైర్మన్ మద్దిల గౌరి, పాఠశాల హెచ్‌ఎం సిహెచ్.రాధాకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ నడిపేన సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 23న విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఈనెల 23న విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. మంగళవారం స్థానిక మయూరి కూడలి వద్ద ఉన్న అమర్ భవన్‌లో ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్‌రావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషణ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు ఏవైతే ఉన్నాయో ఎన్ఇపి–2020 రద్దు చేయాలని, 3, 4, 5 తరగతుల విలీనాన్ని ఆపాలని, జీవోలు 84, 85, 117, 128 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠ్య, నోట్‌పుస్తకాలు, విద్యా కానుక, యూనిఫారాలు పూర్తి స్థాయిలో అందించాలని కోరారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సొంత బిల్డింగ్‌లు ఏర్పాటు, మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు అందరికీ అందించాలన్నారు. 25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, బైజుస్ ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరారు. పెంచిన బస్ పాస్ ఛార్జీలు తగ్గించాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కరించుకుండా, పోలీసుల దుందుడుకు వైఖరి ప్రదర్శించి నిబంధాలను చేస్తే ఉద్యమం మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ బంద్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బంద్‌లో విద్యార్థులు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమవంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డి.సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సి.హెచ్.రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలుఎం.హర్ష, కె.జగదీష్, జె.రవి, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వాసు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## ఓరి దేవుడా.. వీరు మారరా..!?

- తీరు మారని తెలుగు తమ్ముళ్లు!
- అశోక్ బంగ్లాకే పరిమితం!
- ప్రజలకు చేరువ కాలేని వైనం!

**విజయనగరం (ప్రభాత వార్త) :** విపక్షమైన తెలుగుదేశం పార్టీకి రానున్న ఎన్నికలు జీవన్మరణ సమస్య అనడంలో ఎలాంటి సందేహం లేదు. 2019 ఎన్నికలు ఆ పార్టీని దాదాపు అంపశయ్యపైకి చేర్చాయి. ఇహ మిగిలింది 2024 ఎన్నికలు మాత్రమే. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ నేతలు చావో రేవో తేల్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అయినా సరే ఉమ్మడి విజయనగరం జిల్లాలో తెలుగుదేశం పార్టీ నేతల్లో ఆ ఆలోచన కనిపించడం లేదు. ఇప్పటికీ రాజకీయ భ్రమల్లోనే ఆ పార్టీ నేతలు తేలియాడుతున్నారు. కాలమే కలిసివస్తుందన్న అపోహలో కాలం వెళ్లదీస్తున్నారు. ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టకుండానే అన్నీ అవే కలిసివస్తాయని భావిస్తున్నారు. నేతల తీరు సాక్షాత్తు ఆ పార్టీ కార్యకర్తలకే ఆశ్చర్యాన్ని, ఆందోళనను కలిగిస్తోంది.

**వైకాపాపైనే ఆధారం :**

విచిత్రం ఏమిటంటే తమ గెలుపునకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పైనే తెలుగుదేశం పార్టీ నేతలు ఆధారపడ్డారు. వైకాపా బలహీనతలే తెలుగుదేశం పార్టీకి బలంగా భావిస్తున్నారు. అధికారపక్షమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై ఉన్న ప్రజా వ్యతిరేకతే తమకు కలిసివస్తుందని తెలుగుదేశం పార్టీ నేతలు భావిస్తున్నట్లు కనిపిస్తోంది. వైకాపా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పలు సంక్షేమ పథకాలు బెడిసికొట్టి ఆ పార్టీకి అనుకూలం కన్న ప్రతికూల పరిస్థితులనే కల్పించాయని టీడీపీ నేతలు అనుకుంటున్నారు. ఈ కారణంగానే సునాయాసంగా రానున్న ఎన్నికల్లో గెలుపు సాధ్యమని భావిస్తున్నారు. ఇందుకనే ఏమో పార్టీ నేతలు ఏ ఒక్కరూ కూడా ప్రజల ముందుకి వెళ్లడం లేదు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టడం లేదు. కావాల్సిన కార్యం గంధర్వులే తీర్చారన్న చందంగా తెలుగుదేశం పార్టీ గెలుపును వైకాపానే తీసుకువస్తుందని అనుకుంటూ అద్వితీయ ఆనందాన్ని పొందుతున్నారు.

**ప్రజలకు దూరం..!**

ఇప్పటికింకా తెలుగుదేశం పార్టీ నేతలు ప్రజలతో మమేకం కాలేని పరిస్థితి. వాస్తవానికి అన్ని పరిస్థితులు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నాయి. అన్నింటికి మించి అధికారపక్షమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజా వ్యతిరేకత ఎక్కువగానే ఉంది. ఆ పార్టీ పాలనపై దాదాపు అన్నివర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితోనే ఉన్నారు. ఇదే అవకాశంగా దూసుకుపోవాల్సిన తెలుగుదేశం పార్టీ ఎందుకనో చతికిలపడింది. ప్రజల మధ్యకు వెళ్లి వారితో మమేకమై విజయాన్ని ఖాయం చేసుకోవాల్సిన నేతలు ఆ ప్రజలకు దూరంగానే ఉన్నారు. ప్రజా సమస్యలపై స్పందన లేదు. అసలు ప్రజా సమస్యలను తెలుగుదేశం నేతలు పట్టించుకున్న దాఖలాలు లేవు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపునకు మాత్రమే ఓ గుప్పెడు జనం పార్టీ జెండాలతో అప్పుడప్పుడు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంగా భావించే అశోక్ బంగ్లా నుంచి అడపా దడపా ప్రెస్‌నోట్‌లు మాత్రం వస్తుంటాయి. అదికూడా నిరసన, ఖండనలు మాత్రమే. అంతే తప్ప ప్రజల అవసరాలను తెలుసుకుని, దానికి అనుగుణంగా కార్యాచరణను రూపొందించుకోవడంలో టీడీపీ నేతలు విఫలమయ్యారనే చెప్పవచ్చు. ఎక్కడో రాష్ట్రంలో మరెక్కడో దేశంలో ఏదో జరిగితే ఇక్కడ నిరసన వ్యక్తం చేయడం ఏమిటో టీడీపీ నేతలకే అర్థం కావాలి. అలా కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై దృష్టిసారించి ఉద్యమ పంథా చేపడితే ప్రజల్లో ఇట్టే కలిసిపోతారు. ప్రజలను కలుపుకుని కార్యక్రమాలు రూపొందించాలి. అప్పుడు ప్రజల గుర్తింపు పొందుతారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీని ప్రజలు స్వాగతిస్తారు. అలా కాకుండా ప్రజా వ్యతిరేకత ఉంది కదా అనుకుని అశోక్ బంగ్లాకే పరిమితమైతే జిల్లా రాజకీయ పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించదని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

**రాజు వెడలె...!**

ఏమైతేనేం.. తెలుగుదేశం పార్టీ పెద్ద దిక్కు కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్ గజపతిరాజు ఎట్టకేలకు రోడ్డెక్కారు. ఎన్నాళ్ళకెన్నాళ్లకు అనుకుంటూ తెలుగు తమ్ముళ్లే ఉబ్బితబ్బిబ్బయ్యారు. తిరంగ్ కార్యక్రమంలో భాగంగా అశోక్ గజపతిరాజు జాతీయ జెండాతో రోడ్డుపైకి వచ్చి జనంలో కలిసి తిరిగారు. ఇది విజయనగరం ప్రజలకు కూడా ఆశ్చర్యమే. అందుకే రాజుగారి వెంట జనం తరలివచ్చారు. ఇది చూసి తెలుగు తమ్ముళ్లు ముక్కున వేలేసుకున్నారు. జనంలోకి వచ్చి ఏ కార్యక్రమం చేసినా సానుకూల స్పందన ఉంటుందన్న విషయాన్ని వారు గ్రహించారు. ఇంతవరకు అశోక్ బంగ్లాకే పరిమితమైన అశోక్ గజపతిరాజు అడుగు తీసి బయటపెట్టడం శుభసూచకంగా తెలుగు తమ్ముళ్లు భావిస్తున్నారు. ముందు నుంచి కూడా అశోక్ గజపతిరాజు అవసరానికే స్పందించారన్న విమర్శ లేకపోలేదు. మాన్సాస్ వ్యవహారంపై, రామతీర్థాలు ప్రోటోకాల్‌పై మాత్రమే అశోక్ గజపతిరాజు మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యలపై ఇంతవరకు మీడియా సమావేశాన్ని నిర్వహించలేదు. ముఖ్యంగా నగర ప్రజలు పడుతున్న ఇబ్బందులపై నేటి వరకు ఎలాంటి కార్యక్రమానికి అశోక్ గజపతిరాజు శ్రీకారం చుట్టలేదు. ప్రజల మధ్య ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తేనే ప్రజల గుండెల్లో ఎవరైనా నిలుస్తారు. ఇంతవరకు అశోక్ గజపతిరాజుతో సహా తెలుగుదేశం పార్టీ నాయకులు చేయనిది అదే. వైకాపాపై ప్రజా వ్యతిరేకత ఉన్నంత మాత్రాన తెలుగుదేశం పార్టీ విజయం సాధించదు. ఆ వ్యతిరేకతను తమ పార్టీకి అనుకూలంగా మరల్చుకున్నప్పుడే విజయం సాధ్యమవుతుంది. ఈ విషయాన్ని ఆ పార్టీ నేతలు ఎప్పుడు గ్రహిస్తారో!

**మత్తు వదలరా..!**

విపక్షమైన తెలుగుదేశం పార్టీ నేతలు మత్తు వదలాల్సిన సమయం వచ్చింది. కాలమే కలిసివస్తుందన్న భ్రమలోంచి బయటకు రావాలి. రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, ఆ పార్టీ జాతీయ కార్యదర్శి లోకేష్ అనుక్షణం అధికారపక్షాన్ని రాజకీయంగా వెంటాడుతూనే ఉన్నారు. పలువురు సీనియర్ నాయకులు వైకాపా ప్రభుత్వానికి సింహస్వప్నంగా మారారు. ఆ నేతల ఉద్యమ స్ఫూర్తికి సాక్షాత్తు వైకాపా అధిష్టానం సైతం నిద్రకు దూరమయ్యింది. కానీ ఉమ్మడి జిల్లాలో టీడీపీ నాయకత్వం నిద్రపోతున్నట్లే కనిపిస్తోంది. తమ అధినేత చంద్రబాబునాయుడు స్ఫూర్తితోనైనా చైతన్యవంతంగా స్పందించాల్సిన అవసరం ఉంది. అప్పుడే పార్టీ శ్రేణులు కూడా ఉత్సాహంగా ముందడుగు వేస్తాయి. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికి కూడా ఒకరిద్దరు నాయకులు అప్పుడప్పుడు తాటాకు చప్పుళ్లే తప్ప ఇక్కడి వైకాపా నేతలకు దడ పుట్టించే కార్యక్రమాలేమీ కనిపించడం లేదు. తెలుగుతమ్ముళ్లందరినీ ఉత్సాహపరుస్తూ ప్రజల్లో మమేకమై ఉద్యమ స్ఫూర్తితో ముందడుగు వేస్తేనే తప్ప తెలుగుదేశం పార్టీకి రానున్న ఎన్నికల్లో విజయం అంత సులువేమీ కాదు.

## ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు



**రామభద్రపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల ఇట్లా మామిడి పల్లి పంచాయతీలో మంగళవారం పార్టీ కార్యాలయంలో తెలుగు దేశంపార్టీలో చేరి సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగింది. తెలుగుదేశంపార్టీ మండల అద్యక్షులు కరణం విజయబాస్కరరావు అన్నారు. మంగళవారం 300 మంది సభ్యత్వ నమోదు పొందారన్నారు. ఈ నమోదు కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బేబినాయన ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

17-08Pg10exM:Layout 1 8/17/22 12:01 AM Page 1





# తొలిసారిగా మహిళా క్రికెట్‌లో ఎఫ్‌టిపి

## మూడేళ్లపాటు 300కుపైగా మ్యాచ్‌లు

## ఐసిసి నిబంధనావళి షెడ్యూలు జారీ

**దుబాయి:** తొలిసారిగా మహిళా క్రికెట్‌కు సంబంధించి భవిష్యత్ పర్యటనల కార్యా చరణ(ఎఫ్‌టిపి)లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విడుదలచేసింది. వచ్చే మూడేళ్లపాటు అన్ని ఫార్మాట్లలో ద్వైపాక్షిక సిరీస్‌లను నిర్వహిస్తోంది. ఐసిసి మహిళా చాంపియన్‌షిప్ ఈవెంట్‌లోభాగంగా పదిటీమ్‌లు వన్డేసిరీస్‌లను ఆడతాయి. దీనితో భారత్ వేదిగా జరిగే వన్డేప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించే అవకాశం జట్లకు ఉంటుంది. 2022:25 ఎఫ్‌టిపిలో ఐసిసితోపాటు ద్వైపాక్షిక సిరీస్‌లను కలుపుకుని దాదాపు 300కిపైగా మ్యాచ్‌లు జరుగుతాయని అంచనా. ఇందులో ఏడు టెస్టులు, 135 వన్డేలు, 159 టి20లున్నాయి. మరిన్ని మ్యాచ్‌లునిర్వహించాలని సభ్యదేశాలు విశేషంగా కృషిచేసాయని ఐసిసి వెల్లడించింది. భారత్ ద్వైపాక్షిక సిరీస్‌లలోనే 59 మ్యాచ్‌లు ఆడుతుంది. మూడేళ్ల వ్యవధిలో ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక, ఐర్లాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, విండీస్‌జట్లతో భారత్‌మ్యాచ్‌లను ఆడుతుంది. ఇందులో కొన్ని ద్వైపాక్షిక, ట్రైసిరీస్‌లు కూడా ఉన్నాయి.పాక్‌తో ఒక్క సిరీస్‌కూడా లేదు. 2023 డిసెంబరులో ఇంగ్లండ్, ఆసీస్‌తో టీమిండియా ఒక్కో టెస్టుమ్యాచ్ ఆడుతుంది. 2025లో భారత్ వేదికగానే వన్డేప్రపంచకప్ జరుగుతుంది. మల్టీఫార్మాట్‌లో ఇంగ్లండ్ ఆసీస్‌లమధ్య రెండు యాషెస్ సిరీస్‌లునిర్వహిస్తారు. ఒకటెస్టు, మూడేసి వన్డేలు, టి20లతోకూడిన సిరీస్‌ను ఆయా దేశాలపిచ్‌లమీద ఆడతాయి. ఇంగ్లండ్, ఆసీస్, దక్షిణాఫ్రికా, భారత్ జట్లుమాత్రమే టెస్టులు ఆడతాయి. ఇతర జట్లు ఎక్కువగా టి20సిరీస్‌లకు మొగ్గుచూపించాయి. ఎఫ్‌టిపి షెడ్యూల్‌ను రూపొందించడం మహిళల క్రికెట్‌లో ఒక అద్భుతమని, ఎఫ్‌టిపి కేవలం భవిష్యత్తు పర్యటనలకోసమే కాకుండబా మహిళా క్రికెట్‌పునాదులు పటిష్టంచేసేందుకు ఉపకరిస్తుందని ఐసిసి ప్రకటించింది. న్యూజిలాండ్ వేదికగా జరిగిన మహిళల వన్డేప్రపంచకప్‌లో హోరాహోరీచూసామని అందుకే ఎఫ్‌టిపిలో మరిన్ని మ్యాచ్‌లునిర్ణయించామని ఐసిసి జనరల్‌మేనేజర్ వసీమ్ ఖాన్ తెలిపారు. ఐసిసి మెగాటోర్నీల్లో ఫిబ్రవరి 2023లో దక్షిణాఫ్రికా వేదికగా టి20 ప్రపంచకప్, సెప్టెంబరు అక్టోబరు 2024లో బంగ్లాదేశ్ వేదికగా పొట్టిప్రపంచకప్, సెప్టెంబరు అక్టోబరు 2025లో భారత్‌లో జరిగే వన్డేప్రపంచకప్‌లలో భారత్ జట్టు ఆడుతుంది. ఇంగ్లండ్‌తో ఈ ఏడాది సెప్టెంబరు 10నుంచి 24 వరకూ మూడు టి20లు, మూడు వన్డేలు, డిసెంబరులో ఆస్ట్రేలియాతో ఐదు టి20ల సిరీస్, వచ్చే ఏడాదిజనవరిలో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్,భారత్‌తో కూడిన ట్రైసిరీస్‌లో నాలుగు టి20లు, 2023జూన్‌లో బంగ్లాదేశ్‌తో మూడు వన్డేలు, మూడు టి20లు, భారత్ వేదికగా సెప్టెంబరు అక్టోబరు 2023లో దక్షిణాఫ్రికాతో మూడు టి20లు, మూడు వన్డేలు, కివీస్‌తో మూడు టి20లు, మూడు వన్డేలు2023డిసెంబరులో ఇంగ్లండ్‌టో టెస్ట్, మూడు టి20లు, అదేనెలలో ఆసీస్‌తో ఒక టెస్టు,మూడు టి20లు, మూడు వన్డేలు, 2024 నవంబరులో ఆసీస్‌తో అక్కడే మూడు వన్డేలు, 2024 డిసెంబరులో విండీస్‌తో మూడు వన్డేలు,మూడు టి20లు, 2025 జనవరిలో ఐర్లాండ్‌తోమూడు వన్డేలు, మూడు టి20లు ఉంటాయి.



## బిసిసిఐ మాజీ కార్యదర్శి అమితాబ్‌చౌదరి మృతి

**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ కార్యదర్శి అమితాబ్ చౌదరి గుండెపోటుతో మృతిచెందారు. రిటైర్డ్ సీనియర్ ఐపిఎస్ అధికారి అయిన అమితాబ్‌చౌదరి జార్ఖండ్ పబ్లిక్‌సర్వీస్‌కమిషన్ ఛైర్మన్‌గా కూడా పనిచేసారు. ఆయన హయాంలో జర్ఖాండ్‌కు ఫస్ట్‌క్లాస్ హోదా వచ్చింది. జార్ఖండ్ రాష్ట్రానికి ఫస్ట్‌క్లాస్ హోదా వచ్చినతర్వాత ఎంఎస్‌దోనీ బీహార్‌నుంచి జార్ఖండ్ టీమ్‌కు మారాడు. రాంచీలోప్రపంచస్థాయిలో జర్ఖాండ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం నిర్మించడంలో అమితాబ్‌చౌదరి ఎంతో చొరవచూపించాడు. కోహ్లీ, అప్పటికోచ్ అనిలక్షకుంబ్లేలమధ్య విభేదాలు తలెత్తినపుడు అమితాబ్‌చౌదరి జోక్యంతో సర్దుబాటుజరిగింది.



## కెకెఆర్ జట్టులోకి జానీ బెయిర్‌స్టో

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన కెకెఆర్ యుఎఇ వేదికగా జరగనున్న ఇంటర్నేషనల్ లీగ్ టి20లో అబూదాబి నైట్‌రైడర్స్ జట్టును కొనుగోలుచేసింది. 14 మందితోకూడిన అబూదాబి నైట్‌రైడర్స్ జట్టును కెకెఆర్ యాజవాన్యం మంగళవారం ప్రకటించింద.ఇ ప్రస్తుతం ఐపిఎల్‌లో కెకెఆర్‌కు ఆడుతున్న ఆండ్రీ రసెల్, సునీల్‌నరైన్‌లు యుఎఇ టి20లీగ్‌లోనూ అబూదాబి నైట్‌రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తుననఆనరు. వీరితోపాటు ఇంగ్లండ్ స్టార్ జానీ బెయిర్‌స్టో, ఐర్లాండ్ విధ్వంసకర ఆటగాడు పాల్‌స్టిర్లింగ్, లంక క్రికెటర్లు చరిత్ అసలంక, లాహిరు కుమారలు ఉన్నారు. కొలిన్ ఇంగ్రామ్, అకిల్‌హోసేన్‌లను కూడా ఎంపికచేసింది. కెకెఆర్ సిఇఒ వెంకీ మైసూర్ మాట్లాడుతూ క్రికెట్‌లో ప్రపంచ వ్యాప్తంగా మా అడుగులు వేయడం గొప్ప లక్ష్యం సాధించినట్లయిందని అన్నారు. ఐపిఎల్‌లో కేకెఆర్ కరిబియన్‌ప్రీమియర్‌లీగ్‌లో టికెఆర్ తాజాగా ఐఎల్‌టి20లో ఎడికెఆర్ అని ఆయన అన్నారు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు ఐర్లాండ్‌క్రికెటర్ గుడ్‌బై




**లండన్:** ఐర్లాండ్‌క్రికెట్‌జట్టు ఆల్‌రౌండర్, స్టార్ హిట్టర్ కెవిన్ ఓబ్రెయిన్ తన అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించాడు. 38 ఏళ్ల కెవిన్ 2006 జూన్‌నెలలో జాతీయ జట్టుతరపున అరంగేట్రంచేసాడు. ఇక రిటైర్మెంట్‌కు సంబంధించి ఓబ్రెయిన్ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై ప్రకటన విడుదలచేసాడు. ఐర్లాండ్ జట్టునుంచి తాను ఈరోజు రిటైర్ అవుతున్నట్లు మంగళవారం వెల్లడించి తన 16 ఏళ్లక్రికెట్ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు తెలిపాడు. అరివీరభయంకర అటగాడుగా పేరొందిన బ్రెయిన్ ఐర్లాండ్‌మేటిజట్లను కూడా కొన్ని కీలక సందర్భాల్లో ఐర్లాండ్ ఓడించిందంటే బ్రెయిన్‌ప్రతిభేనని చెప్పాలి. 2007 ప్రపంచకప్‌లో ఐర్లాండ్ రెండోరౌండ్‌కు చేరింది. ఇక ఆటోర్నీలో ఓబ్రెయిన్ చెలరేగడంతో పాకిస్థాన్ మట్టికరిచింది. 2011లో భారత్‌లోప్రపంచకప్‌లో ఎప్పటికీ గుర్తిండిపోయే ఇన్నింగ్స్‌ను బ్రెయిన్ ఆడాడు. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో ఆతడు 63 బంతుల్లోనే 113 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ విధించిన 328 పరుగుల లక్ష్యాన్ని ఐర్లాండ్ ఛేదించడంలో ఓబ్రెయిన్ కీలకంగా ఉన్నాడు. ఇంగ్లండ్‌ఖు మూడు వికెట్ల తేడాతో ఐర్లాండ్ ఓడించింది. వన్డే ప్రపంచకప్‌లో సెంచరీ సాధించిన నలుగురు ఐరిస్‌బ్యాటర్లలో ఓబ్రెయిన్ ఒకరడు. మిగిలినముగ్గురు విలియమ్ పోర్టర్‌ఫీల్డ్, ఎడ్‌జాయిస్ పాల్ స్టిర్లింగ్‌లున్నారు. టి20 ప్రపంచకప్ 2021లో షార్జాక్రికెట్‌స్టేడియంలో నమీబియాతో జరిగినమ్యాచ్‌లో చివరిసారి ఓబ్రెయిన్ ఆడాడు. ఆతడు 2019లో లండన్‌లోని ఐకానిక్ లార్డ్స్‌గ్రౌండ్‌లోకూడా ఆడాడు. తన కెరీర్‌లో మూడు టెస్టులు, 153 వన్డేలు, 110 టి20లు ఆడిన ఓబ్రెయిన్ నాలుగు సెంచరీలు, 24 అర్ధసెంచరీలు చేసాడు. మంచి బ్యాటర్‌గానేకాకుండా మీడియం పేస్‌బౌలర్‌గా పేరుపొందాడు. బౌలింగ్‌లో 172 వికెట్లుతీసాడు.



## ఆసియాకప్ టోర్నీకి అఫ్ఘాన్ జట్టు ఎంపిక

**కాబూల్:** యుఎఇలో ఈనెల 27వ తేదీనుంచి జరిగే ఆసియాకప్‌కోసం 17 మంది జట్టు సభ్యులతో జట్టును ఆఫ్ఘనిస్తాన్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది.ఐర్లాండ్‌లో జరుగుతున్న టి20 సిరీస్‌లో ఆఫ్ఘనిస్తాన్‌కు సారథ్యం వహిస్తున్న మహ్మద్ నబీ ఆసియాకప్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. షరాపుద్దీన్ ఆష్రాఫ్ స్థానంలో సమీవుల్లా షిన్వారీ జట్టులోకి వచ్చాడు. మణికట్టు స్పిన్నర్ నూర్ అహ్మద్‌కూడా జట్టులోకి వచ్చాడు. ముజీబ్‌ఉర్ రెహ్మాన్, రషీద్‌ఖాన్, నూర్ అహ్మద్ లాంటి స్పిన్నర్లతో ఆఫ్ఘాన్ జట్టు స్పిన్ విభాగం దుర్భేధ్యంగా కనిపిస్తోంది. ఇక నజీబుల్లా జద్రాన్‌జట్టుకు వైస్‌కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. గత సంవత్సరం టి20 ప్రపంచకప్ జట్టులో రెగ్యులర్ ప్లేయర్‌గా ఆడిన గుల్బాదిన్‌నైబ్ జట్టుకు ఎంపిక కాకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఆతడు టి20 ప్రపంచకప్‌నుంచి జట్టుకు ఎంపికకాలేదు. జట్టులో ఇక అఫ్సర్‌జజాయ్, వికెట్ కీపర్‌గా వచ్చాడు.అజ్మతుల్లా ఒమర్జాయ్, ఫరీద్ అహ్మద్‌మాలిక్, ఫజల్ హక్ ఫారూఖీ, హష్మతుల్లా షాహిదీ, హజ్రతుల్లా జజాయ్, ఇబ్రహీం జద్రాన్, కరీంబుల్; రెహమాన్, ముజీబ్, ముజీబ్‌హక్, నూర్ అహ్మద్; రహ్మనుల్లా గుర్బాజ్ రషీద్‌ఖాన్, సమీవుల్లా షిన్వారీలను ఎంపికచేసినట్లు ఆఫ్ఘన్ క్రికెట్‌బోర్డు వెల్లడించింది. ముగ్గురు రిజర్వు ఆటగాళ్లను కూడా ఎంపికచేసింది. నిజత్ మసూద్, కైస్ అహ్మద్, షరాపుద్దీన్ ఆష్రఫ్‌లను తీసుకుంది. ఈనెల 27న గ్రూప్‌బిలో శ్రీలంకతో ఆఫ్ఘనిస్తాన్‌జట్టు తలపడుతున్నది. 30వ తేదీ బంగ్లాదేశ్‌తో రెండోమ్యాచ్ ఆడుతుంది.

## 18నుంచి హారారేలో జింబాబ్వే వర్సెస్ ఇండియా

**హారారే:** జింబాబ్వేతో మూడురోజుల సిరీస్‌కోసం భారత జట్టు హారారేకు చేరుకుంది. మొదటి వన్డే హారారేస్పోర్ట్సుక్లబ్‌లో ఈనెల 18వ తేదీజరుగుతుంది. మూడు మ్యాచ్‌లను కూడా అదే వేదికపై నిర్వహించనున్నట్లు జింబాబ్వే క్రికెట్ బోర్డుప్రకటించింది. భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 12.45 గంటలకు టీమిండియా జింబాబ్వేమధ్య వన్డేమ్యాచ్‌లు జరుగుతాయి. సోనీ స్పోర్ట్సు నెట్‌వర్క్, సోనీలివ్‌లో ప్రత్యక్షప్రసారం అవుతాయి.జింఆబ్వేలో సూపర్‌స్పోర్ట్‌టివిలో మ్యాచ్‌లుచూడొచ్చు. భారత్ జట్టుపరంగా క8ఎల్‌రాహుల్, శిఖర్‌ధావన్, రుతురాజ్ గైక్వాడ్, శుభ్‌మన్‌గిల్; రాహుల్‌త్రిపాఠి, దీపక్ హుడా, షాబాజ్ అహ్మద్, అక్షర్‌పటేల్, ఇషానకిషన్, సంజూశాంసన్, శార్దూల్‌ఠాకూర్, కుల్దీప్‌యాదవ్, ఆవేశ్‌ఖాన్, ప్రసిద్‌కృష్ణ, వమ్మద్ సిరాజ్, దీపక్ చాహర్‌లు ఉన్నారు. మూడుమ్యాచ్‌లు 18,20,22 తేదీల్లో జరుగుతాయి. జింబాబ్వేజట్టులో రెగిస్ చకబ్వా(కెప్టెన్), తనకాచివాంగా, బ్రాడ్లీ ఎవాన్స్, ల్యూకక్ష్ జోంగ్వే, ర్యాన్‌బర్ల్, ఇన్నోసెంట్‌కైయా, కైటానో టకుడ్జ్వానాషే,క్లైవ్ మడాండే, వెస్లి మాధెవెరే, తాడివానాషేమారుమని, జాన్‌మసారా, టోనీ మున్యోంగా, రిచర్డ్‌టరాంగార్వా, సికందర్‌రజా, మిల్టన్ షుంబా, డోనాల్డ్ తిరిపానో, విక్టర్ నయౌచిలు ఉన్నారు. బంగ్లాదేశ్‌ను స్వదేశంలో టి20 వన్డేసిరీస్‌లలో 2:1తో ఓడించిన జింబాబ్వే ఆత్మవిశ్వాసంతో ఉంది. రెగ్యులర్ కెప్టెన్ క్రెయిన్ ఎర్విన్ గాయంకారణంగా జట్టుకు దూరం అయితే ఆతడిస్థానంలో చకబ్వా కెప్టెన్‌గా వస్తున్నాడు. కోచ్‌గా భారత్‌జట్టుకు వివిఎస్ లక్ష్మణ్ వ్యవహరిస్తున్నారు. గాయంనుంచి కోలుకోవడంతో కెఎల్‌రాహుల్‌ను ఎంపిక చేసారు. వాషింగ్టన్‌సుందర్ గాయంతో దూరం అయితే షాబాజ్ అహ్మద్‌తో భర్తీచేసింది.

# వాణిజ్యం

# 8 మెట్రో నగరాల్లో పెరిగిన ఇళ్ల ధరలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** కరోనా సంక్షోభం తర్వాత దేశంలో నిర్మాణ రంగంలో వృద్ధి కనబడుతోంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో నివాస గృహాలకు డిమాండ్ పెరిగింది. అదే సమయంలో నిర్మాణ వ్యయం పెరిగింది. ఈ నేపథ్యంలో దేశంలోని ఎమినిది ప్రధాన నగరాల్లో ఇళ్లు, నివాస సముదాయాల ధరల్లో ఐదు శాతం వార్షిక పెరుగుదల కనిపించిందని ఒక నివేదిక తెలిపింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో గృహాల ధరలు గరిష్టంగా 10 శాతం పెరిగాయి. రియల్టర్ల అత్యున్నత సంస్థ 'క్రెడాయ్', రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ కొలియర్స్ ఇండియా, డేటా అనలిటిక్ సంస్థ 'లియాసెస్ ఫక్షరాస్' ఎనిమిది ప్రధాన నగరాల్లో నివాస సముదాయాల ధరల రిపోర్టును తాజాగా విడుదలచేశాయి. ఈ జాబితాలో ఢిల్లీ-ఎన్సీర్, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, పుణె, అహ్మదాబాద్‌లు ఉన్నాయి. ఈ యేడాది రెండవ త్రైమాసికం సమయంలో దేశంలో నివాస ధరలు కరోనా మహమ్మారికి ముందు స్థాయులను అధిగమించాయని ఈ నివేదిక పేర్కొంది. ఇది డిమాండ్‌కు సరిపోయే సరఫరాను సూచిస్తోందని తెలిపింది. డేటా ప్రకారం, ఈ సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అహ్మదాబాద్‌లో గృహాల ధరలు సంవత్సరానికి 9శాతం పెరిగి చదరపు అడుగు ధర రూ.5,927కి చేరుకుంది. బెంగళూరులో చదరపు అడుగుకు 4శాతం ధర పెరిగి రూ.7,848కి చేరుకోగా, చెన్నైలో ఒక్క శాతం మాత్రమే పెరిగి చదరపు అడుగు రేటు రూ.7,129కి చేరుకుంది. హైదరాబాద్‌లో ఇళ్ల ధరలు ఏప్రిల్-జూన్‌లో చదరపు అడుగుకు రూ.9,218గా ఉంది. గతేడాదితో పోలిస్తే హైదరాబాద్‌లో చదరపు అడుగు ధర 8శాతం పెరిగింది. కోల్‌కతాలో నివాస ప్రాపర్టీల ధరలు కూడా 8శాతం పెరిగి చదరపు అడుగుకు రూ.6,362కి చేరుకున్నాయి. అత్యంత ఖరీదైన రియల్ ఎస్టేట్ మార్కెట్ అయిన ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో మాత్రం నివాస గృహాల ధరలు ఒక్క శాతమే పెరిగి చదరపు అడుగుకి రూ.19,677 వద్ద ఒక శాతం మాత్రమే పెరిగాయి.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, ఆగస్టు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. దేశీయంగా వెలువడిన గణాంకాలు మార్కెట్లను నడిపించాయి. రిటైల్, టోకు ధరల ద్రవ్యోల్బణాలు కాస్త తగ్గుముఖం పట్టడం సెంటిమెంట్‌ను బలపరించింది. ఇదే ధోరణి కొనసాగితే వచ్చే నెల జరిగే పరపతి సమీక్ష విధానంలో రేట్ల పెంపు నిర్ణయాన్ని ఆర్‌బిఐ పక్కన పెట్టొచ్చున్న అంచనాలు నెలకొన్నాయి. దీనికి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లకొనుగోళ్లు కూడా సూచీలకు కలిసొచ్చింది. ఉదయం 59,675పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ చివరికి 379.43 పాయింట్లు లాభపడి 59,842.21 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 127.10 పాయింట్లు పెరిగి 17,825.30 పాయింట్ల వద్ద స్థిరపడింది. మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, హిందు స్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి సంస్థల షేర్లు లాభాల్లో ముగిసాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, ఎన్‌టి పిసి వంటి షేర్లు నష్ట పోయాయి.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 112 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 134 |
| విత్ స్కిన్ | (with skin) | 194 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 221 |

## ఉద్యోగులకు ఆపిల్ ఉద్వాసన



**ముంబై, ఆగస్టు 16:** ప్రతికూల మార్కెట్ పరిస్థితులు, మాంద్యం భయాలతో దిగ్గజ సంస్థలు ఉద్యోగుల నియామకాల్ని నిలిపివేస్తున్నాయి. ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్ ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగించింది. టెస్లా, మైక్రోసాఫ్ట్ బాటలో మరికొన్ని సంస్థలు నడుస్తున్నాయి. ఉద్యోగులపై వేటు వేస్తున్నాయి. ఇప్పటికే తొలగింపుపై ఉద్యోగులకు మెయిల్ పెట్టింది గూగుల్. ఈ నేపథ్యంలో ఆపిల్ గత వారంలో 100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని తొలగించింది. ప్రస్తుతం ఆపిల్‌లో తొలగింపు అంశం చర్చాంశనీయంగా మారాయి. మరోవైపు వర్క్ ఫ్రం హోమ్ చేస్తున్న ఉద్యోగుల్ని ఆఫీస్‌కు రావాలంటూ ఆపిల్ డెడ్‌లైన్ విధించింది. ప్రస్తుతం కొవిడ్-19 తగ్గి కార్యకలాపాలు నిర్విరామంగా కొనసాగుతుండడంతో వర్క్ ఫ్రం హోమ్‌కి స్వస్తి పలకనుంది. కొవిడ్‌తో ఆపిల్ ఉద్యోగులు హైబ్రిడ్ వర్క్ పేరుతో వారానికి రెండు రోజులు మాత్రమే ఆఫీస్‌కు వచ్చేవారు. ఆ తర్వాత ఆ పనిదినాల్ని వారానికి మూడు రోజులకు పెంచింది.

## క్షీణిస్తున్న ఝున్‌ఝున్‌వాలా షేర్లు

**ముంబై, ఆగస్టు 16:** స్టాక్ మార్కెట్ బిగ్‌బుల్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా హఠార్మరణం చెందిన విషయం విదితమే. ఆయన మరణం తర్వాత తొలిసారి ప్రారంభమైన స్టాక్ మార్కెట్‌లో బిగ్‌బుల్‌కు చెందిన అన్ని షేర్లు కుంగిపోతున్నాయి. ముఖ్యంగా యాప్‌టెక్ లిమిటెడ్,స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ షేర్లు 5శాతం క్షీణించాయి. టైటాన్ షేర్లు 1.54శాతం క్షీణించగా, గత వారం మార్కెట్ ముగిసే సమయానికి ఈ షేర్లు విలువ రూ.2,471.95 ఉండగా, ఇప్పుడు అదే షేరు ధర రూ.2,433 వద్ద ట్రేడింగ్‌ను కొనసాగిస్తుంది. జూన్ నెల త్రైమాసికంలో టైటాన్ కంపెనీలో రాకేష్ ఝున్‌ఝున్‌వాలా, ఆయన భార్య రేఖ షేర్లు 5.10 శాతంతో రూ.11,086.9 కోట్లుగా ఉంది. తొలి త్రైమాసికంలో యాప్ టెక్ లిమిటెడ్‌లో రాకేష్ ఝున్‌ఝున్‌వాలా 23.40 శాతంతో రూ.225 కోట్లను పెట్టుబడులు పెట్టగా, ఆయన మరణం కారణంగా బిఎస్‌ఇలో ఆ షేరు విలువ 3.67 శాతం కంటే తక్కువగా రూ.224.20 వద్ద ట్రేడవుతోంది. బిగ్‌బుల్‌కు పెద్ద మొత్తంలో పెట్టుబడులున్న స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ షేర్లు భారీగా పతనమవుతున్నాయి. మంగళవారం ట్రేడింగ్ కొనసాగే సమయానికి మునుపటి ముగింపు రూ.696.10తో పోలిస్తే 4.79శాతం తగ్గి రూ.662.75 వద్ద ట్రేడింగ్‌ను కొనసాగిస్తుంది. జూన్ 2022 త్రైమాసికం నాటికి స్టాక్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో ఝున్‌ఝున్ వాలాకు 14.39 శాతంతో 8.28కోట్ల షేర్లు, ఆయన భార్య రేఖా ఝున్‌ఝున్‌వాలాకు 3.10 శాతంతో 1.78 కోట్ల షేర్లు ఉన్నాయి. స్టార్ హెల్త్‌లో ఝున్‌ఝున్ వాటా విలువ రూ.7,017.5 కోట్లుగా ఉంది. రాకేష్ ఝున్‌ఝున్‌వాలా పోర్ట్ ఫోలియోకి చెందిన టాటా మోటార్స్ స్టాక్స్ 0.68 శాతం పడిపోయి రూ.480.75వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. జూన్ త్రైమాసికం చివరి నాటికి టాటా మోటార్స్‌లో రూ.1731.1 కోట్ల విలువైన షేర్లున్నాయి. బిఎస్‌ఇలో ఝున్‌ఝున్‌వాలా షేర్లున్న క్రిసిల్ లిమిటెడ్ షేరు మునుపటి ముగింపు రూ.3,261.60తో పోలిస్తే 0.56 శాతం పడిపోయి రూ.3,243కు పడిపోయింది. జూన్ త్రైమాసికంలో క్రెడిట్ రేటింగ్ సంస్థలో ఆయనకు రూ.1,301.9 కోట్ల విలువైన వాటా ఉంది. ఫోర్టిస్ హెల్త్ కేర్ షేర్లు బిఎస్‌ఇలో 0.20 శాతం తగ్గి 281.30 రూపాయల వద్ద ట్రేడవుతుండగా, ఇలా బిగ్‌బుల్‌కు చెందిన అన్ని షేర్లు నష్టాలపాలవ్వడంతో ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## మరోసారి అమూల్ పాల ధర పెంపు

**ముంబై, ఆగస్టు 16:** దేశంలో నిత్యావసర సరుకుల ధరలు మండిపోతున్నాయి. రోజురోజుకు ప్రతి వస్తువు ధర పెరుగుతుండడంతో సామాన్యుడికి మరింత భారంగా మారుతోంది. తాజాగా అమూల్ పాల ధర కూడా పెరిగింది. దేశవ్యాప్తంగా లీటరు పాలపై రూ.2 చొప్పున పెంచుతున్నట్లు గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రకటించింది. దీంతో గుజరాత్ రాష్ట్రంతో పాటు ఢిల్లీ, బెంగాల్, ముంబై అన్ని రాష్ట్రాల్లో ఈ అమూల్ పాల ధర పెరగనుంది. ఇప్పుడు పెరిగిన ధరతో అమూల్ గోల్డ్ మిల్క్ ధర లీటరుకు రూ.31కి చేరింది. అదే అమూల్ టాటా రూ.25, అమూల్ శక్తి ధర రూ.28కి చేరనుంది. పెరిగిన ధరలు ఆగస్టు 17 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ అమూల్ బ్రాండ్ పేరుతో దేశవ్యాప్తంగా పాల ఉత్పత్తి కొనసాగుతోంది. అమూల్ పాలు విక్రయించే అన్ని రాష్ట్రాల్లో ఈ ధరను పెంచుతున్నట్లు అమూల్ మిల్క్ తెలిపింది. పాల ఉత్పత్తిలో పెరిగిన వ్యయం కారణంగా ఈ ధరలు పెంచుతున్నట్లు కంపెనీ తెలిపింది. గత సంవత్సరంతో పోలిస్తే కేవలం పశువుల దాణా ఖర్చు దాదాపు 20శాతం పెరిగినట్లు, ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదలను పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పాల ఉత్పత్తుల కోసం వినియోగదారులు చెల్లించే ప్రతి రూపాయిలో దాదాపు 80పైసలను అమూల్ పాల ఉత్పత్తిదారులకు చెల్లిస్తుంది. గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ రోజుకు 150 లక్షల లీటర్ల పాలను విక్రయిస్తుండగా, అందులో గుజరాత్ 60 లక్షల లీటర్లు, ఢిల్లీ 35 లక్షల లీటర్లు, మహారాష్ట్ర 20 లక్షల లీటర్లు విక్రయిస్తోంది.



## తగ్గిన టోకు ధరల సూచీ ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం కాస్త తగ్గింది. ఆహార పదార్థాల ధరలు, తయారీ ఉత్పత్తుల ధరలు తగ్గడంతో జులైలో ఇది 13.93 శాతంగా నమోదైంది. జూన్‌లో ఈ ద్రవ్యోల్బణం 15.18 శాతంగా నమోదైంది. గతేడాది జులైలో టోకు ధరల ద్రవ్యోల్బణం 11.57 శాతం మాత్రమే. ఈ యేడాది మేలో గరిష్టంగా 15.88 శాతంగా నమోదైన విషయం విదితమే. టోకు ధరల ద్రవ్యోల్బణం తగ్గడం వరుసగా ఇది రెండోసారి కావడం ఊరట కలిగించే అంశం కాగా, గత సంవత్సరం ఏప్రిల్ నుంచి వరుసగా 16వ నెల కూడా రెండంకెల పైనే ఉంటుండడం విశేషం. ఇక ఆహార పదార్థాల ధరలు జూన్‌తో పోలిస్తే 14.39 శాతం నుంచి 10.77 శాతానికి తగ్గాయి. కూరగాయల ధరలు కూడా 56.75 నుంచి 18.25 శాతానికి తగ్గాయి. చమురు, ఇంధన ధరలు మాత్రం 40.38 నుంచి 43.75 శాతానికి పెరిగాయి. తయారీ ఉత్పత్తుల ధరలు 8.16 శాతం పెరగ్గా, నూనె గింజలు 4.06శాతం మేర క్షీణించినట్లు కేంద్ర గణాంక కార్యాలయం పేర్కొంది. రిటైల్ ద్రవ్యోల్బణం 6.71 శాతంగా నమోదైనట్లు ఇటీవల వెల్లడించిన విషయం విదితమే. సాధారణంగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రిటైల్ ధరల ఆధారిత ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు తీసుకుంటూ ఉంటుంది. ఈ క్రమంలోనే ఇటీవల మూడుసార్లు రెపోరేట్లను ఆర్‌బిఐ పెంచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.